A:000462

సంపుటము – IX
సంఖ్య 3

19 నవంబరు, 1997,
బుధవారము;
(శక సం॰ 1919,
కార్తీకం-28)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజీ సంఖ్య

1. సభాకార్యక్రమము .. 179
2. ప్రశ్నలు – వాటికి సమాధానములు .. 187
3. సంతాప ప్రతిపాదనలు: .. 208
   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ రాజాలక్ష్మీ నరసింహా సన్యాసిరాజు మరణం పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు మరణం పట్ల
   3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ కత్తుల శాంతయ్య మరణం పట్ల.
   4. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ రామన్న పడాలు మరణం పట్ల.
   5. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ షఫీ-ఉర్ రహమాన్ మరణం పట్ల.
   6. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ అంకినీడు ప్రసాదరావు మరణం పట్ల.
   7. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త మరణం పట్ల.

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1998.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రభావ అధికారులు

సభాపతి	:	శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	:	శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు
		శ్రీ డి. అప్పల సూర్యనారాయణ
		శ్రీమతి కె. ప్రతిభాభారతి
		శ్రీ కర్రా సుబ్బారెడ్డి
		శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
		శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	:	శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	:	శ్రీ ఎస్.డి. కమలాకర్
ఉప కార్యదర్శులు	:	శ్రీ బి.వి. శర్మ
		శ్రీ ఎమ్.వెంక్. కేశవరావు
		శ్రీ కె. తుల్జానందసింగ్
		శ్రీ అహమద్ అతావుల్లా
		శ్రీమతి టి. అంజనీబాయి
సహాయ కార్యదర్శులు		శ్రీ టి.వి. సత్యనారాయణ
		శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
		శ్రీ ఖాజామొయినుద్దీన్
		శ్రీ ఆర్. భాస్కరన్
		శ్రీ ఎ.కుర్ రెహమాన్ అన్సారి
		శ్రీ ఆర్. అంజయ్య
		శ్రీ సయ్యద్ అహమద్
		శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
		శ్రీమతి వి. జయకుమారి
		శ్రీమతి ఇందిరాగాంధి
		శ్రీ షి. కాశిరాజు
శాసన రిపోర్టర్		శ్రీ వి. లక్ష్మినారాయణ

సభాకార్యక్రమం

వాయిదా తీర్మానం అమలుపై గురించి

(ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులచే తీవ్ర అంతరాయం)

Mr. Speaker:- Please take your seats. I have received one adjournment motion from Sri Ch. Vittal Reddy, Sri K. Rama Krishna, Sri P. Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri K. Subba Raju, Sri V. Narayana Rao, Sri D. China Mallaiah, Sri G. Mallesh, Sri B. Pullaiah, Sri G. Yadagiri Reddy, Sri V. Satyanarayana, Sri G.M.N.V. Prasad, Sri P. Janardhan Reddy, Sri M. Kodanda Reddy, Sri Gade Venkata Reddy, Sri Kanna Lakshmi Narayana, Sri K. Bapi Raju, Dr. D.L. Ravindra Reddy, Sri J.C. Diwakar Reddy, Sri D. Nagender, Sri K.R. Suresh Reddy, Sri E. Pratapa Reddy, Sri D.S. Redya Naik, N. Venkata Rama Raju, Sri Gudibanda Venkata Reddy, Sri Sompalli Sambaiah Sri R. Venkata Reddy, Sri M. Sikhamani, Sri T. Jivan Reddy and Sri N. Varadarajulu Reddy with regard to the 1984 Elders's Agreement for the diversion of 10 T.M.C. water from Thungabhadra Dam to PABR (Penna Ahobilam Balancing Reservoir) so as to provide water to the people of Ananthapur district and it has been disallowed. But, it has been converted into 304 and it will be posted for discussion tomorrow. Tomorrow I will take it up and you can discuss.

(Interruptions)

I will post it for tomorrow and you can discuss.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- సర్, స్టేట్‌మెంట్ మినిస్టర్‌గారు ఇస్తే సరిపోతుంది.

(తిరిగి అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- సర్, మాకు కావలసింది చర్చ కాదు, మంత్రిగారి హామీ. ఇది ఎప్పటినుండో అపరిష్కృతంగా వుంది.

(అంతరాయం)

Mr. Speaker:- If the Government wants to give any statement they can give the statement. Tomorrow we will take it up.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (అత్మకూరు):- సర్, అనంతపురం జిల్లా డిజర్ట్ అయి పోయింది. అక్కడ నీటి సమస్యను ఎప్పుడు తీరుస్తారు?

Mr. Speaker:- Minister garu, do you want to give any statement?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- సర్, రామకృష్ణగారికి, పువ్వాడగారికి సి.ఎం.గారితో మీటింగు పెడతామని చెప్పాము. రేపు హౌజ్‌లో సవివరమైన ప్రకటన ఇవ్వడం జరుగుతుంది. ఒ.కె?

Mr. Speaker:- Tomorrow we can take it up for discussion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- నిన్నటి రోజున ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వివరాలు, మద్యానికి సంబంధించి, సంతృప్తికరంగా లేవు. అందులో మంత్రుల ఇన్‌వాల్వ్‌మెంట్ వుంది, ఎం.ఎల్.ఎ.ల ఇన్‌వాల్వ్‌మెంట్ వుంది. వారిపై ఏమి చర్య తీసుకుంటారో చెప్పమనండి.

(అంతరాయం)

Mr. Speaker:- No, Now, Question-hour. Today we have to discuss on drought after question-hour. I am sorry. I have briefed yesterday. Today you cannot prolong, the same issue. It is very bad. Minister for Finance & Legislative Affairs. I am sorry. Yesterday's issues cannot be taken up now to stall the proceedings of today. That topic is over and I cannot take it up now. Everyday, you cannot stall the business of the House. I am sorry.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారి తమ్ముడి మీద, ఎం.ఎల్.ఎ.ల మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు?

Mr. Speaker:- I am sorry. Please take your seat. I cannot take up any other issue except the business listed for today. Please co-operate with the Chair. I am very sorry. Today drought will come and you can discuss. Yesterday you have discussion at length. You cannot once again discuss. Under no rule it is permitted. I am very sorry.

(Interruptions)

This is not the way. Yesterday it has been discussed and reply has been given. If you are not satisfied then, it is a different matter. Today, we cannot take the same issue. Today, drought is there. I am very sorry. I will take up question hour. I cannot repeat.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- సర్, ఒక వైపు రాష్ట్రాన్ని కుదువ పెడుతూ ఇంకొకవైపు రాష్ట్రం అదాయానికి గండి కొడుతున్నారు.

Mr. Speaker:- I am very sorry. I cannot allow anything now. Yesterday you have given notice and it has been disallowed. That is over. Today you cannot repeat. Under what rule you repeat? You tell me. I go according to the rules. You can ask for two or three clarifications. No. I am sorry. You cannot repeat the same thing every day. Do not kill the time of the House. You have got different forum where you can fight.

(సభ్యులు శ్రీ గాదె వెంకటరెడ్డి, శ్రీ ఎం. శిఖామణి, శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ డి. నాగేందర్, శ్రీ ఇ. ప్రతాపరెడ్డి, శ్రీమతి ఎన్. లక్ష్మి పార్వతి, శ్రీ ఎం. కోదండరెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులురెడ్డి, శ్రీ వైచ్. అప్పయ్యదొర, శ్రీ కె. ముద్దు కృష్ణమనాయుడు శ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ బి.ఎస్.ఎల్. నాయకర్, స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు)

Mr. Speaker:- No. This is not the way. Please leave the Podium. It has been placed on the floor of the House. This is not the way. I am sorry. It is very bad. Today, drought has to be discussed on the floor of the House. You may challenge

in another forum but not here. You may differ. That is a different matter. Please. I do not know all these things. I am particular about my business. Please take your seats.

(At this juncture, the Hon'ble Members from Congress-I continued arguing with the Chair)

Do not argue. I do not allow. I take up only Question-Hour. It has been placed by the Government and there is no question of disputing.

(Interruptions)

Whatever that has been placed on the Table of the House by the Government or the Member that has been authenticated. You cannot dispute it. You may have different opinion. Mr. Jeevan Reddy, please take your seat. This is not good. This is third day. I have to take up drought at any cost today.

(Interruptions)

I have to take discussion on drought today. I am very sorry. You have got other alternatives. If you feel that it is a misleading statement you have got other alternatives. But, you have no right to stall the proceedings of the House in this way. Whatever paper placed by the Government or the Government it has been authenticated. How can you say that is wrong? I am very sorry. You have demanded yesterday.

(At this stage, Sarvasri N. Varadarajulu Reddy, M. Kodanda Reddy, T. Jeevan Reddy, K. Lakshmi Narayana, S. Sambaiah, Devineni Rajasekhar, E. Pratapa Reddy, Gade Venkata Reddy and Redya Naik sat in the well of the House)

You are all senior members. Please take your seats. Otherwise, I have to take action. Kanna Lakshmi Narayanagaru, you are a senior member. Whatever paper has been placed on the table of the House it has been authenticated. This House

is for everybody. The paper is deemed to have been authenticated. If you have any dispute you dispute but not now. You have got other alternatives. You have to follow the rules. Kanna Lakshmi Narayana Garu, I am once again requesting you. Please take your seats.

(Interruptions)

It is the responsibility of the person who has placed it on the table of the House. Please take your seats. It is the responsibility of the person who has placed the document on the table of the House. Please take your seats. It is very bad. Kanna Lakshmi Narayana garu, you are ex-Minister and you know the procedure. How can you dispute it? You have got other alternatives.

(Sri K. Lakshmi Narayana continued to argue with the Chair)

No. This is not the way. హౌజ్‌లో ఏ డాక్యుమెంట్ పెట్టారో అది అథెంటికేటెడ్· Whatever paper has been placed on the table of the House by the Member or the Government that is deemed to have been authenticated.

(అంతరాయం)

(At this juncture, the House witnessed continued protests from the Hon'ble Members belonging to Congress-I)

Authenticated document is placed on the table of the House. Today, you cannot discuss it again. Minister for Finance. Today, I have to take up discussion on drought. I cannot answer to your satisfaction and their satisfaction. I will run the House according to the rules. I go as per the rules. Every member requests to his satisfaction. That is a different thing.

శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్):- హౌజ్‌ని ముఖ్యమంత్రి మోసం చేశారు· తప్పుదోవ పట్టిస్తున్నారు. ఓరిజినల్ లిస్ట్ పెట్టమనండి·····

మిస్టర్ స్పీకర్:– అందరూ మీ మీ స్థానాలలోకి వెళ్లండి· If you have any dispute, you dispute. Not here. Please. I request other Members to take their seats. Mr. Narasimhulu and Purushotham Rao, Please take your seats.

('వెల్' నందు కూర్చున్న సభ్యులు 'సారా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి, రాజీనామా చేయాలి' అని నినాదాలు చేయసాగారు)

I am sorry, Kodanda Reddy garu. Today, we have discussion on drought. If you prolong the House like this we cannot discuss anything. I do not permit anyone.

శ్రీ యం· కోదండరెడ్డి:– ఇది వేలాది కోట్ల రూపాయలకు సంబంధించింది· రాష్ట్ర ఖజానకి సంబంధించింది· రెండు సంవత్సరాల నుండి మేము చెబుతున్నాము·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– ముఖ్యమంత్రి సభను తప్పుదోవ పట్టించారు .....

Mr. Speaker:– I am sorry. As a principle I cannot allow. Kodanda Reddy garu, please try to understand me. As a principle I cannot allow. Your leader has asked. No. I cannot give. For three hours it has been discussed. Yesterday, it has been discussed upto 5'O clock. Otherwise, I would have closed by 2'O Clock. After Question-Hour I will allow. Before Question-Hour there is no question of giving mike to anybody.

Sri Ch. Vidyasagar Rao:– Sir, please give me an opportunity.

Mr. Speaker:– I am sorry. Vidyasagara Rao, if you want to suggest anything and if you want to appeal to the Members to co-operate with the Chair I will give mike to you. Otherwise, I am very sorry.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, రెండు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చదవి వినిపించారు· (1) సారా వ్యాపారానికి సంబంధించింది·(2) తూప్రాన్ దగ్గర విధి నిర్వహణలో····

(అంతరాయం)

Mr. Speaker:- That is a different subject. Yesterday the Minister tried to give the statement But there was no time. That is why it could not be given.

Sri Ch. Vidyasagar Rao:- Sir, one submission.

9·20 ఉ· Mr. Speaker:- Even for making submission, Vidyasagara Rao Garu, if you hear the Chair you can say something.

Sri Ch. Vidyasagar Rao:- My appeal to the Chair is ...

(Interruptions)

Mr. Speaker:- That is a different matter. Yesterday time was given. For about three hours it was discussed. Today you cannot prolong it. What about today's agenda? Don't you want to discuss it? Don't you want the Question Hour and 304?

(Interruptions)

I am not permitting anything. If you want to appeal, I will give mike only to the leaders. I will permit only if you want to make an appeal or to suggest anything with regard to the conduct of the business.

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, మీ ద్వారా కాంగ్రెస్ పార్టీకి, తెలుగుదేశం పార్టీకి చెందిన తోటి శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను ... సిన్న అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో ఇచ్చిన రెండు అంశాలకు మీరు సమాధానం ఇప్పించండి· సారా విషయమ్మె ప్రభుత్వంచే క్లారిఫికేషన్ ఇప్పించండి· అలాగే విధినిర్వహణలో తూప్రాన్‌లో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల విషయమ్మె కూడా మీరు హోమీ ఇప్పించండి· వీరందరూ కూర్చొంటారు· ఈ రెండు అంశాల మ్మెన మీరు ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వండి· అంత మంది పోలీసులు విధి నిర్వహణలో బల్మెపోయినా మన శాసనసభలో చర్చించలేదు· ఆ దయానీయమ్మెన కుటుంబాలను పరామర్శించలేదు· నివాళులూ అర్పించలేదు· కాబట్టి ప్రభుత్వం నుండి క్లారిఫికేషన్ ఇప్పించండి·

(కాంగ్రెస్ శాసనసభ్యులు సారా రాజులమ్మె వర్య తీసుకోవాలని నినదించారు)

(అంతరాయం)

Mr. Speaker:- With regard to that, no ... I don't permit

(Interruptions)

I don't want to take up any subject except the business listed for today. I don't want to give any direction. Yesterday it was discussed at length. It was replied. I don't allow anything on that subject, please.... I appeal to the members to take their seats. I will take up Question Hour. Q.No. 6650....

(Interruptions)

I am sorry. Whatever you want to say, say after Question Hour, not now. If you want to suggest anything and raise anything and ask the Government about anything or request the Chair about anything, that will be allowed only after the Question Hour, but not before the Question Hour. Please take your seats...

(Continued interruptions)

Before Question Hour, I don't allow anyone on any subject. I don't permit anyone now. I announced twice. It is left to the Members to raise it. If Government wants, it will reply. let us finish the Question Hour first. I will not prevent after Question Hour, but not during Question Hour. I don't allow any Question Hour as a principle. I request all the Members to take their seats. Let us stick to the system and rules. After the Question Hour if any Member wants to raise, he can raise. If Government wants, it can reply. But not at this juncture. Please cooperate with the Chair. Twenty five minutes are already over. Today I will close Question Hour at 10'O clock.

(Interruptions)

(Hon'ble Members belonging to Congress, who were sitting in the well, raised slogans saying 'we want original list')

No, this is very bad. This is the House pertaining to all. Please cooperate with the Chair. After Question Hour, if you want you can say. Definitely I will allow. During Question Hour, I don't hear anybody as a principle. I will hear you later, not at this juncture. I want to stick to some principles, please.

(Interruptions)

I have posted drought and other things. All the Members are interested to speak. I am not against anybody. Let us follow the procedure. I appeal to all the Members to take their seats. Tomorrow also, I am very clear, during Question Hour I will not allow anyone.

(Interruptions)

I don't direct anyone. It is not my duty to make the Government reply. Reply was given yesterday. If you are not satisfied, then it is a different matter. Please cooperate ... After Question Hour, if any Member wants to say anything I will definitely allow. Today we have to discuss drought.

(Congress Members went back and resumed their seats)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– సి·ఎం·గారు సభలో వుంటే బాగుండేది· ఆయన లేరు·

Mr. Speaker:- I have received a letter from the Hon'ble Chief Minister that he is going to Delhi. So today he will not be present ... Please cooperate.

ప్రశ్నలు – వాయిపు సమాధానములు

PHOTO IDENTITY CARDS

11-

*6650-Q.-Sarvasri M. Kodanda Reddy, J.C. Diwakar Reddy (Tadipatri), P. Janardhan Reddy, K. Lakshminarayana (Peddakurapadu, E. Pratapa Reddy, N. Varadarajulu Reddy (Proddatur) D.S. Redyanaik (Dornakal), N. Venkata Rama Raju (Kaikalur), D.L. Ravindra Reddy (Mydukur) and Gade Venkata Reddy (Parchur):- Will the Chief Minister be pleased to state:

(a) whether the work relating to Photo Identity Cards in the twin cities of Hyderabad and Secunderabad has been completed; and

(b) if so, to whom the work has been entrusted and if not, the reasons therefor?

Minister for Finance and Legislative Affairs (Sri P. Ashok Gajapathi Raju) (Deputising the Chief Minister):- (a) No, Sir.

(b) The preparation and supply of Electoral Photo Identity Cards in respect of the (13) Assembly Constituencies of twin cities was originally entrusted to M/s Konaria Industries Ltd., by M/s Andhra Pradesh Technology Services Ltd., as approved by the Government. Since the Contracting Agency did not show the required progress as per the time schedule of the contract, Government approved the proposal of APTS to allow M/s Konaria Industries Ltd., to sublet the balance of work to M/s. Integrated Data Systems Ltd., Hyderabad within the originally approved rates.

9:30 ఉ: శ్రీ ఎం: కోదండరెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు నగరంలో ఓటర్లకు గుర్తింపు కార్డులు యివ్వడానికి నిర్ణయం తీసుకున్న తరువాత మెసర్స్ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ వారు, మెసర్స్ కొనారియా ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు పనిని అప్పచెప్పారు? వారికి ఏ సంవత్సరం, ఏ తేదీన ఈ పనిని అప్పచెప్పారు? వారు సమయంలో పనిని పూర్తి చేయకపోవడం వల్ల మిగిలిన పనిని మొదట్లో ఆమోదించిన రేట్లపై హైదరాబాదులోని మెసర్స్ ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్స్ వారికి తిరిగి కాంట్రాక్టుకు యివ్వడానికి మెసర్స్ కొనారియా ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను అనుమతించాలని ఎ:పి:టి:ఎస్: చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించింది కదా? మరి వాళ్ళు ఈ పనిని పూర్తి చేశారా? మొత్తం కార్డులు తయారుచేసేందుకు ఎంత ధనం ఖర్చు అయింది? ఈ కార్డులు తయారయిన తరువాత వాటి పంపిణీ అందరికీ చేయబడిందా? ఈ విషయమై ప్రభుత్వం వద్ద నుండి సమాధానం కావాలని తమ ద్వారా కోరుతున్నాను:

Sri P. Ashok Gajapathi Raju:- Sir, actually Hyderabad is the least work turned out city till now. While the work done is 94% in the case of Khammam, the same is 38% in the case of Hyderabad. The mistakes in identity cards work out to be roughly six per cent. Lot of work is still to be done. With regard to the dates, I will pass on the information to the Hon'ble Member. I don't have it ready with me now. I will furnish the information as to when the work was handed over or sublet to the other agencies, to him.

Sri M. Kodanda Reddy:- Expenditure

Sri P. Ashok Gajapathi Raju:- The allotment made is Rs.2,02,00,000/- for Hyderabad district. Till now we have expended about Rs. 1,60,00,000/-

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ గుర్తింపు కార్డుల విషయంలో ప్రభుత్వం మెసర్స్ ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో మెసర్స్ కొనారియా ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు అప్పగించడం జరిగిందన్నారు. తరువాత వారు అనుకున్న టైములో యివ్వలేదని ఇంకొకరికి మీ ద్వారా యిచ్చారని చెపుతున్నారు. మరి దీనికి మీరు టెండర్స్‌ను పిలిచారా? ఎంతమంది జనులని చెప్పారు? ఎంతమందిని ఐడింటిఫై చేయవలసి వుంది? మరి మీరు ఏ పద్ధతి ప్రకారం, ఏ రేటు ప్రకారం ఈ అగ్రిమెంటు చేసుకున్నారు? అగ్రిమెంటుకు సంబంధించి మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగు మీ వద్ద వుందా? ప్రయివేటు వారికి మీరు ఏ విధంగా డబ్బు చెల్లించారు అన్న విషయాలను తెలుపవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the process started only when the Election Commission of India had asked in the year 1993 that this work be taken up. Then in the year 1995, this work was entrusted. It was estimated at that time that it would cost Rs.7.37 paise per error-free card. This was what was worked out. Errears of work is there with the contractor. Unfortunately, time schedules have been over-run. There are penalty clauses in the contract itself. But to my information, they have not been invoked as of now. In the Municipal Corporation of Hyderabad limits the number of electors are 33,63,384. Only 13,17,235 electors have been till now issued error-free electoral photo identity cards. This is the position as of now. Sir, the sub-contracting is not done under a loss. It is within Rs. 7.37 paise.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇప్పుడు టెండర్స్ పిలిచారా? ఎప్పుడు పిలిచారు? ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్‌వారు, కొనారియా ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు ఎప్పుడు పనిని అప్పగించారు. వాళ్ళు చేయకపోవడం వల్ల మరల మీ అనుమతితో ఏ పద్ధతి ప్రకారం హైదరాబాదులోని ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్స్ వారికి పని అప్పగించబడింది? ఆ తరువాత మీరు ఎవరికి ఎంత డబ్బు చెల్లించారు? అసలు టెండర్స్ పిలిచారా లేదా?

9.40 ఉ. Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, initially, tenders were called and then when the original company could not do the work, they have asked permission to sub-let the contract. So no tender has been called for in awarding the sub-lease. Even the work which has been given on sub-lease is within the cost agreed at the time of original contract.

There is lot of work to go on. Till now, only 38% of the work has been done in the city of Hyderabad. Infact, in the entire State of Andhra Pradesh , the least work is done in Hyderabad and there is no doubt about it.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, సబ్ లీజ్‌కు ఇచ్చామని అంటున్నారు· సబ్ లీజ్‌కు ఒక్కళ్ళనే ఎలా సెలక్టు చేస్తారు? ఆ సబ్ లీజ్‌కు 10 మంది నుంచి టెండర్స్ పిలిచేది ఉండె· ఇందులో పెద్ద కుంభకోణం ఉంది· ముఖ్యమంత్రిగారికి బాగా పరిచయం ఉన్న వారికి ఇచ్చారు·

Mr. Speaker:- That is not correct, you speak on the subject.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్ష, కాదు అని చెప్పమనండి నేను ప్రూవ్ చేస్తాను· మీరు అన్నింటికి కాదు అని అంటే ఎట్లా? ముఖ్యమంత్రిగారికి సంబంధం లేకుంటే సబ్ లీజ్ ఎందుకు ఒక్కళ్ళనే నామినేషన్ బేసిస్ మీద ఇచ్చారు· కోట్లాది రూపాయల వీలువైన పని అది·

Sri P. Ashok Gajapathi Raju:- Originally, they have called for tenders. When the tenderer did not perform, he asked for permission to award the work on sub-lease, and the permission was given. This is a fact. ఎట్లా ఇస్తారు అంటే, మాకు వర్కు కావాలని ఇచ్చాము· కుంభకోణం అంటున్నారు అయనకు వచ్చిన జబ్బు నాకు అంటకూడదని నేను ప్రయత్నిస్తున్నాను·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్ష, 7 కోట్ల ప్రజల మీద వేలాది కోట్ల రూపాయలు పన్నులు వేస్తున్నారు· కోట్లాది రూపాయలు వృధా అవుతున్నాయని చెబుతూ వుంటే మంత్రులు ఎగతాళిగా మాట్లాడుతున్నారు· కొనారియా ఇండస్ట్రీస్‌కు మీరు సబ్ లీజ్ ఇచ్చినప్పుడు ఎన్ని టెండర్లు పిలిచారు? కొనారియా ఇండస్ట్రీ ఏ రాష్ట్రానికి సంబంధించిన ఇండస్ట్రీ? ఎస్టిమేటు వ్యాల్యూలో 75 శాతం దాకా చెల్లించామని చెబుతున్నారు· 38 శాతం వర్కు మాత్రమే పూర్తి అయినది· మిగిలిన 62 శాతం వర్కు ఎప్పటి లోపల పూర్తి చేస్తారు? వాళ్ళు కొత్తగా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్ వాళ్ళకి ఇచ్చామన్నారు· వాళ్ళని సబ్ లీజ్‌కు గవర్నమెంటు పిలిచిందా? లేకపోతే కొనారియా ఇండస్ట్రీస్ అప్పచెప్పిందా, మీరు దానిని యాక్సెప్టు చేశారా? ఏ రూలు మీద సబ్ లీజ్‌కు ఇచ్చారు? కొనారియా ఇండస్ట్రీస్ వారు తీసుకొని వచ్చినటువంటి పార్టీకి మీరు ఇచ్చారా? లేకపోతే మీ నుంచి మళ్ళీ టెండర్లు పిలిస్తే ఇచ్చారా? ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ ఎక్కడిది?

శ్రీ ఎన్· వరదరాజులురెడ్డి:– అధ్యక్ష, రాష్ట్రంలో అన్నీ చోట్ల ఐడింటిటీ కార్డులు పూర్తి అయిపోయినా ఇక్కడ ఎందుకు ఆలస్యం జరిగింది? దండుపు పిలవకుండా కొంత మందికి కావలసిన వాళ్లకి ఇచ్చామని చెబుతున్నారు· ఎప్పటి లోపల పూర్తి అవుతుంది? ఐడింటిటీ కార్డులకు చాలా ప్రాముఖ్యత ఉన్నది·

Dr. D.L. Ravindra Reddy:- Speaker Sir, I would like to know about the terms of agreement entered into between M/s. Konaria Industries and A.P. Technological Services.

Secondly, is it a fact that there is no provision for sub-letting the work to M/s. Integrated Data System Limited? ఈ కాంట్రాక్టరు లేకున్నా కూడా మీరు కండిషన్స్‌కి వ్యతిరేకంగా ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్స్‌కు ఇది ఇచ్చిన విషయం వాస్తవమేనా? ఇందులో భారీగా ముడుపులు చేతులు మారిన విషయం వాస్తవమేనా?

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, this identity cards are supposed to be multipurpose identity cards and the Hon'ble Minister has furnished us the figure. According to him, out of 33,00 lakhs only 13.00 lakhs voters were being videographed. Then the Municipal Corporation should be asked to take up the videography once again.

Secondly, in the phote identity cards which are being supplied the male person has been shown as female and the age of the father has been put in the place of son's age. So many mistakes were committed. As these cards would be utilised for all the purposes, I request the Government to arrange for videography once again. I further submit that out of the 13% work done in the city of Hyderabad nearly 80% of them consisted mistakes.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్ష, ఫోటో గుర్తింపు కార్డును మల్టీ పర్పస్ ఐడింటిటీ కార్డుగా తీసుకొంటామని ప్రభుత్వం చెప్పింది· ఒరిజినల్ ఓటర్లు లేకుండా బోగస్ ఓటర్లు వచ్చారు· ఫోటో గుర్తింపు కార్డులో మగవారి పేరు ఉంటే ఆడవారి ఫోటోలు ఉన్నాయి· ముసలి వాళ్లు ఉంటే పిల్లల ఫోటోలు వచ్చాయి మొత్తం బోగస్ ఓటర్లు ఉన్నారు· ఓటర్లును ఐడింటిఫై చేయమని చీఫ్ ఎలక్షన్ కమీషన్ చెప్పింది· ఈ బోగస్ కార్డులకు ఎవరు కారకులని మీ ద్వారా అడుగుతున్నాను· ఈ యొక్క బోగస్

కార్డులు అన్నిటిని రద్దు చేయడం మంచిదని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1996, 1997 ఇప్పటికి రెండు సంవత్సరాలు అయినది, రేపు పార్లమెంటు ఎన్నికలు కానీ అసెంబ్లీ ఎన్నికలు కాని వస్తాయి. ఐడింటిటీ కార్డును ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మీ ద్వారా అడుగుతున్నాను.

Sri Mohd. Amanullah Khan (Chandrayana Gutta):- Speaker Sir, first I would like to congratulate the Minister for Finance and Legislative Affairs. He has admitted that the work of issuing photo identity cards was not completed, which is the duty of the Government. With regard to the commencement of the work and the time taken for it .... ఇది పూర్తిగా సమాధానం రాలేదండి. ఇంతవరకు 38 శాతం వర్కు పూర్తి అయినది అని చెప్పారు. మిగతా వర్కు ఎప్పుడు పూర్తి అవుతుంది? తండ్రి వయస్సు 35 సంవత్సరాలు, కుమారుని వయస్సు 75 సంవత్సరాలు అని వచ్చాయి. జరిగిన బడ్జెటు సెషన్‌లో నేను ఉదాహరణలు కూడా ఇచ్చాను. ఎన్నో తప్పులు ఉన్నాయి. దాని గురించి ఒక కోటి 60 లక్షల రూపాయలు పీడుదల చేశారు. పని మాత్రం 38 శాతం పూర్తి అయినది. I would like to submit that this is a multi purpose card. పాస్‌పోర్టుకు, రేషన్ కార్డుకు అవసరం ఎంతో ఉన్నది. దాని గురించి సీరియస్‌గా తీసుకొని ఎప్పటివరకు రెక్టిఫై చేస్తారు? అయిన పనికి క్యాన్సిల్ చేసి ఇచ్చిన డబ్బులు సీజ్ చేస్తారా? మీ స్టాండు ఏమిటో చెప్పండి.

9.50 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అశోక గజపతిరాజు నా మీద పర్సనల్‌గా అభాండాలు వేస్తున్నారు. డబ్బు నాకు ఉందని, అది వారికి రాకుండా ఉండాలని అన్నారు. నాకు ఏమి డబ్బు ఉందో చెప్పమనండి. మంత్రిగారికి కాంగ్రెస్ వారిని చూసిన తరువాత కొంత మతి చలించింది, మెంటల్ హాస్పటల్‌కు పంపించి ట్రీట్‌మెంట్ ఇప్పించండి.

(అంతరాయం)

నాకు డబ్బు ఉందని ఆయన కరెక్ట్‌గా అన్నాడా, లేదా? కొంచెం అతనిని మర్యాదగా మాట్లాడమనండి, అవసరమైతే హాస్పటల్‌కు తీసుకుపోండి. నేను అడిగింది ఏమిటి, సబ్‌లీజ్‌కు ఏ విధంగా ఇచ్చారని, ఈ పని చేసిన వారికి ఎన్ని కోట్ల రూపాయలు అందాయని. ఈ రోజు ముడికివాడలో రోడ్లు వేయాలన్నా ఇన్నభూమి అంటున్నారు, ప్రజల డబ్బు ఈ విధంగా వృధా చేయడం జరుగుతోంది, మాస్తూ మేము ఏ విధంగా ఊరుకుంటాము? ఫోటో ఐడెంటిటీ కార్డ్స్ విషయంలో జరిగిన అవకతవకలకు ముఖ్య మంత్రిగారికి సంబంధం ఉందని నేను ఇప్పటికీ కూడా చెబుతున్నాను. సంబంధం ఉండబట్టే సజ్‌లీజుకు ఇచ్చారు. మాకు ఎటువంటి డబ్బు లేదు. మేము ఉన్నది ఉన్నట్లు కరెక్ట్‌గా చెబుతున్నాము.

Mr. Speaker:- I once again would like to inform the House that if any Member wants to make any allegation against another Member or Ministers then they have to give me prior notice about it.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– గతంలో మీరు ఇక్కడ కూర్చున్నప్పుడు ఎన్ని నోటీసులు ఇచ్చారో చెప్పండి?

Mr. Speaker:- You cannot say every thing. It is not good.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ముందుగా అయన ఎందుకు అన్నాడో చెప్పమనండి·

Mr. Speaker:- I am informing to all the Members that if any Member wants to make allegations against the other Member or Ministers then they should give notice.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– సర్, అశోక గజపతిరాజుగారు ఫైనాన్స్ మినిస్టర్ అయిన తరువాత, గత మూడు సంవత్సరముల నుండి, ప్రతిసారి ఇన్‌సినుయేటివ్ రిమార్క్స్ కాంగ్రెస్ పార్టీ మీద, సభ్యుల మీద, లీడర్స్ మీద పాస్ చేస్తున్నారు· మా యొక్క వీజ్ఞప్తి ఏమంటే అటువంటి మాటలు మాట్లాడకుండా ఉండవలసినదిగా తమరిని సలహాలు ఇవ్వమని కోరుతున్నాను· వారు మాట్లాడిన తరువాత మాకు కూడా అవకాశం ఇవ్వడం చాలా మంచిది· మీరు చెప్పినట్లుగా నోటీసు ఇవ్వాలనేది చాలా మంచి సాంప్రదాయం· మంత్రులకు, శాసనసభ్యులకు కూడా మీరు అదే సలహా ఇవ్వండి, మేము కూడా అట్లానే నడుచుకుంటాము·

Mr. Speaker:- If you want I am ready to place the records of what has been spoken just now.

శ్రీ కె· బాపిరాజు (అత్తిలి):– పర్సనల్ అయితే నోటీసు ఇస్తాము, ప్రతిదానికీ నోటీసు ఇవ్వమంటే ఎట్లా?

Mr. Speaker:- That is not a personal allegation.

శ్రీ పి· అశోక గజపతిరాజు:– తమరు అబ్జర్వేషన్ ఇచ్చింది చాలా సబబుగా ఉంది· ఎవరు ఎవరిపైన అభాండాలు వేస్తున్నారు? నేను ఎవరినైనా ఏద్నైనా మాట అనడం నాకు కూడా శ్రేయస్కరం కాదు· నేను ఎవరి పైనా అభాండాలు వేయదలచుకోలేదు· నేను ఎవరినీ కరప్ట్ అనలేదు, ఎవరినీ పిచ్చివాడు అనలేదు· తమరు రికార్డ్స్ పరిశీలిస్తే అర్థమవుతుంది·

నేను ద్వంధ్వ వైఖరి చేయునని మా గాదె వెంకటరెడ్డిగారికి మనవిచేస్తున్నాను· ఆ వైఖరి నాకు లేదు· దయచేసి డోంట్ థింక్ అదర్‌వైజ్ అని మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

-శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఆయన చెప్పింది దొంగ వైఖరి కాదు, ద్వంధ్వ వైఖరి, ఐ కెన్ ఫోలో ఇట్· ద్వంధ్వ వైఖరి అంటే డబుల్ స్టాండర్డ్ అవొచ్చు, అంటే ఒక ఇస్యూ మీద ఇక్కడ ఒక మాట మాట్లాడడం ఇంకోచోట ఇంకొక మాట మాట్లాడడం· ప్రభుత్వంలో ఉన్న అశోక గజపతిరాజుగారికి, ముఖ్యమంత్రిగారికి అది సరిపోయింది· మేము అటువంటి కార్యక్రమాలు చేసేవారము కాదు·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– అధ్యక్షా, "ద్వంధ్వ వైఖరి". that is what I said. There is nothing more and nothing less. Ofcourse, he is entitled to his opinion and I am not going to answer that either. వేస్ట్ గురించి చెప్పారు· దానిని తప్పకుండా అరికట్టే బాధ్యత మాది· మాకు కనిపించని వేస్ట్ ఉండి ఉంటే దయచేసి ఆ ఇన్ఫర్మేషన్‌ను మీరు అందించితే we will definitely look at it. We are trying to complete these cards as early as possible. They have asked about the conditions of sub-lease. The Condition No. 23 has stipulated that a sub-lease can be effected with the permission of Andhra Pradesh Technological Services and that is what they have done. On an average 65% of the cards are over in the State. Already I have said a maximum of 94% has been achieved in Khammam district and the minimum progress achieved is the Hyderabad District. But the State average is 65% and we are trying to complete it early.

Some Hon'ble Members have said that the videography has made the son as the father and women as a male member. I wish to submit that we are only paying for error-free cards. We are very clear in our contract that payment would be made ony to error-free cards. Whoever has done the mistakes they will have to bear the loss and the excheqer will never bear the loss. Then about the videography to be done, there are a large number of population which has not yet been covered in the city of Hyderabad. They have completed already three rounds. But the practical difficulty faced is that people are not getting themselves videographed at the centres provided

to them. We will attempt it again to see that it is completed early. We are trying to see that the people get error-free identity cards which will be useful not only for election purpose but also useful as a multi-purpose house hold survey cards.

(Interruptions)

10·00 ఉ·

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి, శ్రీ కన్నా లక్ష్మినారాయణ శ్రీ ఎమ్· కోదండరెడ్డి మరియు సి·పి·ఐ· సభ్యులు శ్రీ బద్దం బాలరెడ్డి శ్రీ పి· రామస్వామి తమ తమ స్థానాల నుండి లేచి నిలబడి మాట్లాడసాగారు)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఒక్క సెకండ్ మాట్లాడడానికి అవకాశమివ్వండి సర్·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఛీఫ్ ఎలక్షన్ కమీషనర్ ఇచ్చిన ఆదేశాలు ఉండగా, వారి ఇష్టమొచ్చినట్లు ఎలా చేస్తారు సార్?

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, the whole world knows it not only we in this august House. It is the Election Commissioner which has initiated the process.

(Interruptions)

Mr. Speaker:- I have given 45 minutes. You are all Senior Leaders. How much time still you want? What is this?

శ్రీ కె· లక్ష్మినారాయణ:– మేము క్లియర్‌గా అడిగాము సర్·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఛీఫ్ ఎలెక్షన్ కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు హైదరాబాదులో ఫ్రెష్‌గా చేయమనండి సార్·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారిని దయచేసి వినమనే కోరుతున్నాను· మంత్రిగారి దగ్గర సమాధానం ఉందో లేదో నాకు తెలియదు కాని ఈ కొనారియా ఇండస్ట్రీస్ వారికి ఏ తేదీన ఇచ్చారో అడిగాము· ఆ కంపెనీ గురించి ఆయనకు తెలియక పోతే నేను చెబుతాను· కొనారియా కంపెనీ వారు బాంబే వారు· అడ్మినిస్ట్రేషన్ లేదు· ఆఫీసు లేదు· ఇక్కడికి వచ్చి హోటల్‌లో మకాము పెట్టి అన్ని బోగస్ కార్డ్స్ తయారు చేశారు· కొన్ని సంవత్సరాల తరువాత ఆ కంపెనీకి కొన్ని కోట్ల రూపాయలు చెల్లించిన

తరువాత విధి లేని పరిస్థితుల్లో ఇంటిగ్రేటెడ్ డేటా సిస్టమ్స్ వారికి ఇచ్చారు· ఇందులో చాల అవకతవకలు జరిగాయి· సమర్థులైన వారికి ఇవ్వలేదు· రేపు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు రాబోతున్నాయి· అవకతవకలు చేసిన వారికి పేమెంట్ ఎందుకు చేశారు? దీనిలో ఖచ్చితంగా అవకతవకలు జరిగాయి కాబట్టి ఎంక్వయిరీ చెయించండి· మళ్లీ రేప్రింట్ చేయడానికి ఆదేశాలు ఇస్తారా?

Sri P. Ramaswamy:- Any contract that is given to the private people has to be cancelled if they are failed to complete the work within the stipulated time and that the E.M.D. will be forfeited according to the Contract Act. దీని ప్రకారం మళ్లీ చేయించాలి· ఎన్నో అవకతవకలు జరిగినా ఎవరూ పట్టించుకోలేదు· ఉదాహరణకు స్వయానా నా భార్యకు సంబంధించిన ఫోటో కార్డునే తీసుకోండి· ఆ కార్డులో ఆమె భర్త పేరు వేరే వారిది ఉంది· కాబట్టి ఆ కార్డులన్నీ బోగస్ కార్డులే· ఛీఫ్ ఎలెక్షన్ కమీషనర్ గైడ్‌లైన్స్ ప్రకారం జరగలేదు· అధికారులు ఎ·సి· రూములో కూర్చొని వాళ్లు ఏమి చేస్తున్నారనేది పట్టించుకోకుండా, పర్యవేక్షించకుండా ఉండడం ఎంతవరకు సమంజసం?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ప్రభుత్వం వారు 30 శాతం కార్డులు ప్రింట్ అయ్యాయని చెబుతున్నారు· అందులో అన్ని తప్పులు జరిగాయి· వాటిని ఎలా సరిదిద్దుతారో ప్రభుత్వం వారు చెప్పాలి·

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, మేము కోరేది ఏమిటంటే ఎలెక్టోరల్ రోల్స్ కోసం ఐడెంటిటీ కార్డ్స్ తయారు చేయించమని ఛీఫ్ ఎలెక్షన్ కమీషనర్ వారు చెబితే ప్రభుత్వం మల్టీ పర్పస్ కార్డులను తయారు చేయించింది· ప్రింట్ చేయడానికి ఎవరికో ఇస్తే వారు అన్నీ తప్పులు చేశారు· ఫోటో ఒకరిది, పేరు మరొకరిది ఇలా అన్నీ తప్పులే· ఇన్నీ అవకతవకలు జరిగినా మునిసిపల్ కార్పొరేషన్ ఎలెక్షన్ బ్రాంచ్ వారు ఏమీ పట్టించుకోలేదు· 30 శాతం కార్డులు పూర్తయ్యాయని చెబుతున్నా 15 శాతం కూడా పూర్తి కాలేదు· ఎన్నికలలో బోగస్ ఓట్లను నివారించడానికే ఫోటో ఐడెంటిటీ కార్డులను ఎన్నికల కమీషన్ ప్రవేశపెట్టింది· కాబట్టి కేవలం ఫోటో ఐడెంటిటీ కార్డులు మాత్రమే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి·

Sri Asaduddin Owaisi:- Speaker Sir, the multi-purpose photo identity cards are prepared on the computers and a special software programme has been created for this purpose and if there are any mistakes in the cards, they can be rectified with the help of the computers. In this connection, I request the Government to open a Complaint Cell so that people whose cards have been printed wrongly and with

mistakes will come forward the rectify the same. Since the detailes are on the computer, there is no need of paper and pen the and mistakes can easily be rectified. There is no problem for it.

Sri P. Ashok Gajapathi Raju:- If I am allowed to speak and if the Hon'ble Members pay a little bit attention on it everything is very very clear.

(Interruptions)

Is this the way to ask Sir?

10·10 | Sri Mohd. Amanulla Khan:- Is this the way to answer?

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, financially speaking, the exercise in Hyderabad is costing around Rs.2.02 crores and out of which an amount of Rs. 1.60 crore has already been paid to and the same was informed to this august House. Out of 30,66,384 electors in Hyderabad twincities, around 13,17,236 electors have been issued error free photo identity cards. There may be difficulties in it I am not denying them. But, the Hyderabad City is lagging behind in this work as 94% of work was completed in Khammam district while in Hyderabad only 38% of work is completed. This is what I want to say.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- హైదరాబాదులో 38 శాతం, ఖమ్మంలో 94 శాతం అయిందని అంటున్నారు, దీనికి ఎవరు బాధ్యులు సార్?

(అంతరాయం)

శ్రీ సివెూష్· విద్యాసాగర్‌రావు:- యిది చాలా యింపార్టెంట్ యిష్యూ సార్·

Mr. Speaker:- Please take your seat. Whatever you wanted to ask you have asked and whatever the Government wanted to tell they have told.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, whatever the information I had, I have put before the House.

(Interruptions)

Mr. Speaker:- Please take your seats. Let us go to another question.

హైదరాబాద్‌లో శాటిలైట్ నగరాలు

12-

*6269-సర్వశ్రీ యం· కాశిరెడ్డి (కనిగిరి), యం· పెద్దరత్తయ్య (ప్రొద్దుటూరు) డి· శివరామ్ (కందుకూర్), డి· నరేంద్రకుమార్ (వినుకొండ):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా:

(అ) పెరిగిపోయిన నివాస గృహాల డిమాండును తట్టుకొనుటకు హైదరాబాద్‌లో శాటిలైట్ నగరాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా వున్నదా;

(ఆ) అయినచో, దానిని ఎప్పటిలోగా చేపట్టగలరు?

మున్సిపల్ పరిపాలనా శాఖామంత్రి (శ్రీ బి· సత్యనారాయణమూర్తి):- (అ) అవునండి· హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ, బృహత్ ప్రణాళికననుసరించి, హైదరాబాదు నగరం చుట్టూరా శాటిలైట్ టౌన్లను అభివృద్ధి చేయడానికి చర్యలను చేపట్టింది· రామచంద్రాపురం, చందానగర్, షంషాబాద్, వనస్థలిపురంల వద్ద శాటిలైట్ టౌన్లను ఇదివరకే అభివృద్ధిపరచడం జరిగింది·

(ఆ) హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ, పాతబొంబాయి రోడ్డుపై మునికొండ వద్ద, నాగపూర్ జాతీయ రహదారిపై జవహర్‌నగర్ వద్ద, శాటిలైట్ టౌన్‌షిప్పులను అభివృద్ధి చేయాలని గుర్తించింది· ఈ కార్యక్రమాన్ని 1997, 1998 సంవత్సరాలలో చేపట్టాలని ప్రతిపాదించడమయింది·

శ్రీ ఎం· కాశిరెడ్డి:- అధ్యక్షా, ఈ శాటిలైట్ టౌన్స్ యొక్క ప్రాముఖ్యతను మంత్రిగారు ఒప్పుకున్నారు· కొత్తగా ప్రతిపాదించిన ఈ రెండు చోట్ల వీటిని నెలకొల్పినంత మాత్రాన నివాస ప్రాంతాలలో రద్దీ తగ్గుతుందా? రద్దీగా వుంటే నివాస ప్రాంతాలను గుర్తించి అటువంటి చోట్ల సాటిలైట్ టౌన్స్‌ను ఏర్పాటు చేస్తే అది సక్సెస్ అవుతుంది· నివాస ప్రాంతాలలో అపార్ట్‌మెంట్స్‌ను అలౌ చేయడం వల్ల విపరీతంగా రద్దీ పెరిగి, వొల్యూషన్ పెరిగి హైదరాబాదు నగరం కలుషితం అయిపోయింది· నివాస ప్రాంతాలలో అపార్ట్‌మెంట్స్‌ను అలౌ చేయకుండా శాటిలైట్ టౌన్స్‌ను అభివృద్ధి చేసే కార్యక్రమం ఏదయినా వుందా?

శ్రీ టి· సత్యనారాయణమూర్తి:– గౌరవసభ్యులు చెప్పినట్లు శాటిలైట్ టౌన్షిప్ను నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో అన్ని సౌకర్యాలను కల్పిస్తూ, నివాస ప్రాంతాలలో రద్దీని తగ్గించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం· 1997, 1998 సంవత్సరాలలో యింతకు ముందు చెప్పినవిధంగా ఆ రెండు టౌన్షిప్పులను కూడా పూర్తి చేయడం జరుగుతుంది· ఈ రెండు అయిన తర్వాత హైదరాబాదు నగరానికి నాలుగు ప్రక్కలా వీటి నిర్మాణం చేపట్టే ఆలోచన ప్రభుత్వానికి వున్నది·

హుస్సేను సాగర్లో ఫ్లోటింగ్ రెస్టారెంటు

13–

*3579–శ్రీ కె· సుబ్బరాజు (విజయవాడ–పడమర):– సమాచార, పౌరసంబంధాలు పర్యాటక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హుస్సేన్ సాగర్లో ఫ్లోటింగ రెస్టారెంట్ను ఏర్పాటు చేయటంలో తీవ్ర జాప్యం జరుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అందు నిమిత్తం కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖ వారు నిధులను కేటాయించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

సమాచార పౌరసంబంధాలు, పర్యాటన శాఖామంత్రి (శ్రీ తమ్మినేని సీతారాం):– (అ) అవునండి·

(ఆ) అవునండి·

(ఇ) హుస్సేన్సాగర్ సరస్సు వద్ద ఫ్లోటింగ్ రెస్టారెంటును త్వరగా నిర్మించి, ప్రారంభించడానికి కృషి చేయడం జరుగుతున్నది·

శ్రీ కె· సుబ్బరాజు:– అధ్యక్షా, ఈ హుస్సేన్సాగర్లో పర్యాటకులను ఆకర్షించడం కోసం ఫ్లోటింగ్ రెస్టారెంట్ను నిర్మాణం చేయడంలో జాప్యం జరిగిందని మంత్రిగారు ఒప్పుకొన్నారు· జాప్యానికి కారణం ఏమిటి; ఎప్పటినుంచి జాప్యం జరుగుతోందని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను· అలాగే కేంద్రప్రభుత్వ పర్యాటకశాఖ నుంచి నిధులు కేటాయించ బడ్డాయని కూడా ఆయన ఒప్పుకున్నారు· ఎంత నిధులు కేటాయించ బడ్డాయో తెలుపవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను· కేంద్రప్రభుత్వ పర్యాటక శాఖ నుంచి రాష్ట్రంలో పర్యాటకరంగం అభివృద్ధి కోసం నిధులను సేకరించడంలో మన రాష్ట్ర ప్రభుత్వం బాగా వెనుకబడి పోయిందన్న మాట వాస్తవమా? ఈ కార్యక్రమాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలుపవలసిందిగా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను·

శ్రీ తమ్మినేని సీతారాం:– అధ్యక్షా, 1986లో ఈ విషయానికి సంబంధించి ప్రపోజల్స్ చేశారు· 8·4·88 నాడు నూడిల్స్ బేస్డ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి రూ· 37·60 లక్షల వర్క్ ఆర్డర్ ప్లేస్ చేయడం జరిగింది· యిది అడ్డిరల్ లంబా అనే వ్యక్తి ద్వారా యివ్వడం జరిగింది· దీనిని ముందుగా విజయవాడలోనే భవానిపురం ఐలాండ్‌లో నిర్మించాలని నిర్ణయించడం జరిగింది· తర్వాత దీన్ని విజయవాడ నుంచి హైదరాబాదుకు తరలించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది· మళ్లీ హైదరాబాదులో కాదు విజయవాడలోనే వుండాలని అన్నారు· ఆ పరికరాలన్నింటిని షిఫ్ట్ చేశారు· రూ· 15 లక్షల విలువైన పిడిభాగాలను నిర్మించడం జరిగింది· తదుపరి వైస్సేన్‌సాగర్‌లోనే పెట్టాలని యింకొక నిర్ణయం తీసుకోవడం జరిగింది· దానికి ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అభ్యంతరం తెలియజేశారు· అయితే కొంతకాలం తర్వాత నిర్మాణం చేపట్టవచ్చని రెండు డిపార్ట్‌మెంట్లు చెప్పడం జరిగింది· ఈ విధంగా షరెన్ డెసిషన్స్ లేకుండా అనిశ్చితమయిన నిర్ణయాలు తీసుకొని దానిని విజయవాడ నుంచి హైదరాబాదుకు, హైదరాబాదు నుంచి విజయవాడకు ఈ విధంగా 11 సంవత్సరాలు కాలయాపన జరిగింది· ఈ మధ్యకాలంలో ప్రైస్ ఎస్కలేషన్ వల్ల రేట్లు పెంచమని అడిగారు· ప్రైస్ ఎస్కలేషన్‌కు సంబంధించి రూ·12 లక్షలు అడిగితే, నెగోషియేషన్ కమిటీ ద్వారా దాన్ని రూ· 7 లక్షలకు ఫైనలైజ్ చేయడం జరిగింది· పనే పూర్తి కానందున లీగల్‌గా పైసాడ్ అవ్వాలా లేక డబ్బులు వాపసు యివ్వమని అడగాలా అనే విషయానికి సంబంధించి ఒక అర్బిట్రేటర్‌ను పెట్టాలి· ప్రభుత్వం దీని మీద చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తోంది·

టెండరు షెడ్యూల్స్‌కు ఎ·పి·ఎస్·ఇ·బి· వారిచ్చిన సడలింపు

14–

*6796–సర్వశ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు), జె· వెంకయ్య (అల్లూరు), ఎన్· రాఘవరెడ్డి, (నక్కెకల్), యం·ఎ· గఫూర్ (కర్నూల్), డి· రాజగోపాల్ (ఆచంట), ఎన్· రామమోహనరావు (మంగళగిరి), కె· రాములు (ఇబ్రహింపట్నం), శ్రీమతి పి· భారతి:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) టెండరు షెడ్యూలు పత్రములలో నిబంధించినట్లు కొన్ని కీలకమైన షరతులను సడలించుట ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలివారు మెస్సర్స్ లాన్‌కో ఇండస్ట్రీస్, ఎస్·ఇ·డబ్ల్యూ· కన్‌స్ట్రక్షన్స్, వారగున్న కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్·సి·సి·ఎల్·)ల పట్ల అనుచిత అనుకూలతలను కనబరచినదా;

(ఆ) అయినచో, ఇచ్చిన సడలింపుల వివరములెవ్వి; అందుకుగల కారణములెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున మధ్య, భారీ నీటిపారుదల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) (అ) కాదండి·

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ లేదు అని అన్నారు· ఈ ల్యాంకో యిండస్ట్రీస్‌కు గాని, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్‌కు గాని ఏ షరతుల మీద ఈ కాంట్రాక్ట్ యిచ్చారు? మిగతా కంపెనీలకు ఏ షరతుల మీద యిచ్చారు? అలాగే మీ టెండర్ షెడ్యూల్డ్‌లో షరతులు ఏవయినా మార్చలేదా? మిగతా వాటికి యిచ్చిన రేట్లు, వీటికి యిచ్చిన రేట్లు దయచేసి సభ ముందు వుంచాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను·

10·20 ఉ· శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు చెప్పిన ప్రాజెక్ట్‌లకు గాని, వారే ప్రాజెక్ట్‌లకుగానీ తేడా ఏమీ లేదు· అన్నీ ఒకే షెడ్యూల్ ప్రకారం పిలిచాము· ఆ రేట్ల వివరాలు, ఆ మొత్తం డాక్యుమెంట్స్ కూడా సభ ముందు పెట్టడానికి అభ్యంతరం లేదు·

శ్రీ పి· రామయ్య:- సమావేశాలు అయ్యే లోపల సభ ముందు పెట్టిమనండి·

Mr. Speaker:- He will place them within one week.

అడవులలో మొక్కలు నాటే కార్యక్రమము

15-

*6858-శ్రీ మసాల ఈరన్న (ఆలూర్):- అడవులు మరియు పర్యావరణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టుటద్వారా అడవులను అభివృద్ధి చేయుటకు మరియు క్షీణించిపోతున్న అటవీ సంపదను పరిరక్షించటానికి ప్రపంచ బ్యాంకు రూ· 350 కోట్ల మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, నల్లమడ, దండకారణ్యం మరియు భద్రాచలం అడవులలో మొక్కలు నాటే కార్యక్రమానికై ఎంపిక చేసిన భూమి విస్తీర్ణమెంత?

అటవీ శాఖామంత్రి (శ్రీ ఎన్· రామకిషన్‌రావు):- (అ) అవునండీ· 358·75 కోట్ల రూ·ల అంచనాతో అటవీ ప్రాజెక్టును అమలుపరిచేందుకు ప్రపంచ బ్యాంకు సహాయం అందిస్తున్నది·

(ఆ) నల్లమల అడవులలో 10,699 హెక్టార్ల విస్తీర్ణాన్ని, అదేవిధంగా భద్రాచలంలో 13,485 హెక్టార్ల విస్తీర్ణాన్ని వన సంరక్షణ సమితిలో ఉమ్మడి అటవీ నిర్వహణ క్రిందకి తీసుకురావడమయింది·

శ్రీ మసాల ఈరన్న:– అధ్యక్షా, ఆత్మకూరు, వెలుగోడు, శ్రీశైలం, డోర్నాల మొదలైన అన్ని చోట్లా నల్లమల అడవులలో స్మగ్లింగ్ జరుగుతోంది. అక్కడ బేకు, కలప అంతా పోతోంది· చెట్టు నాబే కార్యక్రమాన్ని చేపట్టి అడవుల్ని అభివృద్ధి చేస్తామంటున్నారు ఎప్పటిలోగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి అభివృద్ధి చేస్తారు? మంత్రిగారు చెప్పిన సమాధానంలో ప్రపంచ బ్యాంకు నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపడతామన్నారు· ఆ నిధులతో ఎన్ని హెక్టార్లలో మొక్కలు నాటుతారు, అవి ఎన్నాళ్లకు పెరుగుతాయి· అసలు ఈ కార్యక్రమంలో కోట్లాది రూపాయల మేరకు అవినీతి జరిగింది· అందువల్ల దయచేసి మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· రామకిషన్‌రావు:– అధ్యక్షా, కర్నూలు, ప్రకాశం జిల్లాలలో నల్లమల అడవులు విస్తరించి వున్నాయి· అక్కడ 10,899 హెక్టార్లలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం· అక్కడ స్మగ్లింగ్ జరుగుతోంది అంటున్నారు, అలాంటిది జరిగితే వేరే ప్రశ్న వేయమనండి· ప్రస్తుతం అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను· అక్కడ 10,899 హెక్టార్లలో వన సంరక్షణ సమితుల ద్వారా వనాలను పెంచుతున్నాం·

GANJA CROPS

16-

*4985-Q- Sarvasri G. Vijaya Rama Rao (Gajwel), V. Chander Rao (Kodad), C. Krishna Yadav, E. Peddi Reddy (Huzurabad), Y. Kista Reddy (Kalwakurthi), N. Anjaneyulu (Yellareddy), P. Kanaka Sundara Rao (Tadepalligudem), B. Janardhan (Chinnur), S. Venkateswara Rao, K. Biksham (Burgampahad) and K. Harishwar Reddy (Pargi):- Will the Minister for Prohibition be pleased to state:

(a) whether the banks of Godavari river, at Warangal, Khammam and East and West Godavari Districts have become more prevalent and potential for 'Ganja' crops;

(b) whether Pamuleru Forest, Gondur, Koonavaram, Kollur and Maddimadugu villages are notoriously known and cases were booked against them; and

(c) whether there are huge storage godowns on either side of the Kondreti Canal; and

(d) if so, the details?

అబ్కారీ శాఖ మంత్రి (శ్రీ ఎన్· రఘురాం):– (అ) లేదండీ·

(ఆ) లేదండీ

(ఇ) లేదండీ·

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు·

డాక్టర్ జీ· విజయరామారావు:– అధ్యక్షా, మంత్రిగారు అన్ని ప్రశ్నలకూ లేదండీ అని సమాధానాలు ఇచ్చారు· "గిరిజన క్షేత్రాలలో గంజాయి గుభాళింపులు" అని ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్ మాసాలలో విపరీతంగా ప్రెస్ కవరేజ్ వచ్చింది· చాలా ·ఏరియాలలో గంజాయి పండిస్తున్న కేసులు అయినట్టు సమాచారం వుంది· ముఖ్యంగా వరంగల్, ఖమ్మం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాలలో గంజాయి పండిస్తున్నట్టు వార్తలు వచ్చాయి· వరంగల్ జిల్లాలోని నర్సంపేట, మహబూబాబాద్ ప్రాంతాలలోనూ, ఈస్ట్ గోదావరి జిల్లాలోని గొండూరు, కొయ్యూరు, వి·ఆర్·పురం, ఏలేరుపాడు, పాములేరు మొదలైన ప్రాంతాలలో విపరీతంగా గంజాయి పండించిన కేసులు కూడా జరిగాయి· అట్లాగే ఖమ్మం జిల్లాలోని వింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల గొడ్డగూడెం గ్రామంలో ఏప్రిల్ 24వ తేదీన గౌరవ శాసనసభ్యుడు బొజ్జగారు ఒక లారీనిండా వున్న గంజాయిని పట్టి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టించారు· వాస్తవంగా ఇలాంటి కేసులు గంగవరం, గోకవరం, తిరుమలాయిపాలెం, రావులపాలెం, అనపర్తి మొదలైన చాలా గ్రామాలలో జరిగాయి· ఇప్పటికీ అక్కడ గంజాయి పంట పండిస్తున్నట్టు ఫోటోలతో సహా పత్రికలలో కవరేజ్ వచ్చింది· కాని మంత్రిగారి సమాధానంలో మాత్రం లేదు అంటున్నారు· ఈ ప్రాంతాలలో ఇంతవరకు ఒక్క కేసు కూడా కాలేదా? ఎక్కడా గంజాయి పండించలేదా అనేది మంత్రిగారు స్పష్టంగా తెలియజేయాలని కోరుతున్నాను·

శ్రీ ఎన్· రఘురాం:– అధ్యక్షా, ఆ నాలుగు జిల్లాలలో గోదావరి కాలువ గట్లకు సంబంధించి లేదని సమాధానం చెప్పాను· ఆ నాలుగు జిల్లాలలో ఇప్పటివరకు దాదాపు 543 కేసులను బుక్ చేయడం జరిగింది· అట్లాగే 15,91,717 గంజాలు ప్లాంట్స్‌ను పీక్ వేశారు· అదేవిధంగా దాదాపు 8,136 కె·జీ·ల డ్రై గంజాను పట్టుకోవడం జరిగింది·

మెడికేర్ సంస్కరణలపై నివేదిక

17– ·

*4553–సర్వశ్రీ పి· జనార్దన్‌రెడ్డి, డి· నాగేందర్ (అసిఫ్‌నగర్), కె·ఆర్· సురేష్ రెడ్డి (బాలకొండ), ఎన్· రాఘవరెడ్డి, పాటూరు రామయ్య, ఎన్· రామమోహన్ రావు, శ్రీమతి పి· భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ సి·హెచ్· రాజిరెడ్డి (జనగాము), ఎస్· నర్సింహా రెడ్డి (నల్గొండ), ఎస్· వెంకట శేషయ్య, టి వెంచయ్య (సంతనూతలపాడు), కె· రాములు:– వైద్య మరియు ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపవరా:

(అ) రాష్ట్రంలో మెడికేర్ సంస్కరణలపై కాకర్ల సుబ్బారావు కమిటీ తన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందచేసినదా;

(ఆ) అయినచో, నివేదికలోని ప్రధాన అంశముల ప్రతిని సభాసమక్షంలో వుంచెదరా?

(ఇ) ఆ నివేదికలోని సిఫారసులపై ప్రభుత్వం తీసుకొనే చర్య ఏమిటి?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) నివేదిక పరిశీలనలోవుంది. నివేదికను పరిశీలించిన పిదప, అవసరమైతే, ముఖ్యాంశాలను సభాసమక్షములో వుంచడం జరుగుతుంది.

(ఇ) నివేదికను సవివరంగా పరిశీలించిన పిదప, తదుపరి చర్యను తీసుకోవడం జరుగుతుంది.

Sri K.R. Suresh Reddy:- Sir, there is an apprehension after the Minister's statement that even in the Government hospitals the patients will be charged. Regarding the Kakarla Subba Rao's Committee Report, what I want to say is that the same has not been placed by the Government on the Floor of the House so far. What was the intention of the Government behind constitution of this Committee? Was it with reference to the hospitals in Private Sector or in the Government Sector? The Government says that the Report of the Committee has already been submitted. When will this Report be placed before the House? When will the Government take a decision on the Report? When will the Bill be introduced in the House?

Dr. N. Janardhana Raddy:- The Committee has recommended 44 issues to the Government. The Government is still thinking whether or not to collect user charges from the patients. User charges mean meagre amounts like Rs. 2/- per out-patient and in respect of investigation charges other than white card-holders 25% of the usual rates prevalent. The Committee's Report will be placed in the House as soon as it is finalised.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆ నివేదికను అసెంబ్లీలో పెట్టాలని సురేష్‌రెడ్డిగారు అడిగారు కాబట్టి ఆ నివేదికను అసెంబ్లీలో పెడతారా?

Mr. Speaker:- You (Dr. N. Janardhana Reddy) place it before the House.

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– ఈ సెషన్ ఎండింగ్‌లోగా పెట్టమనండి·

పోస్టుగ్రాడ్యేటు ఉపాధ్యాయులు మరియు అధ్యాపకుల వేతన ప్రమాణాలు

18–

*4718–(వి)–సర్వశ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్, ముంతాజ్ అహ్మద్‌ఖాన్ ప్రాథమిక విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పాఠశాలల్లో అనేకమంది పోస్టు గ్రాడ్యేటు ఉపాధ్యాయులు స్వల్ప వేతనాలపై పనిచేస్తూ కేవలం ఉపాధ్యాయులుగానే పదవీ విరమణ చేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అదే అర్హత కల్గిన అధ్యాపకులు ఉపాధ్యాయులుకంటే రూ· 1000/– లు ఎక్కువ జీతము పొందుతున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ఈ వ్యత్యాసములను తొలగించుటకు ప్రభుత్వము వద్ద గల ప్రతిపాదనలెవ్వి;

(ఈ) లేనచో, దానికి గల కారణాలెవ్వి?

సెకండరీ విద్యాశాఖామంత్రి (శ్రీ కె·ఇ· ప్రభాకర్):– (అ) లేదండి·

(ఆ) జూనియరు లెక్చరర్‌కు నిర్ణయించిన కనీస విద్యార్హత పోస్టుగ్రాడ్యుయేషన్ డిగ్రీలో 50% కంటే తక్కువ కాని మార్కులతో రెండవ తరగతిలో ఉత్తీర్ణుల్నై ఉండాలి, డిగ్రీ కళాశాల లెక్చరర్‌కు అయితే 55% మార్కులతో రెండవ తరగతిలో ఉత్తీర్ణుల్నై ఉండాలి· జూనియరు లెక్చరర్‌కు రూ· 3,110 – 6380 స్కేలులో నెలకు రూ· 4,844/– మొత్తం లభిస్తుంది· పాఠశాల అసిస్టెంటు, జూనియర్ లెక్చరర్ జీతానికి రూ· 911/– ల వ్యత్యాసం ఉన్నమాట వాస్తవమే· జూనియర్ లెక్చరర్లు, ప్లస్ 2 దశలో అంటే ఇంటర్‌మీడియేట్ విద్యార్థులకు బోధించాల్సి ఉంటుంది·

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:– అధ్యక్షా, జూనియర్ లెక్చరర్లకు మరియు డిగ్రీ కాలేజీల లెక్చరర్లకు క్వాలిఫికేషన్ ఒకటే, అయితే జూనియర్ లెక్చరర్లకు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 50 శాతం మార్కులు ఉండాలి, డిగ్రీ కాలేజీల లెక్చరర్లకు కనీసం 55 శాతం మార్కులు వుండాలన్నారు·

10·30 ఉ· డిగ్రీ కాలేజీలో పనిచేసే వారికి, స్కూల్సులో పనిచేసే వారికి సేమ్ క్వాలిఫికేషన్స్ వున్నాయి· 55 పర్సెంటు మార్కు ఉన్నాయి· కాని జీతంలో వెయ్యి రూపాయలు తేడా వున్నది· 'ఏ' క్వశ్చన్‌కు లేదు; (బి) క్వశ్చన్‌కు లేదు అంటున్నారు· దీనిని రెక్టిఫై

చేయాలి· టీవరుగా అప్పాయింటు అయితే టీవరుగానే రిట్నైర్ అవుతున్నాడు· స్కేలు రివైజ్ చేసి క్వాలిఫికేషన్ ప్రకారం ఛేంజ్ చేస్తారా లేదా?

శ్రీ కె·ఇ· ప్రభాకర్:– ఉద్యోగాలనుబట్టి, బాధ్యతలను బట్టి జీతాలు ఉంటాయి· పదవికి కావలసిన విద్యార్హత కంటే ఎక్కువగా వుంటే, ప్రభుత్వం ప్రత్యేకంగా ఇంక్రిమెంటు ఇచ్చే సదుపాయం కల్పించింది· వారి ఉద్యోగాన్ని బట్టి జీతం యివ్వడం జరుగుతున్నది· అదేవిధంగా, ఉపాధ్యాయులకు, స్కూలు అసిస్టెంట్లకు, హెడ్ మాస్టర్స్‌గా, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందడానికి అవకాశం వుంది·

చిత్తూరుజిల్లాలో బహుదా నదిపై వంతెన

19–

*6364–శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):– రోడ్లు మరియు భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చిత్తూరు జిల్లా, వాయల్పాడు, మండలము, చింతపర్తి గ్రామము వద్ద 'బహుదా' నదిపై వంతెన లేనందువల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యమునకు గురౌతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ ప్రదేశంలో వంతెనను నిర్మించుటకు ఏదైన ప్రతిపాదన కలదా;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమి?

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి (శ్రీ ఎస్·వి· సుబ్బారెడ్డి):– (అ) అవునండి·

(ఆ) అవునండి·

(ఇ) ఈ వంతెన నిర్మాణమునకు 134 లక్షల ఖర్చుతో పనిని చేపట్టుటకు నాబార్డ్ వారు ఆమోదించినారు·

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, యీ బ్రిడ్జికి రూ· 134 లక్షలు శాంక్షన్ చేశారు· తొందరలోనే బెండర్లు కూడా పిలుస్తామని మంత్రిగారు చెప్పారు· యీ రివర్‌లో (బహుదా) ప్రతి సంవత్సరం కూడా వాహనాలు పడిపోవడం, మనుష్యులు కొట్టుకు పోవడం, ఒక నెల రోజులపాటు యీ వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది· దయచేసి స్పష్టముగా సమాధానం చెప్పండి? బెండర్లు ఎప్పుడు పిలుస్తారు? పని ఎప్పుడు ప్రారంభిస్తారు? ఎందుకంటె, ఇదివరకు ముఖ్యమంత్రిగారు కూడా ఆయన రెవిన్యూ మినిస్టరుగా ఉన్నప్పుడు చాలాసార్లు ఆ రోడ్డు విషయం చెప్పారు· వీలైన తొందరగా బ్రిడ్జిని నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది·

శ్రీ ఎస్.పి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, నాబార్డు వారి ఫైనాన్సుతో డిసెంబరులో వర్కు కంప్లీట్ చేయడం జరుగుతుంది. వర్కు శాంక్షన్ అయింది డిసెంబరులో తప్పకుండా టెండర్సు పిలిచి జనవరిలో వర్కు స్టార్టు చేస్తాము.

సహాయ వెటరినరీ సర్జన్ పదవుల భర్తీ

20-

*6676-సర్వశ్రీ ఎన్. స్వామిదాస్ (తిరువూరు), జి.యం.ఎన్.వి.ప్రసాద్ (తాడికొండ), పి. రాములు, కె. నూకరాజు (పాయకరావుపేట), కె. బాబాజీరావు (గొపాలపురం), పి. నారాయణమూర్తి (నాగారం):- పశు సంవర్ధక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఎస్.సి.లకు కేటాయించిన సహాయ వెటరినరీ సర్జన్ పదవులెన్ని మరియు ఇంతవరకూ ఖాళీగా వున్న పదవులెన్ని?

(ఆ) ఇంతవరకూ సదరు ఖాళీలను భర్తీ చేయకుండుటకు కారణాలేమి;

(ఇ) ఆ పదవులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

పశుసంవర్ధన, పాడిపరిశ్రామాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి (శ్రీ బి. వీరారెడ్డి):- (అ) 1997, జూన్ నాటికి షెడ్యూలు కులాలకు 300 వెటర్నరీ అసిస్టెంటు సర్జన్లు రిజర్వు చేయడమయింది. 300 వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ పదవులకుగాను 130 భర్తీ కాకుండా ఖాళీగా వున్నాయి.

(ఆ) షెడ్యూలు కులాల వెటర్నరీ గ్రాడ్యుయేట్లు లభ్యంగా లేకపోవడంవల్ల భర్తీ చేయడం జరుగలేదు.

(ఇ) పైడ్యూలు కులాలకు చెందిన వెటర్నరీ గ్రాడ్యుయేట్ల పేర్లను పంపవలసిందిగా హైదరాబాదులోని మృత్తి, కార్యనిర్వాహక ఉపాధికల్పన కేంద్రానికి లేఖ వ్రాయడం జరిగింది. వెటర్నరీ అసిస్టెంటు సర్జన్ పదవుల కోసం ఉపాధికల్పన కేంద్ర అధికారి, అర్హులయిన 17 మంది షెడ్యూలు కులాల అభ్యర్థుల జాబితాను పంపారు.

ఈలోగా, ప్రభుత్వం 6-6-97 తేదీగల సాంఘిక సంక్షేమం (జె) శాఖ, ఎంఎస్. నెం.68 జి.ఓ. ప్రకారం, ఈ విషయంలో, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ప్రత్యేక ఆదేశాలను జారీ చేసేంత వరకు భర్తీ కాకుండా వుండిపోయిన తాజా ఖాళీలను భర్తీ చేయ కూడదని పేర్కొంటూ నిర్దిష్టమయిన ప్రత్యేక ఆదేశాలలో షెడ్యూలు కులాల వారిని 4 గ్రూపులుగా వర్గీకరిస్తూ ఉత్తరువు జారీ చేసింది.

అవసరమయిన సంఖ్యలో అర్హత కలిగి షెడ్యూలు కులాల అభ్యర్థులు లభ్యంగా లేకపోవడం వల్లనూ, పైకోర్టు స్టే-- ఉత్తరువులు వున్న దృష్ట్యాను సమయాన్ని తెలియ జేయడం చాలా కష్టం.

శ్రీ ఎస్. స్వామిదాస్:– అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే, అసలు ఎన్ని షెడ్యూల్డ్ కాస్ట్ వారికి సంబంధించిన పెబర్మరీ అసిస్టెంట్ సర్వన్ పోస్టులు ఉన్నాయని అంటే, సరిగా, సమాధానం చెప్పలేదు. 130 ఖాళీలు అన్నారు. షెడ్యూల్ కులాలకు సంబంధించిన ఖాళీలు వుంటే, భర్తీ చేయడానికి ప్రత్యేకంగా ఏమైనా ఏర్పాట్లు చేస్తున్నారా? ప్రత్యేకమైన కోర్సు ఏర్పాటు చేసి వారిని భర్తీ చేయడానికి అవకాశం వుందా? అసలు ఎన్ని ఖాళీలు భర్తీ కాకుండా ఉన్నాయి?

శ్రీ బి. వీరారెడ్డి:– అధ్యక్షా, ప్రభుత్వం ఎస్.సి. అభ్యర్థుల కొరకు ప్రత్యేకంగా శిక్షణ ఏర్పాటు చేయవలసిందిగా వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆదేశించడం జరిగింది. ఆ ఆదేశాల ప్రకారం విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఈ విషయంలో కొంతమంది కోర్టుకు వోయారు. వ్హెకోర్టు స్టే మంజూరు చేసింది.

సంతాప ప్రతిపాదనలు

(1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ రాజాలక్ష్మీ నరసింహ సన్యాసిరాజు మరణం పట్ల

మిస్టర్ స్పీకర్:– "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ రాజాలక్ష్మీనరసింహ సన్యాసిరాజుగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ సన్యాసిరాజుగారు 1962 మరియు 1989 వ సం॥లలో సాలూరు నియోజక వర్గం నుండి శాసనసభా సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు తమ నియోజకవర్గ ప్రజలకు పలు సేవలు అందించారు.

వీరు 1997, సెప్టెంబర్ 7వ తేదీన మరణించారు. వీరి వయస్సు 71 సం॥లు.

(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు మరణం పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ కృష్ణారావుగారు 1972, 1978 మరియు 1983 వ సం॥లలో అవనిగడ్డ నియోజకవర్గానికి శాసనసభా సభ్యునిగా ఎన్నికైనారు. వీరు సాంఘిక సంక్షేమ మంత్రిగా, మత్స్యశాఖ మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, సహకారశాఖా మంత్రిగా పనిచేసారు. వీరు జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యనిర్వహణ కార్యదర్శిగా, యువజన అధ్యక్షుడిగా, పిసిసి ప్రధాన కార్యదర్శిగా పలు పదవులు నిర్వహించారు. 1957వ సం॥లో లోక్ సభకు ఎన్నికైనారు. 1977వ సం॥లో డివిసీమ వరదల సమయంలో వీరు అందించిన సేవలు నిరుపమానం. వీరు స్వాతంత్ర్య సమరయోధులు మరియు గాంధేయవాది.

వీరు గత కొద్ది రోజులుగా అస్వస్థతకు గుర్నె 1997, సెప్టెంబర్ 27వ తేదీన మరణించారు. వీరి వయస్సు 72 సం॥లు.

(3) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కత్తుల శాంతయ్య మరణం పట్ల

ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కత్తుల శాంతయ్యగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు".

శ్రీ కత్తుల శాంతయ్యగారు 1962, 1967 మరియు 1972వ సం॥లలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభా సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు భద్రాచలం దేవస్థానం ఛైర్మన్‌గా కూడ పనిచేసారు.

వీరు పార్టీ ప్లీనరీ సమావేశాలకు కలకత్తా వెళ్లి అక్కడ గుండెపోటుతో 1997 ఆగస్టు 15వ తేదీన మరణించారు. వీరి వయస్సు 70 సం॥లు.

(4) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ రామన్న పడాలు మరణం పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ రామన్న పడాలుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ రామన్న పడాలుగారు 1972వ సం॥లో చింతపల్లి నియోజకవర్గం నుండి శాసనసభా సభ్యునిగా ఎన్నికైనారు. వీరు కొయ్యూరు పంచాయతి సమితి అధ్యక్షునిగా ఉన్నారు. తమ నియోజకవర్గ అభివృద్ధి కొరకై పాటుపడ్డారు.

వీరు 1997, అక్టోబరు 23వ తేదీన మరణించారు. వీరి వయస్సు 90 సం॥లు.

(5) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ షఫీ-ఉర్ రహమాన్ మరణం పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ షఫీ-ఉర్-రహమాన్‌గారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ షఫీ-ఉర్-రహమాన్‌గారు 1972వ సం॥లో సీతారామ్‌బాగ్ నియోజకవర్గం నుండి శాసనసభా సభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు హైదరాబాద్ విమోచన ఉద్యమంలో పాల్గొన్నారు; వీరు శాసనసభలో మరుకుగా పాల్గొనేవారు.

వీరు కొంతకాలంగా అస్వస్థగా ఉంటూ 1997, నవంబర్ 3వ తేదీన మృతి చెందారు· వీరి వయస్సు 65 సం॥లు·

(6) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ అంకినీడు ప్రసాదరావు మరణం పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ అంకినీడు ప్రసాదరావుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు"·

శ్రీ అంకినీడు ప్రసాదరావుగారు 1967 వ సం॥లో మొన్నూరు నియోజకవర్గం నుండి శాసనసభా సభ్యునిగా ఎన్నికయ్యారు· వీరు 1971, 1977 మరియు 1980వ సం॥లలో పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైనారు· రాష్ట్రంలో వాణిజ్య గనుల శాఖమంత్రిగా కేంద్రంలో టూరిజం శాఖ మంత్రిగా పలు పదవులు నిర్వహించారు· వీరు స్వాతంత్ర్య సమరయోధులు·

వీరు 1997, ఆగష్టు 27వ తేదీన మృతి చెందారు· వీరి వయస్సు 68 సం॥లు·

(7) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త మరణం పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ కొత్తూరు సీతయ్య గుప్తగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు"·

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గాంధేయవాది శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త గారు 1957వ సం॥లో ముషీరాబాద్ నియోజకవర్గం నుండి మరియు 1962వ సం॥లో బేగంబజార్ నియోజకవర్గం నుండి శాసనసభా సభ్యునిగా ఎన్నికయ్యారు· వీరు కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా పనిచేసారు· వీరు బడుగువర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసారు·

వీరు గత కొంత కాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, 1997 ఆగష్టు 4వ తేదీన మృతి చెందారు· వీరి వయస్సు 90 సం॥లు·

(8) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ పి· రాజగోపాల నాయుడు మరణం పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ పి· రాజగోపాలనాయుడుగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు"·

శ్రీ రాజగోపాలనాయుడుగారు 1957 మరియు 1962వ సం॥లలో తవణంపల్లి నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యునిగా మరియు మూడుసార్లు లోక్‌సభా సభ్యునిగా ఎన్నికైనారు. వీరు గాంధేయవాది గ్రామీణాభివృద్ధికై ఎంతో కృషి చేసినారు.

వీరు 1997, అక్టోబర్ 21వ తేదీన మరణించారు. వీరి వయస్సు 77 సం॥లు.

(9) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీమతి వాజీ రమణారావు మరణం పట్ల

"ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి వాజీ రమణారావుగారి మరణంపట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీమతి వాజీరమణారావుగారు 1957వ సం॥లో భద్రాచలం నియోజకవర్గం నుండి శాసనసభా సభ్యురాలిగా ఎన్నికైనారు. వీరు తమ నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికై ఎంతో పాటుపడ్డారు.

వీరు 1997, అక్టోబరు 8వ తేదీన మరణించారు. వీరి వయస్సు 60 సం॥లు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిముషములపాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషములు మౌనం పాటించింది)

సభాకార్యక్రమం

10.40 ఉ. మిస్టర్ స్పీకర్:- జీరో అవర్.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయ్యవచ్చా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జీరో అవర్ కంటే ముందు అడుగుతున్నాను.

Mr. Speaker:- Where is the deviation? When there is a deviation of the proceedings, you can raise.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు పర్మిషన్ ఇచ్చినట్లుగా భావించబడిన అంశం కనుక రెయిజ్ చేస్తున్నాను. స్పెసిఫిక్ రూల్ ఉంది. ఈ సమస్య శాసనసభ్యుల గౌరవానికి సంబంధించిన అంశం. రూల్ 296 ప్రకారం Treatment of all papers laid

on the Table - and 296 (1) states, the paper or document laid on the Table shall be duly authenticated by the Member presenting it. No. 2 A paper or document laid on the Table shall be considered a public document. It seems that they have obtained permission from you to place on the Table of the House. అధ్యక్షా, నిన్న సాయంత్రం హవుస్ అడ్జర్న్ చేసే ముందు శాసనసభ్యులకు ఒక పేపర్ సర్క్యులేట్ చేయబడింది· It is not very clear. అథంటికేటెడ్ డాక్యుమెంట్ అవునా, కాదా? రాష్ట్ర శాసనసభలో మనం చట్టాలు చేసేవారం· ప్రభుత్వపరంగా ఒక పేపర్ సర్క్యులేట్ కాబడితే ఆ పేపర్ మీద ఎంతో మంది శాసనసభ్యుల యొక్క గౌరవాలు ఆధార పడే అంశం ఉంది· నిన్న చర్చలో కాశిరెడ్డిగారి వంటి తెలుగుదేశం సభ్యులు చాలా బాధగా మాట్లాడారు· నేను కోరేది ఏమంటే మీరు గవర్నమెంట్‌కు డైరెక్షన్ ఇవ్వండి· స్పెసిఫిక్‌గా అథంటికేటెడ్ డాక్యుమెంట్ ఇమీడియెట్‌గా ఇవ్వాలి· నిన్న ఇచ్చిన డాక్యుమెంట్‌కు ప్రభుత్వం సంజాయిషీ ఇవ్వాలి· నిన్న ఇచ్చిన దాని మీద సంతకం పెట్టలేదు· ఆ డాక్యుమెంట్ ఎవరిది? ఆ డాక్యుమెంట్ ఎక్స్‌పెక్ట్ డిపార్ట్‌మెంట్‌దా? సి·ఎం· ఇచ్చారా? సారా కాంట్రాక్టర్ ఇచ్చారా? అథంటికేటెడ్‌గా లేదు కనుక మీరు గవర్నమెంట్‌కు డైరెక్షన్ ఇవ్వండి· స్పెసిఫిక్‌గా అథంటికేటెడ్‌గా డాక్యుమెంట్ ఇమీడియెట్‌గా ఇవ్వాలి· రాష్ట్ర శాసనసభలో జరిగిన వివాదాంశం ఒక పేపర్ సబ్మిట్ చేయడంతో హర్ట్ అయింది· హవుస్‌ను అడ్జర్న్ చేశారు· అది నిన్న జరిగిన చర్చకు జవాబు కాదు· జవాబు కావాలంటే ప్రభుత్వం కొంత మంది గౌరవ సభ్యులను డిఫెండ్ చేయలేకపోయిన పరిస్థితి ..... In that context on that paper only I am submitting to you Sir. It is clear that it is without any authenticity. On that document, I request for your ruling. You direct the Government.

Mr. Speaker:- I will give my ruling.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, రూల్ 296 క్రింద ఇది రిలవెంట్· నిన్న సాయంత్రం ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పాము· ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత నేను కేకలు వేశాను· సంతకం లేదు, అడ్రస్ లేదని, ఇది అథంటికేటెడ్ డాక్యుమెంట్ కాదని అన్నాము· ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా చెప్పాము· This is no document at all. The document that has to be necessary produced as per our desire - as per the circular accepted by the Chief Minister. No. 3124 is no document at all which was given to us. It is no document at all. That is why I request the Hon'ble Speaker to give direction to the Government to give authenticated document and it is already published in the Press.

Mr. Speaker:- You want ruling or my direction? The point is raised about the ruling.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Sri Gade Venkata Reddy:- The direction is also necessary in this regard. The rule is clear that the paper shall be considered public and the paper laid on the Table of the House shall be duly authenticated by the Member. Suppose, it is presented by Nettam Raghuram, Excise Minister - that is different it it is presented by the C.M., in his name, it is different. అందువల్ల నేను మనవిచేసేది ఈ డాక్యుమెంట్ ప్రెజెంట్ చేశారు.

Mr. Speaker:- Yes - I will give my ruling.

Sri Gade Venkata Reddy:- Ruling and also a direction to the Government Sir. My request to the Government is to produce a correct document and authenticated document - an appraised document by tomorrow.

Mr. Speaker:- That is a different matter. You demand separately. That is a different matter.

శ్రీ గాదె వెంకట రెడ్డి:- రూల్ కోట్ చేసిన తరువాత దాని ప్రకారం రూలింగ్ ఇవ్వడం డిఫరెంట్. కానీ డైరెక్షన్ ఇవ్వమని మిమ్మల్ని కోరుతున్నాను. చాలా అమర్యాద కరంగా శాసనసభ్యులను కించపరచే విధంగా ఇచ్చారనే మాట మీ దృష్టికి తెస్తున్నాను. A point of order has been raised. But it is also requested to give direction to the Government to circulate and supply to the members authenticated paper.

Mr. Speaker:- Yes - O.K., The topic is over.

10.50 ఉ. శ్రీ సిపాష్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్షా, తమరు చెప్పినట్లుగా మన రూల్స్‌లో స్పష్టంగా ఉన్నట్లుగానే ఏ డాక్యుమెంట్ అయినా ప్రభుత్వం తరపున శాసనసభలో పెట్టేటప్పుడు తమరి అనుమతితో వారు దానికి సంబంధించిన ఉపోద్ఘాతం దానికి సంబంధించిన సంతకాలు బాధ్యులు తెలిసి పెట్టవలసిన సందర్భం ఎప్పటికే ఉంది. ఆ విధంగా ఇదీ జరగవలసి ఉంది. నిన్నటి సందర్భంలో నేను అర్థం చేసుకున్నంతవరకు ఆ చర్చలలో ఒక పత్రికలో వచ్చిన పేర్లకు సంబంధించిన వివరణ సందర్భంగా చాలా సుధీర్ఘమైన చర్చ జరిగిన తరువాత ఒక అసిస్టెంట్ కమీషనర్ ద్వారా పంపబడిన ఒక సర్క్యూలర్‌లో పేర్లు ఉన్నాయి. అవి నిజమైన పేర్లు. మాకు అందజేయాలని, తెలియ జేయాలని చాలామంది సభ్యులు పట్టుబట్టడం జరిగింది. చివరకు ముఖ్యమంత్రిగారు అప్పటికప్పుడు ఆ సర్క్యులర్ ఎలా ఉంది అలాగే తీసుకువచ్చి మాకు సర్కులేట్ చేసినట్లుగా కనబడుతోంది. సర్క్యూలర్ మొదటి పేజీలో నెంబరు ఉంది. డి.ఎఫ్.ఎ. అని ఉంది.

తరువాత ఆ లిస్ట్‌లో వారు నోటోరియస్ స్మగ్లర్స్ అనే పద్ధతిలో పొఫెజార్‌గా చాలా తర్వపడి తొందరగా ఆఫీసులో ఉన్న కాగితాన్ని యధాతధంగా మాకు సర్‌క్యులేట్ చేసినట్లుగా ఉంది· దీనిని సంపూర్ణంగా, టెక్నికల్‌గా, మనకు అనుకూలంగా ఉండేట్లుగా సబ్మిట్ చేయడం· ప్రింటింగ్ మిస్టేక్‌గా ఉంది దానిని గురించి మాకు ఇబ్బంది లేదు· సర్‌క్యులేషన్‌కు సంబంధించి ఉద్దేశ్యం ఎవరు పంపారు, ఎలా పంపారు, ఎవరి అనుమతితో పంపారు అన్నది అస్పష్టత ఉంది, టెక్నికల్ లాకూన ఉంది దానిని సవరించి ఎవరి బాధ్యతతో సర్‌క్యులేట్ చేశారన్న విషయాన్ని స్పష్టం చేయించాలని కోరుతున్నాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:– సర్ ·····

Mr. Speaker:– No – there is no dispute. He has expressed his opinion. What does not go on record? He has expressed his doubt. He has expressed his opinion. What more you want? You are not supposed to contradict. You have expressed already and he has expressed his opinion. This is not for discussion.

శ్రీ గాదె వెంకట రెడ్డి:– రాజేశ్వరరావుగారు చెప్పిన దానికి నేను డిఫర్ అవుతున్నాను The rule is very clear

Mr. Speaker:– That is a different matter.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– రాజేశ్వరరావుగారు మాట్లాడిన తరువాత నేను మాట్లాడ వలసిన అవసరం ఉంది· రాజేశ్వరరావుగారు ఏదో సర్‌క్యులర్ అటాచ్ చేసి ఇచ్చారంటున్నారు మాకుఇచ్చిన లిస్ట్‌లో అది లేదు·

(అంతరాయం)

Sri.P. Ramaiah:– The rule is clear Sir.

Mr. Speaker:– There is a dispute on a technical point. You have expressed your opinion and he has expressed his opinion.

శ్రీ వి· రామయ్య:– రూల్ ఈజ్ క్లియర్· మేము సభలో సభ్యులం అనేక సందర్భాలలో అనేక సమస్యలపైన ప్రభుత్వంతో వాగ్వివాదాలు చేయడం వాస్తవాలు తెలుసు కోవాలని కోరడం సహజం, అటువంటి సందర్భాలలో కొన్ని డాక్యుమెంట్స్ కాని, ఇతర పత్రాలు కాని టేబిల్ మీద పెట్టమని అడగడం వారు పెట్టడం సహజంగా జరుగుతోంది· నిన్న జరిగిన దానిలో ఒక పెద్ద లోపైన చర్చ జరిగిన సందర్భంలో ఒక లిస్ట్ ప్రభుత్వం తరపున అందజేశారు· ఇప్పుడు ఈ లిస్ట్ సరయినది కాదనే వాదన ఇటువైపు నుంచి ఉంది·

ఆథెంటికేటెడ్ అవునా, కాదా అనే చెప్పవలసిన పరిస్థితి, తమరు రూలింగ్ ఇవ్వవలసిన పరిస్థితి వుంది· అది మాన్యుస్క్రిప్ట్‌లో ఉంది· అందువల్ల సంతకం లేదు· ఆథెంటికేటెడ్ అవునా, కాదా, ఎటువంటి పత్రాలు ఇక్కడ పెడితే ఆథెంటికేటెడ్ అవుతుందో తమరు రూలింగ్ ఇవ్వవలసిన అవసరం ఉంది·

Mr. Speaker:- Is it on the technical point?

Sri Gade Venkata Reddy:- Sir, I want your direction and the document which is circulated to the Members is quite misleading.

Mr. Speaker:- That is a different point Mr. Venkata Reddy garu - I am very sorry. I will clarify please.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఒట్టి పేపర్లు ఇవ్వడం జరిగింది· ఇవ్వాళ ఉదయం ఇచ్చారు·

Mr. Speaker:- I will clarify please. From my side, I will clarify. You cannot prevent everything. How can you prevent?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- క్లారిఫై చేయబోయే ముందు వారికి అవకాశం ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు టెక్నికల్ పాయింట్ లేపారు· దానిపైన వెంకటరెడ్డిగారు చెబుతానంటే నేను పర్మిషన్ ఇచ్చాను· నేను రూలింగ్ ఇస్తాను· This is a point of order on which I have to give my ruling.

(Interruptions)

It is very bad - I am very sorry. What can I do? They are not understanding.

(Interruptions)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మీ రూలింగ్‌ను బట్టి ఆధారపడి ఉంటుంది·

(అంతరాయం)

Mr. Speaker:- No.... I am not allowing on the subject. ఎవరి గొంతు వీకలేదు· మీరు చెప్పేది వినరా? వారు టెక్నికల్ పాయింట్ రెయిజ్ చేశారు·

సిన్న పెట్టిన పేపర్ అథెంటికేటెడ్ అవునా, కాదా రూలింగ్ ఇవ్వమన్నారు· దానిమీద మీరు మాట్లాడతానంటే మీరు సబ్మిస్సియోట్ చేయడానికి పర్మిషన్ ఇచ్చాను· దానిమీద నడుస్తున్నది· అంతే· Beyond that you cannot. You may have different ideas with regard to the documents placed on the Table of the House. The point here is - whether the paper placed by the Chief Minister is authenticated document or not. I understand your point. You please don't repeat.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్,నేను చెప్పేది ఒక మాట వినండి·

మిస్టర్ స్పీకర్:- మీరు చెప్పారు కదండీ· I understand your point.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్ మీరు చెప్పిన దానికి కట్టుబడి ఉండేవాడిని· ఇప్పుడు కూడా మీకు వ్యతిరేకంగా పోవాలని కాదు· మీరు ఇచ్చే రూలింగ్‌కు వ్యతిరేకంగా పోవాలని కాదు·

Mr. Speaker:- You don't repeat. My point is don't go into the subject.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- పాయింటాఫ్ ఆర్డర్ వారు రెయిజ్ చేశారు· యు ఆర్ రైట్· మీకు ప్లెండింగ్ ఇస్తాను, రూలింగ్ ఇస్తాను అంటే I request you to give direction. అది అయిపోయింది· రాజేశ్వరరావుగారు ట్విస్ట్ ఎట్లా ఉందీ అంటే దానికి సంబంధించినంతవరకు····

మిస్టర్ స్పీకర్:- ఆయన ఒపీనియన్ ఆయన చెప్పారు·

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- లెట్ మీ కంప్లీట్ ఇట్·

శ్రీ వి· రామయ్య:- వారి అభిప్రాయం వారు చెప్పకూడదా?

*శ్రీ గాదె వెంకటరెడ్డి:- నో సర్· నన్ను చెప్పనివ్వండి· కంప్లీట్ చేయనివ్వండి· నేను ఏమి అన్నాను - సర్ నిన్న ఇచ్చిన డాక్యుమెంట్ ఏదయితే ఉన్నదో మేము అడిగిన డాక్యుమెంట్ 3124 మెమో ఇచ్చారు· మెమోకి అటాచ్ అయిన లిస్ట్ ఇవ్వమని అడిగాము· మెమో లేకుండా ఆరోజు లిస్ట్ కాని ఏమీ లేకుండా ఈ లిస్ట్ ఇచ్చారు·

*An asterisk before the name indicates the confirmation by the Member.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– నిన్న ఇచ్చింది కూడా అథెంటికేటెడ్ కాదు·

*శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఈ డాక్యుమెంట్ అథెంటికేటెడ్ అవునా, కాదా అని తమరు రూలింగ్ ఇస్తామన్నారు· దాని విషయంలోకి పోవడం లేదు· కాని కొత్తగా ఈరోజు ఏమి బంటే ఈ డాక్యుమెంట్ నిన్న ఇచ్చి ముఖ్యమంత్రిగారు సర్కులేట్ చేసి ఈనాడు ఇచ్చిన డాక్యుమెంట్ రిబిన్ పేపర్లో ఉంది· వ్రాతమూలకంగా ఇచ్చిన దాని మీద 30·8·96 లో···

Mr. Speaker:- That also I will clarify.

*శ్రీ గాదె వెంకటరెడ్డి:– నిన్న సర్కులర్ ఇచ్చారంటున్నారు···· మ్నెక్ ఇవ్వండి సర్·

Mr. Speaker:- I will also clarify if you go into that... వెంకటరెడ్డిగారూ నేను చెప్పినా వినడం లేదు· మీరు చెప్పిన రెండవ పాయింట్ కూడా నేను క్లారిఫై చేస్తాను·

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– వారు చెప్పే దానిని రికార్డులలోకి పోనివ్వండి సర్·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఆయన రెండు, మూడుసార్లు చెప్పారు· If you don't follow the procedure, how can I manage?

*శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఈ డాక్యుమెంట్ కూడా వ్రాతపూర్వకంగా కొట్టివేతలతో, హ్యాండ్ రైటింగ్‌లో ఉంది· జిరాక్స్ కాపీ ఇచ్చారు· అది కూడా నిన్న మాకు ఇవ్వలేదు·

(అంతరాయం)

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– సర్· ఇప్పుడేమీ లేదు· సత్యం చెప్పడం కష్టంగా ఉంది· దానిని రక్షించుకోవడం బాధాకరంగా ఉంది· కాని సత్యం సత్యంగానే మిగులుతుంది· నిన్న త్వరత్వరగా టైప్డ్ కాగితాలు ఇచ్చారు· అప్పటికప్పుడు మా వితల్‌రెడ్డిగారు దీనికి సంబంధించి ఇలా ఉంది అన్నారు· అప్పటికప్పుడు సి·ఎం·గారి దగ్గరనుంచి ఐదు అటాచ్డ్ కాగితాలు సర్కులేట్ చేయబడ్డాయి· అది ఎంతమందికి ఇచ్చారు, ఎవరికిచ్చారన్నది నాకు తెలియదు·

---

*An asterisk before the name indicates the confirmation by the Member.

Mr. Speaker:- O.K., that is your opinion. That is your opinion - I am not disputing.

11·00 ఉ· | శ్రీ సిపెచ్· రాజేశ్వరరావు:- అధ్యక్షా, మాకు కూడా ఇవ్వలేదు· ఆ ఫైలులో నుండి కాగితం లాగి మనకు సర్క్యులేట్ చేయవలసిన సందర్భాన్ని దృష్టిలో వుంచుకుంటే, సభా నిర్వహణకు, నిబంధనకు సంబంధించిన తీర్మానాన్ని పొరపాటు అని చెప్పడానికి నేను తయారుగా లేను· నా అభిప్రాయం ఏమిటంటే, ఏ కాగితమ్మీనా, ఏ సందర్భంలో యివ్వవలసి వచ్చినా సమయం తీసుకొని దాన్ని సంపూర్ణంగా, ఫినిష్డ్ డాక్యుమెంట్‌గా శాసనసభలో సభ్యులముందు పెట్టే రీతిలో తీర్చిదిద్ది పెట్టే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది· కానీ అలా జరగలేదు· త్వరత్వరగా సర్క్యులర్‌గా పంపించారు· అలా ఇచ్చినందుకు కృతజ్ఞతలు చెబుతున్నాను· ఆ మాత్రం అయినా చేశారు· సభాపతిగారు ఆధ్వర్యంలో తమరు సంతకం చేసి ఫినిష్డ్ డాక్యుమెంట్‌గా ఇవ్వాలి· కానీ కొందరు సంతకాలు త్వరత్వరగా చేశారు· వివరించడానికి అవసరమైన ఉపోద్ఘాతం పెట్టి, తమరి ఆధ్వర్యంలో తమరి సంతకంతో యిస్తే సభాసాంప్రదాయంగా వుంటుంది· దీని విషయంలో అందరికీ డౌట్ రావచ్చు· ఇది అసంపూర్ణం కావచ్చు· ఇంతకుమించి నాలుగురెట్లు స్మగ్లర్స్ వున్నారని నేను చెప్పగలను· దీన్ని డిస్‌ప్యూట్ చేసే అధికారం మాకు వుంది· వ్యతిరేకించే అధికారం, ఛాలెంజ్ చేసే అధికారం సభ్యులకు వుంది· కాకపోతే సమాచారం ఇచ్చిన పద్ధతికి సంబంధించిన వివరణ అడిగారు· తమరిని దయతో సంస్కరించండని కోరుతున్నాను·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, మా మ్మెకు పని చేయడం లేదు·

మిస్టర్ స్పీకర్:- ఇది ఎం·ఐ·ఎం·, ఎన్·టి·ఆర్· టి·డి·ఎల్·పి·, యిద్దరికీ సంబంధించిన మ్మెకు· మీ మ్మెకు కాదు, అసెంబ్లీది·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, నిన్న నాలుగు గంటల పాటు భోజనాలు కూడా మానుకొని దీని మీద చర్చ చేయడం జరిగింది· దీని విషయంలో ప్రతిపక్షాల వారు కూడా కరెక్ట్ నివేదిక కావాలని కోరడం జరిగింది· సర్క్యులర్ నెం· 3124/97 ప్రకారం రిపోర్టును సబ్‌మిట్ చేయవలసిందిగా సభను అడగడం జరిగింది· ప్రభుత్వం హడావిడిగా అప్పటికప్పుడు తయారుచేసిన పేర్లతో, అసలు సర్క్యులర్‌ను దాటవేసి సమాచారం యివ్వడం జరిగింది· ఇంకొక నాలుగు రిపోర్టులు కూడా అడిగాము· అబ్కారీ కమీషనర్ పంపించిన రిపోర్టు, జన్నత్ హుస్సేన్, దినేష్‌రెడ్డి, మహంతా, ఛటర్జీ, వీరందరూ యిచ్చిన రిపోర్టులు గురించి స్పష్టంగా చెప్పాలి· ముఖ్యమంత్రిగారి నుండి స్పష్టమైన హామీ రాలేదు· అనేక లోపాలు వున్నాయి· భరతసింహారెడ్డిగారు ఒప్పుకున్నారు· అందువల్ల దీపక్ అనే పేరును మార్చి చేసి ఆయన పేరును చేర్చి వ్రాయడం జరిగింది·

Mr. Speaker:- This is not a discussion.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, సభను మోసం చేశారని చెబుతున్నాను· చిత్తూరు డిస్ట్రిక్ట్‌లో ఒక షేరు వచ్చింది· గుంటూరు, అనంతపూర్····

మిస్టర్ స్పీకర్:– లక్ష్మీపార్వతిగారూ, వినండి· రిపోర్టు మీద ఎనాలిసిస్ కాదు కావలసింది· పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీద మాట్లాడండి·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– హిందూపూర్ చిత్తూరు జిల్లాలో వుందా సర్?

మిస్టర్ స్పీకర్:– డాక్యుమెంట్ ఆథెంటికేటెడ్ అవునా, కాదా అన్నదే పాయింట్· మీ అభిప్రాయం చెప్పండి· హౌస్ టైమ్‌ను వృధా చేయవద్దు·

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– తమరు రూలింగ్ ఇవ్వండి·

Mr. Speaker:- Don't waste the time of the House. Let us go to the discussion on drought. It is very important issue.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– హిందూపూర్ చిత్తూరు జిల్లాలోలేదు·

Mr. Speaker:- This is not a debate. I don't agree this type of thing.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– అధ్యక్షా, రీజనబుల్‌గా యివ్వలేదు· దీని మీద సంతకం లేదు·

(మైక్ తీసివేయడం జరిగింది)

అధ్యక్షా, మైకు ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్:– నేను చెప్పేది వినకుండా మాట్లాడితే ఎలా? We have to discuss drought today. Everybody is very anxious to discuss the drought situation. I will give my ruling by the end of this day.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I request you to ask the Hon. Lady Member to resume her seat.

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– ముఖ్యమంత్రిగారు లేరు కనుక విడిచిపెడుతున్నాము· ఇది విడిచిపెట్టే యిస్యూ కాదు· రిపోర్టు ఎవరు పంపించారన్నది స్పష్టమైన హోమే కావాలి·

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, first I would like to read out the rule. Ruel 296 says:

"A paper or document laid on the Table shall be duly authenticated by the Member presenting it.

A paper or document laid on the Tabnle shall be considered public."

This is the rule position and we have to abide by it. There are no two things about it. I have been a Member for close to twenty years, a very small period of my life. In may experience, there are two types of documents that are coming to this august House. The first one is a notice given by any Member....

Sri Ch. Vidyasagar Rao:- Sir, I would like to know whether the Hon'ble Minister would like to go by his experience or the Rules.

Sri P. Ashok Gajapathi Raju:- Has he got any trouble? Now, I am coming to the conventions. If he has got any trouble with that, let him tell us.

There are two ways in which the documents are coming to the august House. Firstly, through a notice given by the Government or any Member including a Minister in Government. the other is the documents being placed or files being peruse. All these things have been done. Yesterday, a newspaper brought out a report on a particular document, which was demanded by the Hon'ble Members in an unadulterated form. The Hon'ble Chief Minister has sent the document to you. It is well within the Rules. It is well within the conventions of the august House. That document has neither sought to conceal anything or reveal anything. It is a document that is in existence and it has come to you. The Government has no intention of hiding anything or shielding anybody. It has been circulated to the Hon'ble Members. This is a fact. It is

a document at the level of the Commissioner for the guidance of some local officers in the district and since you have demanded, it has come to you. That's all. That is a fact. There is no other paper than this. You may do what you think is right. As far as the point of order is concerned, you may throw it out.

Sri Ch. Vidyasagar Rao:- What is throwing out, Sir? How can the Minister for Legislative Affiars say: 'You can throw it out"? The Hon'ble Speaker has already expressed that he is going to give his ruling.

Mr. Speaker:- Yes, I will give my ruling.

Sri P. Ashok Gajapathi Raju:- I have not dictated to the Hon'ble Speaker. What is this? It can be thrown out.

11·10 ఉ· | శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, అశోక్‌గజపతిరాజుగారి భాషా ప్రావీణ్యత గురించి మీద్వారా కాంప్లిమెంట్ ఛేయాలో ఛేక అవమానంతో తల దించుకోవాలో అర్థం కావడం లేదు· మీరు సాయంత్రం లోపల రూలింగ్ ఇస్తామని ఒకవైపు చెపుతుంటే····

(అంతరాయం)

That would have been a different thing. మీ ముందు సర్క్యులేట్ చేసిన డాక్యుమెంట్ యొక్క ఆథెన్‌టిసిటీ గురించి అడుగుతున్నాం· ఇవ్వాళ ఇచ్చిన పేపర్ మీద గాని, ఈ రోజు ఇచ్చిన పేపర్ మీద గాని ఎక్స్‌ప్లనేషన్ కమీషనర్ సంతకం కాని, మినిస్టర్ సంతకం కాని, ఛీఫ్ మినిస్టర్ సంతకం కాని లేదు· నిన్న ముఖ్యమంత్రిగారు నిన్నటి "వార్త" పత్రికలో వచ్చిన పేరు అన్నీ చదివి వినిపించడం జరిగింది· వాళ్ల పేరు ఉండటం వల్ల ప్రతి సభ్యుడు సమాధానం చెప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడింది· కొంతమంది బాధతో చెప్పుకున్నారు· ఇంకొంత మంది తమకు నిజంగా అక్రమ మద్యం వ్యాపారంతో సంబంధం లేదని చెప్పుకోవడం జరిగింది· అదే విధంగా ఇద్దరి ముగ్గురి పేరు తప్పుగా వచ్చినట్లు అర్థం అవుతున్నది· ఏదైన, నిన్న మంత్రిగారు డిఫండ్ చేసుకొన్నారు· వార్త పత్రికలో ఇచ్చిన సర్క్యులర్ నంబర్ సరి కాదు అని చెప్పడం జరిగింది· The Government has failed to protect their own legislators. They have failed to condemn. ఇప్పుడు ఇచ్చిన డాక్యుమెంట్ యొక్క ఆథెన్‌టిసిటీ గురించి మేము తెలుసుకోవాలి· ఈ సమస్య ఇప్పుడు వచ్చింది కాబట్టి, ఈ రెండు డాక్యుమెంట్లు కాకుండా, కొత్త డాక్యుమెంట్ పెట్టండి· అసలు ఎవరు బాధ్యులో తెలుసుకోవాలంటే డాక్యుమెంట్ పెట్టండి· సరైన రీతిలో పెట్టండి· అధ్యక్షా, అశోక్‌గజపతిరాజుగారు క్షమార్పణ చెప్పవలసిన అవసరం ఉంది····

Mr. Speaker:- He has expressed his views.

Sri Ch. Vidyasagar Rao:- Without clarifying anything. He has failed to protect his own legislators. He has just requested the Hon'ble Speaker to throw it out. What is this?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, every Member has a right to appeal to the Chair. I think that right is available to the Minister for Legislative Affairs also. From time to time it has been available. Whether Mr. Vidyasagar Rao likes it or not, it is part of the democratic practice. I can't stop Mr. Vidyasagar Rao from raising a point of order. He has raised a point of order. He can't stop me from expressing my views for your consideration. If things deserve to be thrown out, I will request the Hon'ble Speaker to throw out. If they think that I have used unparliamentary language, please point it out to the Hon'ble Speaker. I will abide by the judgement.

Sri Ch. Rajeshwar Rao:- It is not unparliamentary, but it is most unbecoming for the Minister for Legislative Affairs to request tne Hon'ble Speaker to throw out a motion of Adjournment moved by an Hon'ble Member. You may be angry, but may kindly be sobre in requesting the Hon'ble Speaker not to allow such a motion. That would be in the fitness of things.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, my submission is, I am not angry on anybody. I know fully well that the Members, knowing the Rules and conventions, have raised the point of order. It is wrong to think any Member, much less Mr. Vidyasagar Rao, does not know anything. He knows much more in a lot of fields than I know. When a thing deserves to be thrown out, I request the Hon'ble Speaker to throw it out. I have no intention of slighting anybody. If I am unparliamentary in any form, I apologize to this augst House, but I don't think that it is unparliamentary at all. Neither I think it is derogatory to any Member. If they think that it is used in a derogatory sense, I apologize and say that it is not my intention.

Mr. Speaker:- I request all the Members. Let us discuss on drought.

Sri K. Bapi Raju:- Though I am not as learned as the Minister for Legislative Affairs Sri Ashok Gajapathi Raju, I also happened to a Minister for Legislative Affairs. అధ్యక్ష, దయ ఉంచి, పెద్దలు అన్నట్లుగా ఆయన కొద్దిగా కోపంగా ఉన్నాడు· ఏదైన స్పీకర్‌గారి డిస్‌క్రిషన్‌కు వదిలివేస్తే పోతుంది·

Mr. Speaker:- Discretion is already there with the Speaker. I reserved my ruling. I will give my ruling by the end of this day.

Sri K. Bapi Raju:- It is unwarranted. I request the Hon'ble Minister to be more cooperative.

శ్రీ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి (నందికొట్కూర్):- అధ్యక్ష, నిన్న ముఖ్యమంత్రిగారు ఇది ఆథెన్‌టికేటెడ్ డాక్యుమెంట్ అంటూ ఒకటి టేబుల్ మీద పెట్టారు· అది ఆథెన్‌టికేటెడా, కాదా అనేది దానిమీద చాలా మందికి డౌట్స్ వస్తున్నాయి· ముఖ్యంగా కర్నూలు జీల్లా నుండి 13 మందిని చూపించారు· దీంట్లో····

మిస్టర్ స్పీకర్:- నో···· ప్లీజ్····

శ్రీ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి:- ఈ 13 మంది దాంట్లో కొన్ని పేర్లు చేర్చారు· ఈ పేర్లు ఎప్పుడు యాడ్ అయింది నాకు ఇన్‌ఫర్మేషన్ కావాలి····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అవన్నీ పెన్‌తో వ్రాశారు····

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్···· నో డిస్కషన్····

శ్రీ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి:- అన్నీ టైప్ చేసి ఉన్నాయి· ఇందులో రెండు డౌట్స్ వున్నాయి····

Mr. Speaker:- The present point is different.

శ్రీ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి:- ఏ బేస్ తీసుకొని ఇది తయారుచేశారు? మా మీద ఏమైనా కేసులు నమోదు అయ్యాయా? ఎక్కడ కేసులు నమోదు చేశారో చెప్పండి·

Mr. Speaker:- That is not the current topic. Please resume your seat.

శ్రీ డి·కె· భరతసింహారెడ్డి (గద్వాల్):- సార్···· వన్ సబ్మిషన్···· పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీదే అడుగుతున్నాను·

Mr. Speaker:- This is not for disputing. After my ruling you can raise anything.

ప్రకటన

మెదక్ జిల్లా తూప్రాన్‌వద్ద జరిగిన మందుపాతర ప్రేలుడు సంఘటనపై

శ్రీ ఎ· మాధవరెడ్డి:- 'శివంపెట' మండలంలో, 'పిల్లుట్ల' గ్రామంలో మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి యింటిని 16వ తేదీ రాత్రి పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సల్స్‌లు మందు సామగ్రితో పేల్చివేసినట్లు తూప్రాన్ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారము అందినది· ఆ కేసును దర్యాప్తు చేయుటకుగాను తూప్రాన్ డి·ఎస్·పి· బాలసుబ్రమణ్యం, ఇన్‌స్పెక్టరు వెంకట స్వామి మరియు 13 మంది పోలీసు సిబ్బందితో 'శివంపేట' నుండి కాలినడకన 17వ తేది ఉదయం 'పిల్లుట్ల'కు బయలుదేరారు· ముందుగా ఒక స్కౌట్ పార్టీ 5 మంది కానిస్టేబుల్స్‌తో మరియు వారి వెనుక డి·ఎస్·పి·, ఇన్‌స్పెక్టరు మరియు మరికొంత మంది కానిస్టేబుల్స్‌తో వెళ్ళుచుండగా ఒక కొండ గుట్ట దగ్గరకు చేరుకోగానే పెద్ద ప్రేలుడు సంభవించడంతో డి·ఎస్·పి· మరియు ఇన్‌స్పెక్టరుతో సహా ఒక హెడ్ కానిస్టేబుల్ 3 గురు కానిస్టేబుల్స్ మరియు ఒక పౌరుడు అక్కడికక్కడే మృతిచెందారు· మరియు ఏడుగురు గాయపడ్డారు·

(అ) మృతిచెందిన వారి పేర్లు:

1· శ్రీ బాలసుబ్రమణ్యం, డి·ఎస్·పి·, తూప్రాన్·
2· శ్రీ వేంకటస్వామి, సి·ఐ·, తూప్రాన్·
3· శ్రీ పెంటయ్య, ఎస్·బి· – హెచ్·సి·
4· శ్రీ సుజాత్ అలీ, పి·సి·
5· శ్రీ లక్ష్మణ్ నాయక్, పి·సి·
6· శ్రీ శ్రీనివాసులు, పి·సి·
7· శ్రీ ఎం· నరసింహారెడ్డి, పౌరుడు·

(ఆ) గాయపడిన వారి పేర్లు:

1· శ్రీ పరవయ్య, ఎ·ఆర్· – ఆర్·ఎస్·ఐ·
2· శ్రీ అహమ్మద్ బేగ్, ఎ·ఆర్· – హెచ్·సి·
3· శ్రీ నరసింహులు, ఎ·ఆర్· – పి·సి·
4· శ్రీ జమీరుద్దీన్, ఎ·ఆర్· – పి·సి·
5· శ్రీ పూర్ణనాయక్, పి·సి·

6. శ్రీ అమృతరావు, పి.సి.
7. శ్రీ పద్మయ్య, పౌరుడు.

పేలుడు జరిగిన వెంటనే గుట్టమీదనుండి నక్సల్స్‌మీద కాల్పులు జరుపగా అడ్వాన్సు పార్టీలోయున్న 5 గురు కానిస్టేబుల్స్ అప్రమత్తతతో పొజిషన్ తీసుకొని నక్సల్స్‌మీద సుమారు 40 నిముషాలు ఎదురుకాల్పులు జరిపారు. ఫలితంగా నక్సల్స్ గుట్టమీద నుండి క్రిందకు వచ్చి ఆయుధాలను దోమకొనే ప్రయత్నాన్ని విరమించుకొని పారిపోయారు. ఈ కాల్పులలో ఆలీష్ గ్యాస్ రంగు దుస్తులు ధరించిన ఒక నక్సల్స్ మరణించారు.

గాయపడిన వారిని వెంటనే ఉపచారముకొరకు హాస్పటలుకు తరలించడం జరిగింది. ఈ వార్త అందిన వెంటనే నేను, డి.జి.పి. గారు మరియు ఇద్దరు ఐ.జి.పి.లతో కలిసి నర్సాపూర్ వెళ్ళి మృతులకు శ్రద్ధాంజలి ఘటించి, మృతదేహాలను ఉస్మానియా హాస్పటలుకు తరలించడం జరిగింది. గౌరవనీయుల్నెన శాసనసభ్యులు శ్రీ విఠల్‌రెడ్డిగారు కూడా నర్సాపూర్ హాస్పటలుకు రావడం జరిగింది. గాయపడిన వారిని ఉత్తమ చికిత్సకొరకు హైదరాబాదులోని 'నిమ్స్'కు తరలించడం జరిగింది. నిమ్స్‌కు వెళ్ళి గాయపడినవారిని కూడా పరామర్శించాము. వారందరు కోలుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా నిన్న ఉదయమే హాస్పటలుకు వెళ్ళి గాయపడిన వారిని పరామర్శించి, మెరుగ్గైన వైద్య సౌకర్యములు అందజేయవలసిందిగా ఆదేశించడం జరిగింది.

వీరోచితంగా పోరాడి ఎక్కువ ప్రాణనష్టం కలుగకుండా మరియు ఆయుధాలను కాపాడిన 5గురు కానిస్టేబుల్స్‌కు వెంటనే పదోన్నతి కల్పించవలసినదిగా ప్రభుత్వం ఆదేశించింది. విధినిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసువారికి ప్రభుత్వం తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారి కుటుంబాలను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని సభకు హామీ యిస్తున్నాను. ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన సంఘవిద్రోహులమీద గట్టి చర్య తీసుకుంటామని సభాముఖముగా మనవిచేయుచున్నాను.

11.20 ఉ.

అతి క్లిష్టపరిస్థితులలో పనిచేయుచున్న పోలీసు సిబ్బందికి ప్రభుత్వము ఎల్లవేలలా అండగా వుంటుందని నేను హామీ ఇస్తున్నాను. రోజురోజు సంఘటనలను చూస్తే గత 3 సంవత్సరాలనుంచి ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేయడం, అమాయకులను, వివిధ పార్టీల నాయకులను, కార్యకర్తలను, పోలీసు సిబ్బందిని ఈనాటివరకూ సుమారు 180 మందిని చంపడం జరిగింది. అందులో 50 మంది పోలీసులకు సంబంధించిన వారు, 130 మంది సివిలియన్సు, వివిధ పార్టీలవారు, అమాయకులు వున్నారు. ఆస్తుల ధ్వంసం గురించి చూస్తే 1995లో రూ. 3 కోట్ల 78 లక్షలుగా కాగా, 1996లో 44. కోట్ల 24 లక్షలు ధ్వంసం చేశారు. 1997లో రూ. 16 కోట్ల 95 లక్షలు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేయడం జరిగింది. నక్సల్స్‌ను

ఎప్పటికప్పుడు చేస్తున్న తప్పుడు విధానాలను రాజకీయ పక్షాలు ఖండిస్తూ వున్న సందర్భాలలో కూడా వారు వివిధ పార్టీల నాయకులను, కార్యకర్తలను చంపడం జరుగుతోంది· ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయపార్టీల నాయకులకూ తెలుసు· ఆందోళన పరిస్థితులూ తెలుసు· ఈ విషయంలో గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను· నక్సల్మైట్స్ చేస్తున్న ఈ దురాగతాలను, హింసను ప్రతి ఒక్కరూ ఖండించాలి· శాసనసభలో దీనిని గురించి చర్చిస్తే కూడా బాగుంటుందని నేను మనవిచేస్తున్నాను·

(అధ్యక్షస్థానంలో మిస్టర్ డెప్యూటీ స్పీకర్ వున్నారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 304 తీసుకుందాం· నరేంద్రకుమార్‌గారూ····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సార్· నిన్న రెండు వాయిదా తీర్మానాలు మూవ్ చేశాము· లిక్కరు గురించి, ఈ తూప్రాన్ సంఘటన గురించి· దీనిమీద మినిస్టరుగారి క్లారిఫికేషన్ కావాలి· రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, రాష్ట్రంలో పోలీసులు ఎన్ని త్యాగాలు చేస్తున్నారో, ఎంతమంది చనిపోయారో, ఎన్ని ఎకె 47 వంటి ఆయుధాలు ఎన్ని వున్నాయో···· ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మన పోలీసులు సఫర్ అవుతున్నారు· మంత్రిగారు వారిలో నమ్మకం కలిగించాల్సిన అవసరం వుంది· స్టేట్‌మెంట్, సంతాపం కాదు· పోలీసులను ఏ విధంగా బలోపేతం చేస్తున్నారో, వారి కుటుంబాలను ఏ విధంగా ఆదుకుంటున్నారో చెప్పాలి· శాసనసభలో యింతకన్న ప్రాధాన్యత దేనికుంటుంది?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, వివరాలు అన్నీ చెప్పాను· 1996లో 185 మంది చనిపోయారు· అందులో 47 మంది పోలీసులు గాని, వారి అధికారులు గాని, సిబ్బంది గాని వున్నారు· 1997లో 180 మంది చనిపోయారు· అందులో 50 మంది పోలీసు సిబ్బంది గాని, అధికారులు గాని వున్నారు· విద్యాసాగరరావుగారికి కూడా తెలుసు వారు కరీంనగరు జిల్లా వారు కాబట్టి, దీనిని గురించి సమగ్రంగా చర్చించాల్సిన అవసరం వుంది·

నక్సల్మైట్ల చేత చంపబడిన పోలీసు అధికారుల కుటుంబాలకు లక్షా యాభైవేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా యివ్వడం జరుగుతోంది· పి·సి· నుంచి ఎస్·ఐ· వరకూ ఒక లక్ష, ఎస్·ఐ· నుంచి సి·ఐ· వరకూ 2 లక్షలు, తర్వాత డి·ఎస్·పి· వరకూ 3 లక్షలు, అడిషనల్ ఎస్·పి· నుంచి ఎస్·పి· వరకూ రూ· 4 లక్షలు, ఎస్·పి· కంటే పైవారికి రూ· 5 లక్షలు యివ్వడం జరుగుతున్నది· పైగా ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం యివ్వడం జరుగుతున్నది· చిన్నపిల్లలకు రెసిడెన్షియల్ ఎడ్యుకేషను యివ్వడం జరుగుతోంది· చనిపోయిన వారి శాలరీ – రిట్మెర్‌మెంట్ వరకూ యివ్వడం జరుగుతోంది· వాస్తవానికి ప్రాపర్టీ డామేజీ కూడా జరుగుతోంది· 75 శాతం డ్యామేజ్ వల్ల నష్టపోయిన వారికి యివ్వడం జరుగుతోంది· సివిలియన్సుకు లక్ష 50 వేలు ఎక్స్‌గ్రేషియా యిస్తున్నారు· ,కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా యివ్వడం జరుగుతున్నది·

శ్రీ డి. నరేంద్రకుమార్:- అధ్యక్షా....

(గౌరవ సభ్యులు శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, శ్రీ కె. బాపిరాజు, శ్రీ గాదె వెంకట రెడ్డి, శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి, శ్రీ పి. రామయ్య లేచి జీరో అవర్ అనుమతించాలని కోరారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు, కూర్చోండి. ప్లీజ్.

సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. Rules relating to maintenance of A.P. Bhavan, New Delhi:

"A copy of the Notification issued through G.O.Rt.No. 6025, G.A. (GH-I) Dept., dt. 3.12.1996 declaring the services relating to maintenance of A.P. Bhavan, New Delhi as essential service, as required under Sectionm 2(2) of the Andhra Pradesh Essential Services Maintenance Act, 1971."

2. Annual Financial Statement of A.P.S.E.B. for 1995-96 & 1996-97:

"Copies of the Annual Financial Statement of Andhra Pradesh State Electricity Board for the years 1995-96 and 1996-97 and Supplementary Financial Statement for the years 1994-95 and 1995-96 as required under Section 61(3) of Electricity (Supply) Act, 1948."

3. Annual Report of A.P. Technology Services for 1995-96:

"A copy of the Annual Report of A.P. Technology Services Limited for the year 1995-96 as required under Section 619(A) (36) of the Companies Act, 1956."

ప్రభుత్వ బిల్లు

1997, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు

Dr. K. Siva Prasada Rao:- Sir, I beg to move:

"That leave be granted to withdraw the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Bill 1997."

Mr. Deputy Speaker:- Motion moved. The question is:

"That leave be granted to withdraw the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Bill, 1997."

(Pause)

The motion was adopted and the Bill was withdrawn.

శ్రీ కె· బాపిరాజు:- అధ్యక్షా, ఆ బిల్లు ఏమిటో దాని వివరాలు చెప్పమనండి·

డాక్టర్ కె· శివప్రసాదరావు:- చర్చకు అనుమతిస్తే చర్చ చేద్దామండి·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, దీనికి ఒక ప్రొసీజర్ వుంది· ప్రొసీజరును డివియేట్ చేస్తారా? మేరు మాట్లాడండి అంటే ఏమిటి? వాటీజ్ దిస్?

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- జీరో అవర్ కాకుండా 304 ఎట్లా యిస్తారు?

శ్రీ గాదె వెంకటరెడ్డి:- స్పీకర్‌గారు జీరో అవర్ అనుమతించాక విద్యాసాగరరావుగారు మాట్లాడేరు· అది తీసేసి, యిప్పుడు 304 అంటారేమిటి? తర్వాత మంత్రిగారికి అవకాశం ఇచ్చారు· దీనికి ఒక ప్రొసీజరు, పద్ధతి ఉందా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూల్సు మీకూ తెలుసు, నేను చెప్పనక్కరలేదు· బిల్లు విత్‌డ్రా కానివ్వండి· ఒక్క నిముషం పడుతుంది దానికి·

శ్రీ సివాజీ· విద్యాసాగరరావు:- సార్, మీకు అధికారం వుంది· మీరు డైరెక్షను యివ్వవచ్చును· విత్‌డ్రా చేసుకేనే బిల్లు అసలు ఏమిటి?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్లారిఫికేషన్ కావాలంటే యిప్పిస్తాను·

11·30 ఉ· శ్రీ సివాజీ· విద్యాసాగరరావు:- స్పీకర్ సార్, జీరో అవర్‌కు వెళ్లేముందు తమరు మంత్రిగారిని ఉద్దేశించి బిల్ విత్‌డ్రా చేసుకోమని అన్నారు· మంత్రిగారు బిల్ విత్‌డ్రా చేసుకోడానికి సిద్ధంగా వున్నారు· అసలు బిల్ ఎందుకు ప్రవేశపెట్టారు? ఎందుకు విత్‌డ్రా చేసుకొంటున్నారు అనేది కనీసం చెప్పాలి కదా? ఇది ఎజెండాలో లేదు సార్· విత్‌డ్రా చేసుకొంటామని మాత్రం ఎజెండాలో లేదు· ఇది పేపర్స్ టు బి లెయిడ్ ఆన్ ది టేబుల్' తరువాత ఉంది సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను లెయిడ్ అని చెప్పానండీ·

శ్రీ సివాజీ· విద్యాసాగరరావు:- రీజన్స్ చెప్పమనండి· ఆ తరువాత విత్ డ్రా చేసుకోమనండి·

Dr. Kodela Siva Prasada Rao:- I sought permission to withdraw the Bill. In the discussion I will mention the reasons.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ బిల్ విత్‌డ్రా అయిపోయిందండీ.

శ్రీ పి. రామయ్య:- అందులో ఏముందో చెప్పాలి కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పంచాయతీ రాజ్ బిల్. ప్లీజ్ కోర్యాండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఆ వివరాలు చెబితే మేము రియాక్ట్ కావడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది పంచాయతీ రాజ్ బిల్లు. నేను క్లారిఫికేషన్ ఇప్పిస్తాను.

సభా కార్యక్రమము

మెదక్ జిల్లా తూప్రాన్‌వద్ద జరిగిన మందుపాతర పేలుడు సంఘటనపై

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, శివ్వంపేటలో జరిగిన కాల్పులలో డి.ఎస్.పి.గారు, సి.ఐ.గారు, కానిస్టేబుల్‌గారు చనిపోయారు. దీనిపై మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇంతకుమునుపు కామారెడ్డి ప్రాంతంలో బాగారెడ్డిగారు, షబ్బీర్‌గారు కారులో వెళుతుంటే ఫైరింగ్ అయి ఒక కాంగ్రెస్ కార్యకర్త చనిపోయారు. మా కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని పార్టీలను పిలిచి మాట్లాడాము. రాజకీయ నాయకులు మా టార్గెట్ అని వారు చెబుతున్నందున ప్రభుత్వం వెంపునుండి రియాక్షన్ రావాలి. మేము సి.పి.ఐ., సి.పి.ఎం., కాంగ్రెస్, టి.డి.పి., ఎం.ఐ.ఎం., ఎం.ఐ.ఎం. (టి) (ఎన్.టి.ఆర్.) టి.డి.పి. పార్టీలతో మీటింగ్ ఏర్పాటుచేశాము. తెలుగుదేశం పార్టీవారు కూడా ఆ సమావేశానికి హాజరయ్యారు. ఆ సమావేశంలో అందరం కూడా నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలవాలని అపీల్ చేయడం జరిగింది. వారు చేస్తున్న కార్యక్రమాల వలన రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఇబ్బంది కలుగుతోంది, ఇతర సమస్యలు కూడా వస్తున్నాయని చెప్పడం జరిగింది. దానిపై ప్రభుత్వం తరఫున ఎటువంటి చర్యలు తీసుకొన్నారో మాకు తెలియదు. మమ్మల్ను పిలిచి మీరు మాట్లాడలేదు. కొన్ని కొన్ని చోట్ల పోలీసు స్టేషన్లు కూడా ఎత్తి వేయడం జరిగింది. ఈ సంఘటనలో చనిపోయిన పోలీసు అధికారుల, కానిస్టేబుళ్ల కుటుంబాలకు 2 లక్షలు, లక్షన్నర ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించడం జరిగింది. దానిని 5 లక్షలకు పెంచి వారికి సర్వీసు ఉన్నంతకాలం వారి కుటుంబాలకు జీతాలు చెల్లించి, వారి పిల్లలకు విద్యచెప్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని మనవిచేస్తూ, దీనిపై ప్రభుత్వం ఒకసారి మమ్మల్ను అందరినీ పిలిపించి మాట్లాడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ పి· రామయ్య:– గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇశారు· చనిపోయిన పోలీసు అధికారుల గురించి చెప్పారు· సహాయం ప్రకటించారు· వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు ఇచ్చే ఏర్పాటు చూడాల్సి ఉంటుంది· ఎందుకు ఈ విధమయిన దాడులు జరుగుతున్నాయి? ప్రధానంగా మమ్మల్ను – మా పార్టీని టార్గెట్‌గా పెట్టుకొన్నారు· దానివలన మేము ఎక్కువగా నష్టపోతున్నాము అనేది చాలామందికి తెలుసు· ప్రజల ఆలోచనలను దీనికి వ్యతిరేకంగా మలచవలసిన అవసరం ఉంది· దీనిక్కై ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉంది· మనం ఆ విధంగా ఇయకుండా ఉన్నంతకాలం ఇది జరుగుతూనే ఉంటుంది· ప్రజల ఒపీనియన్స్‌ను వాళ్లు చేసే దుర్మార్గాలు, అరాచకాలు, మనుషులను చంపడానికి వ్యతిరేకంగా మనం మలచాలి· ఖండిస్తున్నాము అని అన్ని పార్టీలవారు చెబుతున్నారు· ఏ పార్టీ వారు అక్కడ ఖండించడం లేదు· స్థానికంగా ఉండే కార్యకర్తలు, నాయకులు వారికి వత్తాసుగా వున్నారు· ఆ విధంగా మా పైన దాడిచేసే దానికి పూనుకొంటున్నారు· ఇది మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తెచ్చాము· ఎన్‌కౌంటర్లలో వారు వేరు కూడా చనిపోవడం జరుగుతోంది· అందువలన స్పెసిఫిక్‌గా ఒక కార్యక్రమం తీసుకొని, ప్రజలను చైతన్యపరచి ఈ చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను మూవ్ చేయడానికి ప్రభుత్వం వైపునుండి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు? ప్రజా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్నారు· ఇది ప్రభుత్వం చేయనంతకాలం, ప్రజలు చైతన్యవంతులు కానంతకాలం ఇదే పరిస్థితి కొనసాగుతుంది· గట్టిచర్యలు తీసుకొంటున్నాము అనే మాట అన్నారు· పోలీసులు మందుపాతరలు పేలి చనిపోకుండా ఎటువంటి చర్యలు చేపడుతున్నారు? దీనిపై ప్రభుత్వానికి ఎక్కువ బాధ్యత ఉంది· దీనిపై ప్రజాభిప్రాయాలను సమీకరించి, రాజకీయంగా దీనికి వ్యతిరేకంగా పోరాడేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· ఆపని చేయనంతకాలం వారిని ప్రజలనుండి వేరు చేయల్సిన అవసరం ఉంది· ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను·

శ్రీ నిహెచ్· వితల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, నా నియోజకవర్గంలోని పిల్లుట్ల గ్రామంలో ఈ దుర్ఘటన జరిగింది· నక్సలైట్ల హింసావిధానం వల్ల గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు రక్షణ లేకుండా పోతోంది· రెండవది అందరికీ తెలిసిన విషయమే· ఈ హింసా విధానాన్ని వదలిపెట్టి ప్రజాస్రవంతిలోకి రమ్మని భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ మొదటినుండీ కోరుతూనే వుంది· వ్యక్తిగత హింసావిధానం వలన సమస్య పరిష్కారం కాదు· ఎన్నిసార్లు కోరినా కూడా వారు హింసా విధానం కొనసాగిస్తూనే వున్నారు· ఆ ప్రాంతంలో జరిగిన దుర్ఘటనలో, చనిపోయిన యువకుడు, చాలా పేద కుటుంబంనుండి వచ్చిన డి·ఎస్·పి· బాలనుబ్రహ్మణ్యం చాలా సమర్థవంతంగా పనిచేశారని పేద బలహీన వర్గాలకు చాలా సహాయం చేశారనే మంచిపేరు ఉంది· ఆ తరువాత వెంకటస్వామి కూడా పేదకుటుంబం నుండి వచ్చిన వారే· చనిపోయిన కానిస్టేబుల్స్ గిరిజన కుటుంబాలనుండి వచ్చిన వారు· వారు నా నియోజకవర్గంలోని ఇబ్రహింబాద్ నివాసులు· కాబట్టి ఈ విధంగా వారు మందు

11·40 ఉ· పాతరలు పెట్టి హింసావాదానికి పాల్పడడం జరుగుతోంది· కాని దీని గురించి ప్రభుత్వం ఏమీ చర్య తీసుకుంటున్నది అనేది ప్రధానంగా మనం ఆలోచించవలసిన

విషయం. ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తున్నది, హోం మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు, సి.ఎం.గారు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. కాని జరుగుతున్నది చాలా తీవ్రమైన విషయం. ఇది శాంతిభద్రతల సమస్య. రాష్ట్రాన్ని హింసా విధానంనుంచి కాపాడాలి, పెచవారిని, బలహీనవర్గాల వారిని కూడా ఈ హింసా విధానంనుంచి కాపాడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపైన వుంది. కాబట్టి ఈ విషయాన్ని గురించి మన క్షుణ్ణంగా చర్చించవలసిన అవసరం ఉంది. అన్ని రాజకీయ పార్టీల వారియొక్క అభిప్రాయాలనూ తెలుసుకోవలసిన బాధ్యత ఉంది. ప్రభుత్వం కరిన చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉంది.

మీరు స్టేట్‌మెంట్ ఇచ్చినంతమాత్రాన సమస్య పరిష్కారం కాదు. చర్చలు జరిపి అందరి అభిప్రాయాలనూ సేకరించవలసిన బాధ్యత ఉంది. మనం ఏమి చర్యలు తీసుకుంటామో స్పష్టంగా చెప్పవలసిన బాధ్యత వుంది. ఈనాడు గ్రామీణ ప్రాంతాలలో అశాంతి వుంది. అక్కడ ప్రజలు భయభ్రాంతులుగా వున్నారు. చాలామంది మార్క్సిస్టు నాయకులను, సి.పి.ఐ. నాయకులను, బి.జె.పి. నాయకులను, టి.డి.పి. వారిని చంపుతున్నారు, ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలకూ రక్షణ లేదు. కాబట్టి దీని గురించి చర్చించవలసిన బాధ్యత వుంది. చర్చ చేపట్టాలనే నా అభిప్రాయం. స్టేట్‌మెంట్లతో సమస్య పరిష్కారం కాదని మనవిచేస్తున్నాను. మరణించిన డి.ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం గారికి మీరు రూ. 1.00 లక్షల ఆర్థిక సహాయం చేశారు. కాని అది సరిపోదు. రూ. 2 1/2 లక్షలు వారికి ఇవ్వవలసి వుంటుంది. వాని భ్యామిలిని కూడా కాపాడవలసిన బాధ్యత వుంది. వెంకటస్వామిగారు కూడా చాలా పేదవారు. చనిపోయిన వారందరూ పేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వారికి ఆర్థిక సహాయం పెంచాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఈ సమస్యను మీరు చర్చకు పెట్టి, అందరి అభిప్రాయాలను తీసుకుని, ఈ హౌజ్‌లోనే మీరు తీసుకోబోయె నిర్ణయం ఏమిటో స్పష్టం చేయాలని మిద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– సర్, రాష్ట్రంలో జరుగుతున్న నక్సలైట్ల ప్రాబ్లమ్స్ గురించికాని, ఎన్‌కౌంటర్ల గురించి కాని, అదేవిధంగా పోలీసులను చంపడం కాని, అమాయకులైన ఎంతోమంది ఈ ఇద్దరిమధ్య బలి అయిపోవడం కాని హోం మినిస్టర్‌గారు చెప్పారు. పోయిన సంవత్సరం 350 మంది, ఈ సంవత్సరం 350 మంది ఈ విధంగా సంఖ్యా బలం పెరిగిపోతూ వుంది. హోం మినిస్టర్‌గారు చెప్పిన మాటలలో ఎస్.పి. తలకు రూ. 4.00 లక్షలు, ఎ.ఎస్.పి. తలకు రూ. 3.00 లక్షలు డి.ఎస్.పి. తలకు రూ. 2.00 లక్షలు, ఇలా తల ఒక్కింటికి లెక్కలు గట్టి కౌంటర్లు తెరిచి గవర్నమెంటు డబ్బులు ఇవ్వడానికి సిద్ధపడుతున్నట్లు వుందే తప్ప ఇంతమంది అమాయకులు బల్లెపోతున్నారు, ఈ సమస్యను శాశ్వతమైన పరిష్కారాన్ని కనుగొందాం అనే ఆలోచన చేస్తున్నట్లుగా అనిపించడం లేదు.

ఎన్.టి. రామారావుగారు 1995లో ముఖ్యమంత్రి అయిన తరువాత 8 నెలల కాలంలో 12 ఎన్‌కౌంటర్లు, 6 మామూలు హత్యలు నక్సలైట్లచేత జేయబడ్డాయి. ఈ రోజు బ్యాన్‌లేదు. బ్యాన్ ఎత్తివేసిన పరిస్థితులలో అంత తక్కువ ఎన్‌కౌంటర్లు ఎలా జరిగాయి, ఈనాడు బ్యాన్ పెట్టిన తరువాత ఇన్ని ఎందుకు జరుగుతున్నాయి? శాంతి భద్రతలు క్షీణించిపోవడానికి గల కారణం ఏమిటి? రోజు రోజుకూ పెరిగిపోతున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి? దీనికి శాశ్వత మైన పరిష్కారాన్ని ప్రభుత్వం కనుగొనలేకపోతోంది. అమాయకులైన పోలీసులు చని పోతున్నారు. వారిలో ఒక విధమైన అభద్రతా భావం పనోన్‌ంది. ప్రభుత్వం మమ్మల్ని కాపాడుకోలేకపోతే మా డ్యూటీస్ మేము చేయడం కష్టమనే అభిప్రాయం వారిలో పనోన్‌ంది. పోలీసు కాల్పులలో బలయిపోతున్నవారు మొరపెట్టుకుంటున్నారు. లీగల్‌గా యాక్షన్ తీసుకోమనండి. రామయ్యగారు చెప్పారు, హింసావాదం అనేది ఎవరికీ మంచిది కాదు. సామాజిక, ఆర్థిక విధానంలో సమస్యలు పరిష్కారం జేయగలిగితే దానికి సొల్యూషన్ వస్తుంది తప్ప సమస్యను ప్రక్కన పెట్టుకుని తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోవడంవల్ల సమస్య జటిలమవుతుందని అనడానికి ఆంధ్రప్రదేశ్‌లో రోజురోజుకూ క్షీణించిపోతున్న శాంతి భద్రతలే దీనికి ఉదాహరణ.

నిన్న సేపర్‌లో మూశాము, వారిని చర్చలకు ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఇప్పుడు కాకుండా ఆ రోజే వారిని చర్చలకు ఆహ్వానించి వుంటె ఒక పరిష్కారం దొరికి వుండేది. దినిని లీగల్‌గా తీసుకోండి. టాడా కేసుల గురించి ఆలోచించమనండి. బూటకపు ఎన్‌కౌంటర్లను క్యాన్సిల్ జేయమనండి. అప్పుడు ఇద్దరికీ శ్రేయస్కరంగా వుంటుంది. తలకు లెక్కగట్టే పరిస్థితి మంచిది కాదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు జనార్ధన్‌రెడ్డిగారూ, రామయ్యగారు, విఠల్ రెడ్డిగారు, ఇంకా చాలామంది గౌరవసభ్యులు ఈ విషయం మీద మాట్లాడారు. నక్సలైట్ల సమస్య నిన్నా, ఈవాళ వచ్చింది కాదు, గత 25, 35 సంవత్సరాలుగా వున్నదే. జనార్ధన్ రెడ్డిగారు కామారెడ్డి విషయం గురించి చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్కడ బాగారెడ్డిగారితోను, ఇంకా మిగిలిన అందరితోనూ మాట్లాడడం, ఆసుపత్రికి వెళ్లడం, అందులో చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఉద్యోగాలూ ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయడం జరిగింది.

అదేవిధంగా పోలీసు స్టేషన్ల విషయం గురించి కూడా చెప్పారు. ఈ మధ్య నక్సలైట్లు ఒక స్పాటజీ ప్రకారం పోలీసు స్టేషన్ల మీద అటాక్ చేసి సిబ్బందిని చంపిన సంఘటనలున్నాయి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకుని పోలీసు స్టేషన్లను కన్‌స్ట్రక్ట్ చేయడం కాని, ఫోర్స్‌ను స్ట్రెంగ్థెన్ చేసుకోవడానికి టెంపరరీగా కొంతమందిని రిక్రూట్ చేయడం జరి గింది.

వెంకట్‌రెడ్డిగారు చెప్పినట్లుగా డి.ఎస్.పి.కాని, సి.ఐ. కాని నీతి నిజాయితీలతో, పట్టుదలతో శాంతిభద్రతలను కాపాడుతూ, న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా పనిచేస్తున్న సందర్భంలో కేవలం వారు చేస్తున్న తప్పుడు పనులను అరికడుతున్నారని, వేలుపెట్టి చూపిస్తున్నారని, అటువంటి నాయకులనూ, పోలీసు వారిని నక్సల్స్‌ట్లు చంపుతున్నారు. ఎక్స్‌గ్రేషియా విషయంలో నేను ముందరే చెప్పాను. చనిపోయిన కాన్‌స్టేబుల్స్, హెడ్ కాన్‌స్టేబుల్స్‌కు ఇన్‌సూరెన్సు ప్లస్ ఎక్స్‌గ్రేషియా రూ. 2.5 లక్షలు, ఎస్.ఐ., సి.ఐ. లకు రూ. 3.5 లక్షలు ఇన్‌సూరెన్సు ప్లస్ ఎక్స్‌గ్రేషియా కలిపి, డి.ఎస్.పి.కు రూ.4.5 లక్షలు ఇన్‌సూరెన్సు ప్లస్ ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం ఏర్పాటు చేస్తున్నాము.

బ్యాన్ వున్నప్పుడు ఎక్కువ హత్యలు జరిగాయి, బ్యాన్ లేనపుడు తక్కువ జరిగాయని గౌరవ శాసనసభ్యులు చెప్పారు. ఏది ఏమైనప్పటికి అవన్నీ తీవ్రంగా చర్చించవలసిన అవసరం వుంది. వారిని జనజీవన స్రవంతిలో కలవమని మేము ఎప్పుడు చెబుతూనే వున్నాము, ఇప్పుడే కాదు, నేను ఇంతకు ముందు హోంమినిస్టర్‌గా వున్నపుడు కూడా చెప్పాను.

అటు తరువాత జనార్ధన్‌రెడ్డిగారూ, చెన్నారెడ్డిగారూ, విజయభాస్కరరెడ్డిగారూ ఎక్స్‌పెరిమెంట్స్ చేశారు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత వారితో చర్చలు చేసిన సందర్భంలో, ఆ పరిస్థితులనుబట్టి బ్యాన్ విధించిన సంగతి అందరికి తెలుసు. ఈ విషయం మీద చాలా తీవ్రంగా చర్చించవలసిన అవసరం వుంది. శాసనసభలో ఈ సమావేశాలలోనే మీరు అవకాశం ఇచ్చినట్లయితే అన్ని పార్టీల నాయకులూ అడుగుతున్నారు కాబట్టి దీనిపై చర్చించవలసిన అవసరం వుంది. వారిని జనజీవన స్రవంతిలో కలవవలసిందిగా కోరాము. ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశాము. మేము, ప్రభుత్వం మీతో చర్చించడానికి సిద్ధంగా వుంది. మీరు వెపన్స్ ఒదిలిపెట్టి జీవన స్రవంతిలో కలవడానికి, ప్రజాస్వామ్య పద్ధతిలోకి రావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యం ఒక్కటే, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉండాలి. వున్నట్లయితే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సరియైన పద్ధతులలో అమలవుతాయి. వెనుకబడిన ప్రాంతాలలో ఇటువంటి సంఘటనలు జరగడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి; రాష్ట్రం అభివృద్ధి చెందాలని మాకు తపన వుంది అని విజ్ఞప్తి ఎన్నోసార్లు చేయడం జరిగింది.

ఆ రాజకీయ పార్టీవారు శత్రువులు, ఈ రాజకీయ పార్టీ వారు మిత్రులు అనే అభిప్రాయం నక్సల్స్‌ట్లకు లేదు. వారు చేసే తప్పుడు విధానాలను వ్యతిరేకించే రాజకీయ పార్టీల కార్యకర్తలను, నాయకులనూ చంపడం జరుగుతోంది. రాజకీయ పార్టీలన్ని ఒకసారి ఆలోచించాలి. వారి విధానాలు కాని, వారు చేసే ప్రకటనలు కాని ప్రజాస్వామిక రాజకీయ పార్టీలకు ఒక తెగింపు. ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం వుంది. దీనిని గురించి తీవ్రంగా చర్చించాలని, మీ అమూల్యమైన సలహాలనూ, అభిప్రాయాలనూ చెప్పాలని నేను కోరుతున్నాను. ప్రభుత్వం వాటిని అమలుచేయడానికి సిద్ధంగా వుంది.

కొందరు మాట్లాడుతూ అసమర్థ ప్రభుత్వం అని చెబుతున్నారు· ఇది అసమర్థ ప్రభుత్వం కాదు· ఆ అండ్ ఆర్మర్ చూసినా, మతసామరస్యం చూసినా అందరి సలహాలు తీసుకుని పగడ్బందీగా అమలుచేస్తున్నాము· నక్సలైట్ల విషయం ఈనాడు వచ్చింది కాదు· గత కొన్ని సంవత్సరాలుగా వచ్చింది·

ముఖ్యమంత్రులు మారినపుడు, ప్రభుత్వాలు మారినపుడు పాలసీలు మారుతున్నాయి· దానివల్ల డిపార్ట్‌మెంట్‌లో కొంత కన్‌ఫ్యూజన్ వచ్చి ఈ పరిస్థితి వచ్చింది· అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుని ముందుకు వెళ్లనట్లయితే ఇప్పటికైనా దీనిని అరికట్టడానికి అవకాశం వుంటుంది, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి అవకాశం ఉంటుంది· దీనిని చర్చించడానికి అవకాశం ఇవ్వాలని కూడా స్పీకరుగారిని నేను కోరుతున్నాను·

11·50 ఉ· శ్రీ వి· జనార్ధన్‌రెడ్డి:– ఇది డిస్‌ప్యూట్ ఇష్యూ కాదు· కాబట్టి నాకు అవకాశం ఇవ్వండి· నక్సలైట్లను జనజీవన స్రవంతిలో కలవమని మంత్రిగారు హౌజ్‌లో చెప్పడం జరిగింది· ఇంతకుముందు కూడా సమావేశం ఏర్పాటు చేసినప్పుడు అన్ని పార్టీలు కూడా అప్పీలు చేయడం జరిగింది· వెనకబడిన ప్రాంతాలలో ముఖ్యంగా తెలంగాణాలో ఈ సమస్య పెద్ద ఎత్తున వున్నది· ఇంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వెనకబడిన ప్రాంతాలకు 70 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు· తెలంగాణాలో ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయాలి· అక్కడ నిరుద్యోగ సమస్య ఉన్నది· ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి· హెడ్ కాన్‌స్టేబుల్, డి·ఎస్·పి· వరకు ఎక్స్‌గ్రేషియా రెండున్నర, మూడు లక్షలని చెప్పారు· వారికి ఆ మొత్తం ఇవ్వమనండి· కాని వారితోబాటు కాన్‌స్టేబుల్ మొదల్నెనవారు ఎవరు చనిపోయినా ఒక్కటే ఇవ్వాలి· ప్రాణం అందరికి సమానమేకదా· కాబట్టి ఐదున్నర లక్షల ఎక్స్‌గ్రేషియా అందరికీ అయితే బాగా ఉంటుంది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గౌరవ సభ్యులు ఎక్స్‌గ్రేషియా విషయం చెప్పారు· పరిశీలిస్తాము· గతంలో బ్యాన్ విధించమనేవారు· అప్పుడు సివీలియన్స్‌కి ఎక్స్‌గ్రేషియా లేదు· రాజకీయ పార్టీల కార్యకర్తలను చంపుతున్నారు· మధ్యలో చాలమంది పేదవారు చనిపోతున్నారు· వీరిపై బ్యాన్ విధించిన తరువాత ఎక్స్‌గ్రేషియా పెట్టాము· ఎక్స్‌గ్రేషియాను పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది· వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉంది· ముఖ్యంగా రోడ్లు, నీటిపారుదల మొదల్నెన పనులు మంజూరయినా నక్సలైట్లు ఆటంకపరచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి· మంచి కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతో జన్మభూమి మొదల్నెన కార్యక్రమాల్లో ప్రజలను, అధికారులను, కాంట్రాక్టర్లను బెదిరించడం జరుగుతోంది· వెనకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ఈ ప్రభుత్వానికి ఉంది· కాని అది నక్సలైట్లకు ఇష్టం లేదు· ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందితే అక్కడవారికి సమస్యలు వుండవు, సమస్యలు మిగలాలనే

ఆటంకపరుస్తున్నారు· అదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలో రోడ్లు, నీటిపారుదల, నీటి సరఫరా పథకాలకుగాను రూ· 250 కోట్లతో ఢేస్డ్ మ్యానర్‌లో భేయాలసె వెనకబడిన ప్రాంతాలలో ప్రత్యేకమయిన నిధులను కేటాయించడానికి నిర్ణయాలు తీసుకున్నాము·

(అంతరాయం)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:– సెను క్రిటిసిజమ్ చేయడం లేదు· కీలకమయిన సమస్య చెబుతున్నాను· ఎక్కడ నక్సల్బెట్ట అభివృద్ధి ఉన్నదో ముందుగా ఆ ప్రాంతాలలో ఉండె సమస్యలను మనం పరిశీలించగలిగితే వాస్తవాలు బయటకు వస్తాయి· ఉదాహారణకు భూవిబ్బం ఎప్పటినుండో ఉంది· దానిని అమలుచేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యింది తెలంగాణా ప్రాంతంలో ఈరోజు జరుగుతున్న ప్రధానమయిన అంశం కదే· పెద వారికి చెందిన భూమిని భూస్వాములు హస్తగతం చేసుకోవడం తెలంగాణాలో ఉత్పన్నమయ్యింది· ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలిగితే సమస్య పరిష్కారం అవుతుంది·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– ఈ విషయంలో వివరంగా చర్చించాలి· సమస్యలు పరిష్కారం కావడం నక్సల్బెట్టకు ఇష్టం లెదు· ఈ మధ్యనె జరిగిన సంఘటనలే ఉన్నాయి· జన్మ భూమిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని నక్సల్బట్టు ఆటంకపరుస్తున్నారు· ఒక లక్ష ఎకరాల మిగులు భూమిని పంచాము· జాయింట్ ఫారెస్ట్ మెనెజ్‌మెంట్ క్రింద 30 లక్షల ఎకరాల భూమిని పంచడానికి వారు ఆటంకపరుస్తున్నారు· ఈనాడు సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం ముందుకు వెళుతోంది· వారు సమస్యలు పరిష్కారం చేయవద్దని ఆటంకపరుస్తున్నారు· ఈ విషయాలను చర్చించడానికి అవకాశం ఇస్తే బాగా ఉంటుందని అంటున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అక్కరలేదు·

శ్రీ సిహెచ్· విరల్‌రెడ్డి:– ఈ సమాధానాలు అయ్యెలోపు అవకాశం కల్పించాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కల్పిస్తారులెండి· డీరో అవర్·

డీరో అవర్

Sri Gade Venkat Reddy:- Sir, this is a matter relating to the Higher Education Minister on the suicide of Sri Sripathi Ravi Kumar of Nagarjuna University, who is an M.A. final student. He is a scholarship holder and gold medalist. He belongs to some political party also - I am not disputing the fact. He belongs to Kaniki Village, Inkollu Mandal of Prakasam District which falls in my Constituency and is very near to my native place. His family is very poor. He has two or three brothers and two or three sisters. His father used to go to Adoni in Kurnool District to cultivate the land on sub-lease

basis. The said Ravi Kumar committed suicide on the 11th of this month. He was residing in Room No. 334 of the hostel. But what he has written on the wall of his room is very pertinent. 'నా చావుకు కారణం వి·సి·' This is what he has written on the wall. This is not my సృష్టి or paper's సృష్టి· It is the wording of the Police Department which investigated into the case and they have stated very clearly - యూనివర్సిటిలో అన్ని ఫెడరేషన్స్, అన్ని పార్టీలవారు ఉన్నారు· గత అక్టోబరు నెల 26 నుండి తగాదాలే· వి·సి·, స్టాఫ్‌తో తగాదాలు వున్నాయి· తగాదాలు నడుస్తూనే వున్నాయి· అందరిపై అక్రమ కేసు పెట్టడం జరిగింది· On the basis of the complaint made by the Vice-Chancellor of the University and the Principal of the College and the Registrar of the University, who have colluded with the Police Department, the latter have registered a false complaint.

(Interruptions)

It is an important aspect. That is why I am taking time. Please don't interrupt like that. I am not disputing. I confine myself to my subject only. I am not going into the other aspects.

12·00 మ· | వీరందరిపై అక్రమంగా కేసులు పెట్టడం జరిగింది· దీనితో మానసికంగా అతను బాధపడి రూమ్ నెం· 334 లో అతను చనిపోవడం జరిగింది· ఈ సంఘటన నిమిత్తం ముఖ్యమంత్రి స్పందించారు· మంత్రిగారు వెళ్ళి మూసి వచ్చారు· The Vice-Chancellor was asked to go on leave. What action you have taken against the man who is responsible for the suicide of the student? What action the Government has taken against the Principal and the Registrar? Except directing the Vice-Chancellor to proceed on leave, what action the Government has taken against them? Is it the way of Government functioning? Keeping in view of the poor situation of that family, I request the Government to enhance the exgratia amount from Rs. 1.00 lakh to Rs. 5.00 lakhs. Further, no arrest was done so far. ఈ విషయాలన్ని ఆలోచించాల్సిన అవసరం ఉంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ బాలయోగిగారు····

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అక్కడ అన్ని విద్యార్థి సంఘాలు చనిపోయిన అతనికి 5 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలనే, సంబంధిత అధికారులపై కేసులు పెట్టాలని అంటున్నారు· ఇంతవరకు అరెస్టులు చేయలేదు· ఎక్స్‌గ్రేషియా ఒక లక్ష రూపాయలు ప్రకటించినట్లు చెపుతున్నారు· నేను కోరేదేమంటే ఆ చనిపోయిన వ్యక్తి కుటుంబం చాలా పేదది కాబట్టి ఎక్స్‌గ్రేషియా 5 లక్షల రూపాయలుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను· అమాయక విద్యార్థులపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేయండి· ఈ సంఘటనకు కారకులైన దోషులను శిక్షించండి· ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి ఇటువంటి సంఘటనలు మళ్లీ ఎక్కడా జరుగకుండా ఉండడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి· 'రే' యింక్వయిరీ రిపోర్ట్‌ని శాసనసభలో పెట్టాలని కోరుతున్నాను· ఈ సంఘటనకు సంబంధించి హై కోర్టు జడ్జితో యింక్వయిరీ చేయించి విద్యార్థులపై పెట్టిన కేసులను విత్‌డ్రా చేయాలి· వైస్–ఛాన్సిలర్, రిజిస్ట్రార్ మరియు ప్రిన్సిపాల్ పైన తీసుకోవాల్సినదిగా కోరుతున్నాను·

శ్రీ జి·ఎం·సి· బాలయోగి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏడ్చితే విద్యార్థి గురించి చెప్పారో ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించి రావడం జరిగింది· ప్రభుత్వం తరఫున, ముఖ్యమంత్రిగారి తరఫున సానుభూతిని తెలియజేయడం జరిగింది· సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ 'రే'ని యింక్వయిరీ ఆఫీసరుగా వేయడం జరిగింది· ఆయన 20వ తేదీన రిపోర్ట్ ఇస్తానని చెప్పారు· ముఖ్యమంత్రిగారు ఒక లక్ష రూపాయలను రిలీఫ్‌గా వారి కుటుంబ సభ్యులకు అనౌన్స్ చేయడం జరిగింది· కుటుంబ సభ్యులలో ఒకరికి యూనివర్సిటీలో ఉద్యోగావకాశం కల్పించడానికి ఒప్పుకొన్నాము· 'రే' రిపోర్ట్ వచ్చిన తరువాత ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకొంటుందో గౌరవ సభ్యులకు తెలియచేస్తాను· అప్పటి వైస్–ఛాన్సిలర్ లీవ్‌లో వెళ్లిపోగా, శ్రీ రమాకాంత రెడ్డి, ఐ·ఎ·ఎస్·ని వైస్–ఛాన్సిలర్‌గా నియమించడం జరిగింది· వారు ఒక పర్యాయం యూనివర్సిటీకి వెళ్లారు· ఈ రోజు కూడా ఆయన యూనివర్సిటీకి వెళ్లారు·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– వైస్–ఛాన్సిలర్ పైన ఏమి యాక్షన్ తీసుకొన్నారు· సి·బి·సి·ఐ·డి·తో ఎంక్వయిరీ చేయిస్తే రిపోర్ట్ ఇస్తారు· రమాకాంతరెడ్డితో ఎంక్వయిరీ చేయిస్తే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ప్రైమా ఫేసీ కేసు ఉంది· వైస్–ఛాన్సిలర్‌ని లీవ్ పైన వెళ్లమన్నారు· If there is no prima facie case, there is no necessity in Government directing the Vice-Chancellor to go on leave. అలా పోవడానికి వీలులేదు·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– వైస్–ఛాన్సలర్‌ని ప్రభుత్వం ఎందుకు లీవ్ పై పెళ్లమంది· ఎందుకు వైస్ ఛాన్సిలర్‌ని రక్షిస్తున్నారు·

శ్రీ జి·ఎం·సి· బాలయోగి:– డిపార్ట్‌మెంట్ యింక్వయిరీ కాకుండా సినియర్ ఐ·ఎ·ఎస్· అధికారిని యింక్వయిరీ ఆఫీసరుగా వేయడం జరిగింది· రెపు యింక్వయిరీ రిపోర్టు ఇవ్వమన్నారు· ఆయన యింక్వయిరీ రిపోర్ట్‌ని ఆధారంగా చేసుకొని ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకొంటుందని సభ్యులకు మనవిచేస్తున్నాను·

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– పోలీసులు ఏమి చర్య తీసుకొన్నారో హోం శాఖ మంత్రిగారు చెప్పాలి·

(అంతరాయం)

Sri Gade Venkat Reddy:- The prima facie case has already been established that the Vice-Chancellor is responsible for the suicide of the student. Cutting across the party line, all the student unions are demanding for action against the three persons and enhancement of exgratia amount.లీవ్‌పై వెళ్లిన వైస్ ఛాన్స్‌లర్ స్థానములో కొత్త వైస్‌ఛాన్సిలర్‌ని ఇన్‌ఛార్జ్ ఆఫీసరుగా వేశారంటే ఆ వైస్ ఛాన్సిలర్ తప్పు చేసినట్లు ఔతుంది· ఆయన పై ఏమి యాక్షన్ తీసుకొన్నారు? ప్రిన్సిపాల్‌కి మరియు రిజిస్ట్రార్‌కి కూడా సంబంధం ఉందని అన్ని యూనియన్స్ డిమాండ్ చేస్తున్నాయి· ఏమి యాక్షన్ తీసుకొంటున్నారు· అక్రమ కేసులు విద్యార్థులపై పెట్టారు· వాటిని విత్‌డ్రా చేయండి· It amounts to murder. You should book the cases under I.P.C. 302 against the persons who are responsible for the suicide.

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– హోంమంత్రిగారు సమాధానం చెప్పండి·

(అంతరాయం)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– వెంకటరెడ్డిగారు సి·బి·సి·ఐ·డి· యింక్వయిరీ అంటున్నారు, జనార్ధన్‌రెడ్డిగారు జుడిషియల్ ఇంక్వయిరీ అంటున్నారు అందరూ ఏకాభిప్రాయంతో వచ్చి సలహా ఇస్తే బాగుంటుంది·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మీరే అభిప్రాయంకి వచ్చారో చెప్పండి·

(అంతరాయం)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– తీసుకొనే చర్యలన్నీ తీసుకొన్నాము· సుస్నెడ్ పైన మాకు ఇంకా అనుమానం ఉంది· ఏమి చేయమంటారో చెప్పండి·

12·10 మ· శ్రీ డి·ఎం·సి· బాలయోగి:– అధ్యక్షా, వి·సి·గారు సూడివీడు పి·జి· సెంటర్‌లో ఎస్·సి·, ఎస్·టి· విద్యార్థులను వారు అక్కడ స్కాలర్‌షిప్స్ కోసమే చదువుకుంటున్నారని అన్నారు· వాళ్ళు అతనితో, స్కెన్స్ సబ్జెక్టులు మాత్రమే వున్నాయి, ఇంకా వేరే సబ్జెక్టులలో కూడా మాకు సెక్షన్స్ పెట్టండి అని అడిగారు· అందుకు ఆయన మీ విద్యార్థులంతా స్కాలర్‌షిప్స్‌కోసం చదివే చదువులే, కనుక మీకు కోర్సులు అనవసరం వున్న వాటిని కూడా తీసివేయాలనుకుంటున్నామని, ఆ విద్యార్థుల మనస్సులను నొప్పించారు·

ఈ విషయాలు ఒక పత్రికా విలేఖరి అయితే ఏదో తప్పుగా వ్రాయవచ్చు· అన్ని పత్రికలలోనూ వి·సి· అలా అన్నారనే రాయబడింది· ఈ విషయమ్మై స్పందించిన విద్యార్థులు వి·సి·గారి వద్దకు వెళ్ళి ఆయనను ప్రశ్నించగా అతను విద్యార్థులపై కేసులుపెట్టాడు· పాపం ఆ విద్యార్థులంతా ఈ విషయమ్మై నా దగ్గరకు వచ్చి చెప్పారు· నేను డి·ఎస్·పి· గారితో ఆ విషయాలను చెప్పి విద్యార్థులపై యూనివర్శిటీ అధికారులు పెట్టిన కేసులను రద్దుచేయండి· ఏదో యూనివర్శిటీలో ఈ విధమ్మైన గొడవలు, విద్యార్థులకు, అధికారులకూ సహజమే కదాని నచ్చచెప్పాను· అప్పుడు డి·ఎస్·పి· తనమీద ఒత్తిడి వస్తుందని, వి·సి· చెపితే రద్దుచేస్తామని అన్నారు· నేను విద్యార్థులకు నచ్చచెప్పి కేసులు ఏమీ వుండవని,మీకు ఏమ్మైనా అయితే మాద్దామనీ, ఆసలేమీ జరగదనీ పోలీసుల దగ్గరకు వెళ్ళమని పంపాను· అయితే అక్కడ వారిని అరెస్టు చెయడం జరిగింది· పోలీసులతో వి·సి· చెప్పిందంతా తప్పు· The Principal is directly responsible to the students and to the University and not to the Vice-Chancellor. ప్రిన్సిపల్ అన్నీ తానే అని చివరకు ఏమీ అనలేదవి అంటున్నారు· రిజిస్ట్రారు, ఆయన కేసులు పెట్టారు· మేము రిజిస్ట్రారును కేసులు లేకుండా చేయండి, వి·సి·ని అడగండి అని చెపితే, ఆయన నేను కూడా ఎస్·సి·ని నేను ఏ విధంగా అడుగుతాను మీరే అడగండని తప్పించుకున్నారు· ఈ విషయాలను మేము వి·సి·కి తెలిపాము· అయినప్పటికీ ఆయన విజయవాడ, గుంటూరు, మంగళగిరివద్ద విద్యార్థులను అరెస్టు చేయించారు· వి·సి· పెద్ద క్రిమినల్· అతను నాన్ టీచింగ్ స్టాఫ్‌ను అందరినీ కాల్చుకుతింటున్నాడు· మొత్తం యూనివర్శిటీ వారివల్ల అన్ వ్యాపీగా వుంది·

విద్యార్థి తన చావుకు కారణం వి·సి·గారేనని గోడమీద రాస్తే, దానిని మేము, పోలీసులు అంతా మూశాము· అయినప్పటికీ వి·సి·గారు "నేను పోయి చూసినప్పుడు లేదు· తరువాత ఎవరో వ్రాశారన్నారు·" కనుక మేము కోరేదేమంటే అతనిపై, రిజిస్ట్రారుపై మెజిస్ట్రేట్ విచారణ జరిపించాలి· వి·సి·ని పదవినుంచి తప్పించాలి· అతనిపై సరైన చర్య తీసుకోవాలి· మీరు యూనివర్శిటీలో అతని గూర్చి విచారించండి· యూనివర్శిటీలో వుండే బోర్డ్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ రిపోర్టును తెప్పించుకోండి, అతను యిచ్చిన స్టేట్‌మెంట్‌ను చూడండి· అతను ఎంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నాడో తెలుస్తుంది· కనుక తప్పకుండా జ్యూడీషియరీ ఎంక్వయిరీ వేయాలి, విద్యార్థుల మీద పెట్టిన కేసులు విత్ డ్రా చేసుకోవాలని తమద్వారా కోరుతున్నాను·

శ్రీ డి·ఎం·సి· బాలయోగి:– అధ్యక్షా, అక్కడ జరిగిన సంఘటనమూలంగా వెంటనే వి·సి·గారు రిజిస్ట్రారు, క్యాంపస్ ప్రిన్సిపల్ మూగ్గురూ రిజైన్ చేశారు· వి·సి· రిజిగ్నేషన్‌ను గవర్నమెంట్ యాక్సెప్ట్ చేయడానికి అక్కడికి ఛాన్సలర్‌ను పంపాము· ఆ విషయాలకు సంబంధించి రేపు రిపోర్టు వస్తుంది· రేపు సభముందు ఆ స్టేట్‌మెంట్‌ను పెడతాము· మేము 20వ తారీఖున వారిపై చేయబడిన ఎంక్వయిరీ రిపోర్టును సబ్మిట్ చేయమని అడిగాము· రేపు హౌస్‌లో ఈ విషయమై స్టేట్‌మెంట్ యిస్తాను·

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– చనిపోయిన, బ్రతికివున్న విద్యార్థుల మీద కేసులు పెట్టారు· వాళ్ల జీవితాలు ఏమవ్వాలి? ముందు ఆ కేసులు రద్దుచేయండి·

శ్రీ ఎ· మాధవరెడ్డి:– రేపు సభముందు వారు సిబ్మిట్ చేసిన రిపోర్టు పెడతాము· రిపోర్టు వచ్చిన తరువాత సి·బి·సి·ఐ·డి· ఎంక్వయిరీ పెట్టాలా వద్దా అన్న విషయం ఆలోచిద్దాము· రేపు ఐ·ఏ·ఎస్· ఆఫీసరు ఇచ్చిన రిపోర్టును సభముందు పెడతాము·

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయండి·

Sri Gade Venkat Reddy:– I request the Hon'ble Minister to place the enquiry report along with the Action Taken Report.

శ్రీ డి·ఎం·సి· బాలయోగి:– రిపోర్టు చూసి, దానిని సభముందుకు తీసుకువచ్చి, యాక్షను ఏమి తీసుకోవాలి అన్నవి అన్నీ కూడా చెపుతాము·

శ్రీ డి· మల్లేశ్ (అసిఫాబాద్):– ఆదిలాబాద్ జిల్లా····

(అంతరాయం)

శ్రీ డి·ఎం·సి· బాలయోగి:– రేపు రిపోర్టు చూసి, దానిని సభకు తీసుకువస్తాము· తరువాత యాక్షన్ ఏమి తీసుకోవాలి అన్నది కూడా చెపుతాము·

శ్రీ డి· మల్లేష్:– ఆదిలాబాద్ జిల్లాలో సింగరేణి బొగ్గుగనుల వద్ద నివశిస్తున్న ప్రజలకు త్రాగునీటి సమస్య· అధ్యక్షా, సంగరేణి గనుల మేనేజ్‌మెంట్ మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరామ్‌పూర్, రామకృష్ణాపురం వద్ద నివసించే ప్రజలకోసం రక్షిత మంచినీటికోసం గోదావరినుంచి నీటిని తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేసేందుకుగాను కోట్లాది రూపాయలతో .కార్యక్రమాన్ని తయారుచేశారు· కానీ ఆ కార్యక్రమం నేడు కొనసాగడం లేదు· మధ్యలో ఆగిపోయింది· రక్షిత మంచినీటి సరఫరా లేక అక్కడ జనులు అనారోగ్యంతో బాధపడుతున్నారు· కాళ్లునొప్పులు, కడుపునొప్పి, తలనొప్పి వంటి రోగాలతో బాధపడుతున్నారు· దానివలన 100 సంవత్సరాల మానవ జీవితం అక్కడ 40, 50 సంవత్సరాలకే ముగిసిపోతోంది· కనుక ఈ సమస్యను పరిష్కరించాలనీ, సత్వరం ఆగిపోయిన రక్షిత మంచి నీటి పథకాన్ని కొనసాగించాలనీ, గోదావరినుంచి నీటిని సరఫరాచేసి

కార్మికులకు తోడ్పడవలసిందిగా కోరుతున్నాను· ఈ విషయమ్మై స్పందించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– నివేశిత ప్రాంతాల ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేయడం చాలా అవసరం· ఈ విషయమ్మై యాజమాన్యం వారు ఏ మేరకు ప్రయత్నాలు చేశారు? చేయిస్తున్నారన్న నివేదికను వారి నుండి తెప్పించుకుని, ఆగిపోయిన పనులను వెంటనే కొనసాగించడానికి ప్రయత్నాలు చేస్తాము·

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, నేను ఎన్నికయి మూడు సంవత్సరాలు అయింది· ప్రతిసారీ నా ఆవేదన యిక్కడ తెలియజేసుకుంటున్నాను· జనగాం ప్రాంతాల వద్ద పంట కాల్వల నిమిత్తం ఎన్నోసార్లు నేను అడిగాను· 1993లో దీనికోసం ప్రభుత్వం హామీ యిచ్చింది· డబ్బు కూడా శాంక్షను చేశారు· అయినప్పటికీ యింతవరకూ పనులు చేయడంలేదు· వరంగల్‌కు సి·ఎం·గారు వచ్చినప్పుడు మేము చెప్పాము· నెలరోజులలో పని పూర్తి చేస్తామని అన్నారు· 2, 3 నెలలు గడచినప్పటికీ ఏమీ జరగలేదు· రెఫ్తాంగట అంతా తీవ్రమ్మైన ఆందోళన కలిగి వుంది· నీరులేక ఇబ్బందులు పడుతున్నారు· ఇక్కడ తీవ్రమ్మైన క్షామ పరిస్థితి వుంది· మంచినీటి సమస్య వుంది· కనుక రక్షిత మంచినీటి పథకం కూడా చేపట్టాలని కోరుతున్నాను· ఇరిగేషన్ పనులు కూడా ప్రభుత్వం చేపట్టాలని తమ ద్వారా కోరుతున్నాను·

12·20 మ· ఇంతవరకు ప్రభుత్వం స్పష్టం చెయలేని పరిస్థితి ఉంది· రాష్ట్రంలో ఉన్న 5 క్లియరెన్సు ప్యాకెక్టులలో అన్నీ క్లియరెన్సు ఉన్నటువంటి ప్యాకెక్టు శ్రీరామ్ సాగర్ ప్యాకెక్టు వరద కాలువకు సంబంధించినటువంటిది· పర్యావరణం, సి·డబ్ల్యుసి, ఫారెస్టు అన్నీ క్లియరెన్సులు ఉన్నాయి· జి·ఓ· కూడా 1993లో రిలీజ్ అయినది· గత అసెంబ్లీలో అడిగితే 12 కోట్ల రూపాయల రిలీజ్ చేశారు· ఇంతవరకు ఒక్క నయాపైసా ఖర్చు పెట్టలేదు· ఈ సమస్య కనుక తీసుకోనట్లయితే ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు వాదానికి పరోక్షంగా సహకరించిన వారం అవుతాము తప్ప మరొక మార్గం లేదు· ఈ సమస్యను బేస్ చేసుకొని రెఫ్తాంగంలో తీవ్రమ్మైనటువంటి ఆందోళన వచ్చేటటువంటి పరిస్థితి ఉంది· దయచేసి మంత్రిగారు దీని మీద ఎంత డబ్బు రిలీజ్ చేస్తారు? క్లియరెన్సు ఇవ్వమంభో ప్లానులో మారుస్తామని పదే పదే వాయిదా వేస్తున్నారు· ఎప్పుడు రిసర్వే జరుపుతున్నామని చెబుతున్నారు· ఈ రీ సర్వేలు వద్దు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి క్లియరెన్సు ఉంది దాని ప్రకారమే ఎప్పుడు దీనికి డబ్బు రిలీజ చేస్తారు? పని ఎప్పుడు ప్రారంభిస్తారు? దానికి సంబంధించిన జి·ఓ· ఎప్పుడు రిలీజ్ చేస్తారు? సభ ద్వారా హామీ ఇవ్వాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, వరద కాలువకు సంబంధించి ప్రభుత్వం తీసుకోడానికి నిర్ణయం చేసింది· యాడ్ ఇటీజ్ వరద కాలువ క్లియరెన్సు వచ్చిందో అదే రకంగా తీసుకోడానికి జి·ఓ· కూడా ఇస్యూ చేశాము· అందుట్లో అంతర్ భాగమ్మైన

మిడ్ మానేరు డ్యామ్ యొక్క పనులు కూడా ఈ సంవత్సరం ప్రారంభించడానికి ముఖ్య మంత్రిగారు అంగీకరించారు· దానికి ఎమౌంటు పెట్టి వెంటనే పనులు చేపడతామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను·

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:– అధ్యక్షా, పోయిన సారి అసెంబ్లీలో చెప్పిందే చెప్పారు· సియోజకవర్గంలో తిరగలేనటువంటి పరిస్థితి ఉంది· రైతుల సమస్య, జి·ఓ· ఎప్పుడు విడుదల చేస్తారు? డబ్బు ఎంత ఇస్తారో చెప్పండి·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, నిన్ననే జి·ఓ· కూడా ఇస్యూ చేశాము· దానికి కావలసిన అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ వస్తే ఎంత ఖర్చు అవుతుందో అంతా ఈ సంవత్సరం బడ్జెట్టులో ప్రొవిజన్ పెడతాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, రాష్ట్రంలో దాదాపు అన్నీ జిల్లాలో ప్రభుత్వం రోడ్స్ వైడెనింగ్ పేరిట ఇళ్లు కూల్చే కార్యక్రమాన్ని చేపట్టింది· రోడ్స్ వైడెనింగ్‌లో ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఉంటే దానిని నోటీసు ఇచ్చి తీసివేయడానికి ఎవరికి కూడా అభ్యంతరం ఉండదు· దాదాపు ప్రతి జిల్లాలో కోట్లాది రూపాయల విలువ కలిగినటువంటి భవనాలు ప్రొక్లైన్లతో కూలగొట్టేటటువంటి పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా ఉంది· ఒకసారి రాష్ట్రంలో రిపోర్టు తెప్పించుకోండి· మా పార్టీకి కూడా నేషనల్ హైవేస్‌లో రోడ్స్ వైడెనింగ్ చట్టబద్ధంగా చూసినట్లయితే దానికి అభ్యంతరం లేదు· నేషనల్ హైవేస్‌నుంచి ఆర్· అండ్ బి· రోడ్స్‌కు వచ్చారు· ఆర్· అండ్ బి· రోడ్స్‌నుంచి పంచాయితీరాజ్ రోడ్స్‌కు వచ్చారు· పంచాయితీరాజ్ రోడ్స్‌నుంచి గ్రామ రోడ్స్‌కు వచ్చి ఇళ్లు కూలగొట్టే కార్యక్రమాన్ని మొదలు పెట్టారు· జన్మభూమి సూక్ష్మ స్థాయినుంచి అభివృద్ధి ప్రణాళిక ఏవిధంగా రూపొందించారో ఈనాడు సూక్ష్మ స్థాయినుంచి ఇళ్లు కూలగొట్టే కార్యక్రమాన్ని ఎలాంటి కాంపెన్‌సేషన్ లేకుండా లక్షలాదిమందిని నష్టపెడుతూ కోట్లాది రూపాయలను నష్టం చేస్తున్నారు· దీనికి సరైనటువంటి గైడులైన్సు కాని అధికారులు సరైనటువంటి నోటీసు ఇవ్వడంలో కాని కాంపెన్‌జేషన్ ఇవ్వడంలో కాని ప్రత్యామ్నాయ ఎకామిడేషన్ ఇవ్వలేదు· హైకోర్టు డైరక్షన్ ఇచ్చినా ఖాతరు చేయకుండా ఈ కార్యక్రమాన్ని చాలా ఉత్సాహకంగా ప్రజలకు వ్యతిరేకంగా, చట్టానికి వ్యతిరేకంగా ఈ కార్యక్రమాలు తీసుకొంటున్నారు· శ్రీ ఎన్·టి· రామారావు బ్రతికి ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు కట్టించారో అన్ని ఇళ్లు కూల్చే కార్యక్రమం ఈ తెలుగుదేశం పార్టీకి ఉంటుంది· సరైన గైడులైన్సు రూపొందించారా? ఆ గైడులైన్సు శాసనసభలో ప్రకటించండి· రాష్ట్ర వ్యాప్తంగా చట్టబద్ధంగా రోడ్స్ వైడెనింగ్ చేయడంలో ఎవరికి అభ్యంతరం లేదు· హైకోర్టు క్లియర్‌గా ఫైండింగ్ ఇచ్చింది· రాష్ట్ర ప్రభుత్వం ఖాతరు చేయడం లేదని ఇది దురదృష్టకరమైనటువంటి విషయం అని చెప్పడం జరిగింది· ఈ నేపథ్యంలో ప్రభుత్వం యొక్క విధానం ఏమిటి? బైపాస్ రోడ్స్ వేసే అవకాశం ఉన్నప్పుడు బైపాస్ రోడ్స్ నిర్మాణం చేయాలి· ఒక గ్రామంలో ఒక కిలోమీటరు రోడ్స్‌కు రెండు వైపులా ఇళ్లు ఉంటే ఆ రోడ్డు వైడెనింగ్ చేస్తే ఆ గ్రామంలో మొత్తం ఇళ్లు కూలిపోయేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది· క్రింది స్థాయి అధికారులలో స్పష్టమైన అవగాహన లేదు· స్పష్టమైన

అవగాహన లేకపోవడంవలన మండలస్థాయిలో గ్రామాల్లో మా ఇళ్లు కూలిపోతాయని ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రభుత్వానికి ఏమి ఆలోచన ఉందో స్పష్టమైన మాట ఇవ్వండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, విద్యాసాగరరావుగారు రోడ్లు వెడనింగ్‌పైన ఒక కార్యక్రమంగా ప్రభుత్వం తీసుకున్న విషయం సభ దృష్టికి తీసుకొచ్చారు. దానిపైన స్పష్టమైన ఆదేశాలు ఏమీ ఇవ్వలేదని కొంత కన్‌ఫ్యూజన్ ఉందని చెప్పి చెప్పారు. ఈ యొక్క కార్యక్రమం తీసుకొన్నప్పటి నుంచి కూడా కలక్టరుకు డైరక్టుగా ఏ విధంగా ఈ కార్యక్రమం తీసుకోవాలో దాని మీద చాలా స్పష్టంగా ప్రభుత్వపరంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. చాలా ప్రాంతాల్లో రోడ్లు వెడినింగ్ చేసినప్పుడు ప్రతి ఒక్కరు అప్రిషియేటు చేశారు. ఆ విషయం వారికి తెలుసు మనకి తెలుసు. కాకపోతే కొన్ని ప్రాంతాల్లో ఎన్‌క్రోచ్‌మెంట్సు అనండి లేకపోతే ఆ రోజుల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా కొంతమంది ప్రజలు అక్కడే ఉండిపోయారు. వారు కాస్త ఇబ్బందిపడే విషయాలు కూడా వాస్తవం. వారిని ఏ రకంగా అల్టర్‌నేటివ్ చెయాలని చెప్పి స్పష్టమైన గైడులైన్సు ఫ్రేమ్ చేయడం జరిగింది. ప్రభుత్వ స్థలాలు లేకపోయినట్టయితే వీరిని ప్రభుత్వం యొక్క బిల్డింగ్సు ఉన్న ప్రాంతాల్లో కావాలంటే వారికి ఎకామిడేషన్ ఇచ్చినేని ఉంచాలని చెప్పి ఆ విధంగా ప్రొవిజన్ మీద ఇవ్వాలని చెప్పి ప్రతి జిల్లా కలక్టరుకు కొటి రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ఇళ్లు కట్టాలని వెంటనే ప్రతి జిల్లాకు వెయ్యి ఇళ్లకు మంజూరు ఇచ్చాము. ఎవరైనా దెబ్బతిన్నప్పుడు వెంటనే టేకప్ చేయమని రిహాబిలిటేషన్ ప్రోగ్రాము తీసుకోవడం జరిగింది.

(అంతరాయం)

మీరు అనుమతి ఇస్తే దీనిమీద డిబేటు పెట్టండి. ఎన్ని హౌసెస్ తీసుకొన్నామో. ఎక్కడ తీసుకొన్నామో? ఎంతమందిని రిహ్యాబిలిటేషన్ చేశామో? అని అన్నీ. మీ ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. ఆర్ అండ్ బి వాళ్లు అయితే ఆర్. అండ్ బి. ఇ.ఇ. లేకపోతే పంచాయత్‌రాజ్ వాళ్లు అయితే పంచాయత్‌రాజ్ ఇ.ఇ. కంపల్సరిగా ముందు ఆ ప్రాంతానికి వెళ్లి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి నష్టపోయే వాళ్లతో మాట్లాడి చర్చించిన తరువాతే తీసుకోవాలి తప్ప అంతవరకు తీసుకోకూడదు.

(Interruptions)

We are prepared to give information to the House.

(అంతరాయం)

ఎంతమంది ఎఫెక్టు అయినారు? రిహాబిలిటేషన్ చేసినారా? ఈ కార్యక్రమం తీసుకొనే ముందు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు, చర్యలు ఏమిటి? ఈ అన్ని స్పష్టంగా సభ

ముందు పెట్టడానికి సిద్ధంగా వున్నాము· It is our programme. ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదు· రాష్ట్రంలో ఒక మంచి కార్యక్రమం అందరికి ఉపయోగపడేటటువంటి విధంగా ఉండాలని మా యొక్క ఉద్దేశ్యం·

12·30 మ·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– తరువాత షార్ట్ డిస్కషన్ ఎలష్ చేస్తాను, కూర్చోండి· ముందు జీరో అవర్ అయిపోనీయండి·

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– స్పీకర్ సార్, ఇది సెకండరీ స్కూల్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి సంబంధించిన సమస్య· గతంలో టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ చంచల్‌గూడాలో ఉండేది· రెండు సంవత్సరాల క్రితం దీనిని నెరేడ్‌మెట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు· నెరేడ్‌మెట్ సికింద్రాబాద్ దాటిన తరువాత ఉన్నది· ఓల్డ్ సిటీ నుండి ఇది సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నది· టీచర్స్‌గాని, స్టూడెంట్స్‌గాని అక్కడకు పోవాలంటే చాలా కష్టమవుతున్నది· కనుక టీచర్స్ ట్రైనింగ్ సెంటర్‌ను అక్కడ నుండి మార్చి చంచల్‌గూడాలోనే పెట్టాలి· నాంపల్లిలో కూడా టీచర్స్ ట్రైనింగ్ సెంటర్‌ను పెడితే బాగుంటుంది·

శ్రీ కె·ఇ· ప్రభాకర్:– గౌరవ సభ్యులు టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ విషయంలో స్పెసిఫిక్‌గా ఏదైతే చెప్పారో దానిని మార్చటానికి ప్రయత్నం చేస్తామని మీ ద్వారా తెలియ చేస్తున్నాను·

Sri Asaduddin Owaisi:- Sir, this is regarding functioning of the Minority Welfare Department. Government has made Urdu as Second Language in eight districts. Mecca Masjid was earlier under the control of the Endowments Department. Now, it has been transferred to the Minority Welfare Department. Regarding implementation of Urdu in eight districts I want to know. How far the Minority Welfare Department is implementing the policy of the Government? Recenlty, the Chief Minister has announced that the posts of Urdu Translators and Urdu Typists would be filled up. Now, Government has issued a Memo. whereby they are telling that the persons who are holding the posts already would now be kept in additional charge of the other posts. That means, the Government is not having the intention of really implementing the Urdu Language. Unless and until Urdu is connected with employment, this language cannot prosper. New posts must be created. Only

announcement is there on paper. Official Language Bill was amended whereby Urdu knowing person will be made as Vice-Chairman. That Bill has been passed in this august House. I want to know when will the appointment take place?

Mecca Masjid and Royal Mosque have been taken away from the Endowments Department and given to the Minority Welfare Department. At that time I opposed this move. The Hon'ble Minister then said that employment of the employees would be safeguarded. The Commissioner of Endowments has written a letter to the Secretary, Minority Welfare Department to the effect that he should give the employees pay scale. Junior Assistant - Sri Pesh Imam Mouzem should be given the pay scale of Rs. 1745-3420. Same is the case regarding the Manager, Store Keeper etc. They should also be given the pay scale of Rs. 2500/- etc. Class IV employees are working for eight hours in a day. They are getting only Rs. 400/- per month. So, what is the Minority Welfare Department doing? I want to know. How far the Minority Welfare Department is implementing the policies of the Government? It exists only for creating controversies.

Sri Basheeruddin Babukhan:- Sir, I have noted down the points raised by the Hon'ble Member. We will have them examined.

(Interruptions)

How can I say on the Floor of the House?

Sri Asaduddin Owaisi:- He is repeating the same for the last three years. When will he implement? Let him tell how many posts have been created? In C.M's Peshi they don't want to take application in Urdu. Is anybody there in Babukhan's Peshi to receive application in Urdu? Only announcement is there on paper. What about Mecca Masjid?

(Interruptions)

No, No. He can't read Urdu. I know that.

Sri Basheeruddin Babukhan:- Sir, my colleague in this House comes sometimes like a chased bull. To catch him people are unaware.

Sri Asaduddin Owaisi:- If he comments so badly, I can trample him. Let him be careful.

Sri Basheeruddin Babukhan:- Anyway, he raised three issues, viz., Mecca Masjid and Royal Mosque and the employees employed therein and implementation of Urdu Language as Second Language and also appointment of a Vice Chairman. The Chief Minister has already, in the recent review of the Minorities Welfare Department which he himself is heading, made time-bound programme and he has announced it very clearly. In fact, I have personally called the officers concerned and I am also reviewing each Department. This time-bound programme can be implemented as announced by the Chief Minister. We will come to the House in due course with specific reply. As regards the Royal Mosque, I will ask the Minority Welfare Department as to the issue. Enhancement of salaries and all that he is mentioning. Right now, I am not aware of the situation. I will find out and let him know.

శ్రీమతి ఎన్· లక్ష్మిపార్వతి:- సర్, మన ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో అనేక సంస్కరణలు చేపట్టారు· అందులో భాగంగానే వరల్డ్ బ్యాంక్ ఏమి చెబితే అది వేస్తూ రోడ్లు పగలగొట్టడం అనే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు· రాష్ట్రాన్ని ప్రయివేటు సంస్థలకు అప్పచెప్పే ప్రక్రియలో భాగంగా ఈ రోజు ప్రభుత్వం ముద్రణాలయమును మూసివేయటం జరుగుతోంది· చంచల్‌గూడాలో ఉన్న ప్రభుత్వ ప్రెస్ ఇప్పటిది కాదు, 1869 నుండే అంటే నిజాం కాలం నుండే ఇది ఉన్నది· 1971లో మొదటి సారిగా దీనిని గజెట్ ముద్రించటం కూడా జరిగింది· చంచల్‌గూడాలో ఉన్న ప్రభుత్వ ముద్రణాలయానికి కర్నూలు, విజయవాడలలో కూడా బ్రాంచీలు ఉన్నాయి· వేలాదిమంది కార్మికులు దాని క్రింద బ్రతుకుతున్నారు· గతంలో ఐ·పి·ఎస్· అధికారి అప్పారావుగారు కార్మికులను ఆదుకున్నారు· ఒకటిన్నర సంవత్సరకాలం నుండి ముద్రణాలయములో జరుగుతోన్న అవకతవకలను ప్రభుత్వం విచారించకపోగా 1996లో ఇదే అంశం అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు స్పీకర్ వె· రామకృష్ణుడుగారు ఒక సభాసంఘాన్ని కూడా వేయటం జరిగింది· ఆ సభాసంఘం ప్రభుత్వానికి నివేదికను సమర్పించటానికి ముందే ముఖ్య మంత్రిగారు, అశోక గజపతిరాజుగారి సారధ్యంలో ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని వేయటం జరిగింది· ఆ ఉపసంఘం రిపోర్ట్ ఆధారంగా ముద్రణాలయాన్ని మూసివేయాలని తీర్మానం

చేయటం జరిగింది· 12 మంది ఎఫ్·ఎల్·ఎ·లతో ఏర్పరచబడిన శాసనసభా సంఘం రిపోర్ట్ అందకుండానే ఈ విధమైన నిర్ణయం తీసుకోవటం జరిగింది· 76 దినాలనుండి వారు ఐక్యపోరాటం చేస్తున్నారు· 18 దినాలనుండి కొందరు నిరాహార దీక్షలు చేస్తున్నారు

12·40 మ·

తెలుగుతల్లి విగ్రహం వద్ద చేస్తున్నారు· అదే విధంగా ముగ్గురు కార్మికులు ఆత్మహత్య చేసుకోవడంతో ఎంతో తీవ్రమైన పరిస్థితి ఏర్పడిన విషయాన్ని ప్రభుత్వం పరిగణించక 150 సంవత్సరాలు సక్సెస్‌ఫుల్‌గా నడచిన ముద్రణాలయాన్ని గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఈ విధంగా ఎందుకు చేస్తున్నారు? పాఠ్య పుస్తకాలను అక్కడ ముద్రించక కమీషన్ వస్తుందనే ఉద్దేశ్యంతో పక్క రాష్ట్రాలలో ముద్రించారు· మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి దాదాపు 14 నియోజవర్గాల బ్యాలట్ పేపర్లు కూడా ప్రయివేట్ ప్రెస్‌లలో ముద్రించారు· ప్రభుత్వ ముద్రణాలయాలుండగా ఆ విధంగా ప్రయివేట్ ప్రెస్‌లలో ఎందుకు ముద్రించారు? నష్టాలు ఎందుకు వస్తున్నాయో, దానికి కష్టీషనర్ల బాధ్యత ఎంత వుందో అనే విషయాలు ఎంక్వయిరీ చేయకుండా కార్మికులను బలిచేయడం ఎంతవరకు సమంజసం? దీని గురించి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ పి· అశోక గజపతిరాజు:– అధ్యక్షా, సభ్యురాలు చాలా విషయాలు లేవనెత్తారు· I think that the Hon'ble Member is quite aware that it is the Zero Hour. The points raised by her are noted. I would like to make it clear that no employees of the Government is retrenched and it has been mentioned very clearly and the Government has also no intention to do like that. There is no need to fear on that score. The Government is cost-conscious and we are cost conscious.

శ్రీ కె· విట్టినాయుడు (పాడేరు):– అధ్యక్షా, ఇది విశాఖపట్నం జిల్లా అనంత గిరిలోని గిరిజనులకు సంబంధించిన సమస్య· విశాఖపట్నం జిల్లా నా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు నిమ్మలపాడు, వాలాసి, అలాగే ఎస్· కోట కాన్‌స్టిట్యూయన్సీ దముకు గ్రామాలలో ఉన్నటువంటి గిరిజనుల భూముల మీద బీర్లా వారు రోడ్లు వేస్తున్నారు· కాంపెన్సేషన్ ఒక్కొక్కరికీ ఒక లాగా ఇస్తున్నారు· కొందరికి చదరపుటడుగుకు వంద రూపాయల చొప్పున, కోర్టుకు వెళ్ళిన వారికి రూ· 1400/– ల చొప్పున ఇచ్చారు· ఈ తేడాల వల్ల గిరిజనులు గత పది రోజులుగా ధర్నా చేస్తున్నారు· ఆ గిరిజనులకు బీర్లా వారి నుండి సమానమైన కాంపెన్సేషన్ ఇప్పించాలని గిరిజనులకు న్యాయం కలిగించాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను· సంబంధిత మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లడం జరుగుతుందని మనవి చేస్తున్నాను·

శ్రీ టి· దుర్గాప్రసాదరావు (గూడూరు):- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని కట్టమూరు మండలంలో 23 గ్రామాలుండగా 9 గ్రామాలకు త్రాగునీటిని ట్రాన్స్‌పోర్టేషన్ చేస్తున్నారు· ఆ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించమని అధికార్లకు రెండుసార్లు విన్నవించినా రెండవసారి ప్రకటించిన లిస్టులో కూడా ప్రకటించలేదు· లిఖితపూర్వకంగాను, జిల్లా ధోరం ద్వారాను కూడా కోరడం జరిగింది· ప్రస్తుతం కరవుపై చర్చ జరగబోతోంది కాబట్టి మంత్రిగారు దీనిని కరువు మండలంగా ప్రకటించాలి· అక్కడ త్రాగడానికే నీరు లేదు కాబట్టి పంటలకు నీరు ఏ విధంగా ఉంటుందో పరిశీలించి మిగతా మండలాలను ప్రకటించినట్లు ఆ మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు తమ నియోజకవర్గంలోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించమని కోరారు· జిల్లా కలెక్టరుగారు ఇచ్చిన నివేదిక ప్రకారం కరువు ప్రాంతాలుగా ప్రకటించవలసి వుంటుంది· అలా ప్రకటించడానికి కొన్ని నార్మ్స్ ఉంటాయి· అయినా గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం ఆ మండలానికి సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టరు ద్వారా తెప్పించుకుని అవసరమయితే కరువు మండలంగా ప్రకటిస్తామని తెలియజేస్తున్నాను·

శ్రీ వై· కిష్టారెడ్డి:- అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించిన సమస్య· బావుల వైన, బోర్ల వైన ఆధారపడి కరెంట్ ద్వారా వ్యవసాయం చేసుకునే రైతుల జీవితాలకు సంబంధించిన ప్రధాన సమస్య· రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సభాముఖంగా వామి ఇవ్వవలసిన సమస్య· రాష్ట్ర విద్యుత్ బోర్డు దాదాపు నెల రోజుల నుండి పత్రికలలోనూ, కరపత్రాల ద్వారాను ప్రకటనలు చేసి రైతులను వ్యవసాయం చేసుకోకుండా అయోమయ పరిస్థితికి గురిచేసింది· వరి పంట వేసుకుంటే దానికి కరెంట్ ఇవ్వలేమని, ఆరుతడి, మెట్ట పంటలు సాగు చేసుకోవాలని ఆ కరపత్రాల ద్వారా ప్రకటించారు· ఈరోజు ఈనాడు పత్రికలో కూడా ఈ వార్త ప్రధానంగా రావడం జరిగింది· మూ జిల్లాలో ఎప్రిల్, మే నెలల్లో కత్తెరపంట సాగు చేస్తారు· అప్పుడు కూడా కరెంటు రాదని కత్తెర పంట సాగు చేసుకోవద్దని కరపత్రాల ద్వారా ప్రకటించారు· ఈ సంవత్సరం కూడా జిల్లా వర్షాభావ పరిస్థితుల్లో వుండడం వల్ల కరువు జిల్లాగా ప్రకటించడం జరిగింది· అప్పుడు ఖరీఫ్‌లో ఏ పంటలు సాగుచేసుకోవేక పోయాము· ఇప్పుడు విద్యుత్ శాఖ వారు వరి సాగుచేసుకోవద్దని ఆరుతడి, ఇతర పంటలు వేసుకోవాలని చెబుతున్నారు· కొన్ని భూముల్లో వరి తప్ప వేరే పంటలు సాగుచేసుకొనే అవకాశం లేదు· ఆరుతడి పంటలు వేసుకుంటే ఉదయం కొన్ని గంటలు, రాత్రి కొన్ని గంటలు రెండు, మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పొలాలకు వెళ్ళి నీరు పెట్టాలన్నా ఇప్పుడిస్తున్న కరెంట్ సమయం సరిపోదు· మాకు రబీ తప్ప వేరే పంటలు లేవు· మాకు నిరాటంకంగా 12 గంటల కరెంట్ కావాలి· మేము వరి సాగు చేయకూడదంటే మేము ఏం తినాలి? ఖరీఫ్‌లో మెట్ట పంటలు సాగుచేసుకోడానికి రైతులకు కావలసిన స్పింక్లర్స్ పెద్ద మొత్తంలో సరఫరా చేయాలి· మండలానికి ఐదు చొప్పు ఇస్తే ఎలా సరిపోతాయి· కాబట్టి మంత్రిగారు రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని సభా ముఖంగా ప్రకటించాలని కోరుతున్నాను·

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వారిచ్చిన ప్రకటన గురించి గౌరవ సభ్యులు చెప్పారు· ప్రస్తుతం బోర్డుకున్న డిమాండ్, సప్లయ్‌ని బట్టి, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో వుంచుకొని వరి పంట వేసుకుంటే రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయని వారిలో అవేర్‌నెస్ క్రియేట్ చేయడానికి చెప్పారే తప్ప వరి పంట వేసుకోకూడదని కాదు· ఆరుతడి పంటలు వేసుకుంటే ఇబ్బంది ఉండదని ప్రభుత్వం బోర్డు యొక్క వాస్తవ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని చెప్పిందే తప్ప వరి పంట వేసుకోడానికి ఎటువంటి రెస్ట్రిక్షన్స్ లేవు· ఇది రైతులను అవేర్‌నెస్ చేయడమే కాని, వారిని ఇబ్బంది పెట్టడం కాదని మనవిచేస్తున్నాను·

శ్రీ వై· కిష్టారెడ్డి:– కనీసం తొమ్మిది గంటలపాటైనా నిరాటంకంగా విద్యుత్తును ఇస్తామని చెప్పమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎలక్ట్రిసిటీ బోర్డు వారు ప్రతి డిల్మాలోనూ కరెంట్ పరిస్థితి గురించి పాంప్లెట్ల ద్వారా తెలియచేస్తున్నారు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– కరువు మీద వర్షకు కూడా కరువొచ్చినట్లుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కరువు మీద చర్చ జరుగుతుంది కదా అప్పుడు మాట్లాడండి·

శ్రీ జులకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ).– అధ్యక్షా, మా నియోజకవర్గ కేంద్రమైన మిర్యాలగూడ పట్టణంలో సోమవారం రాత్రి తొమ్మిది గంటల సమయంలో మండారి సోములు అనే వ్యక్తిని గొంతు కోసి, పెట్రోల్ పోసి సజీవ దహనం చేయడం జరిగింది· ఈ దారుణం చేసిన వ్యక్తులు అక్కడ వడ్డీ వ్యాపారం చేసే వ్యక్తులు· చనిపోయిన వ్యక్తి వారి దగ్గర వారి షాపులోనే గుమాస్తాగా పనిచేసేవాడు· వారికి రావలసిన డబ్బు విషయంలో వచ్చిన గొడవలవల్ల ఈ విధంగా జరిగింది·

వారు ధోంగనోట్ల వ్యాపారం చేస్తున్నట్లు పత్రికలలో ప్రకటనలు రావడం _____ జరిగింది· వాళ్లు చేస్తున్నటువంటి వ్యాపారం బయట పడుతుందేమోననే ఉద్దేశ్యంతో వడ్డీ వ్యాపారస్తులైన లింగయ్య, అంజయ్య, చల్లా వెంకటేశ్వర్లు, కృష్ణ వెంకటరమణ మొదలన వారు సోములను గొంతుకోసి, పెట్రోలు పోసి సజీవ దహనం చేసిన విషయం పత్రికలలో రావడం మనం చూశాం· అక్కడి ప్రజలు బందులు జరిపారు· ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు· ఈ రకమయిన సంఘటన పట్టణంలో రాత్రి తొమ్మిది గంటల సమయంలో జరగడం వల్ల వారికి రక్షణ ఉంటుందో లేదోనని ప్రజల భయభ్రాంతులు అవుతున్నారు· చనిపోయిన సోములు 'గౌడ' కులస్తుడు, చాలా పేదవాడు, చిన్న గుమాస్తాగా పని చేస్తున్న వాన్ని ఆ విధంగా దారుణంగా చంపడం చాలా విచారకరమయిన విషయం· ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి, సోములు కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా యిస్తూ ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాం· హోం మినిస్టర్‌గారితో ఈ విషయం గురించి చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను·

ప్రభుత్వ బిల్లు

1997, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) వడ్డీ వ్యాపారుల (సవరణ) బిల్లు

The Andhra Pradesh (Telangana Area) Money Lenders' (Amendment) Bill, 1997.

Sri T. Devender Goud (On behalf of the Chief Minister):- I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Money Lenders' (Amendment) Bill, 1997".

Mr. Deputy Speaker:- Motion moved.

Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Telangana Area) Money Lenders' (Amendment) Bill, 1997".

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

సభా కార్యక్రమము

శ్రీ డి·కె· భరతసింహారెడ్డి:- సార్, నిన్నటి సమస్య గురించి మాట్లాడుతున్నాను· మా మర్యాదకు సంబంధించిన విషయం సార్· సంబంధిత అధికారులు, మినిస్టర్ వివరణ ఇవ్వమని చెప్పండి· మాట్లాడడానికి పర్మిషన్ యిస్తామని చెప్పారు· మమ్ములను బూట్ లెగ్గర్స్ క్రింద మార్చాను సార్· రాష్ట్రం అయోమయంలో వుంది సార్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డ్రాట్ మీద మాట్లాడండి, యింకా 304 కూడా వుంది కదా, అపుడు చూడవచ్చు·

(అంతరాయం)

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- ఉదయం పోడియం వద్ద కూర్చున్నపుడు స్పీకర్‌గారు ఈ వ్యాపారం చేస్తున్నానని యిష్యూ చేశారని వ్యక్తిని అడుగుతున్నాను· చేస్తున్నారు·

శ్రీ డి·కె· భరతసింహారెడ్డి:- యిది నా ఒక్కని సమస్య కాదు సార్· యింతమంది ఎం·ఎల్·ఏ·ల చావుబ్రతుకుల సమస్య యిది· మీరు కూడా ఒక ఎం·ఎల్·ఏ·ను అనే విషయం మరచిపోతున్నారు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేనేమి అటువంటి పని చేయలేదు కదా·

(సభలో నవ్వులు పోటుచేసుకున్నాయి)

శ్రీ డి·కె· భరతసింహారెడ్డి:– అధ్యక్షా, నిన్న ఒక అయిదు గంటలు ఈ సభలో ఎంతమంది ఎం·ఎల్·ఏ·లు చట్టపరిధిని ఉల్లంఘించి అక్రమంగా లిక్కర్ వ్యాపారం చేస్తున్నారని ఒక పేపర్లో ప్రకటించిన విషయంపై తీక్షణంగా అందరూ చర్చించడం జరిగింది· దాని పర్యవసానంగా, నేను చట్ట పరిధిలోనే వ్యాపారం చేస్తున్నానని ఖచ్చితంగా చెప్పడం జరిగింది· కాని నిన్న సాయంత్రం ముఖ్యమంత్రిగారు గౌరవ సభ్యులకు ప్రతీ పక్షాలవారికి ఒక సర్కులర్ యివ్వడం జరిగింది· అది గవర్నమెంటు తరఫున యివ్వడం జరిగింది· ఏ డిపార్ట్‌మెంట్‌నుంచి వచ్చిందో తెలియదు, ఏ మంత్రి జవాబు చెబుతారో నాకు తెలియదు· ఉన్న విషయాన్ని ఖచ్చితంగా ఒప్పుకున్నందుకుగాను, సేకి నెం· 3 లో వున్న వ్యక్తి పేరు కొట్టివేసి నా పేరు వ్రాసి, ఐ·ఎం·ఎఫ్· బూట్ లెగ్గర్స్ అని, నోటోరియస్ స్మగ్లర్స్‌గా చెప్పడం జరిగింది· న్యాయంగా ఒప్పుకున్నందుకు ఈ విధంగా చేశారా? ఐ·ఎం·ఎఫ్· ఈ రాష్ట్రంలో వుందా? ఐ·ఎం·ఎఫ్ గురించి ఎక్కడైనా ప్రస్తావన వచ్చిందా? సంబంధిత మంత్రిగారు కాని అధికారులు గాని వివరణ యివ్వాలని కోరుతున్నాను· ఈ సర్కులర్ ఐ·ఎం·ఎఫ్·కు సంబంధించినది, యిది క్లియర్‌గా మిస్‌గైడ్ చేయడం కాదా?

1·00 మ· శ్రీమతి బి· శోభారాణి:– అధ్యక్షా, ఈరోజు కొంతమంది అధికారులు హాడావుడిగా ఈ సర్కులర్‌ను విడుదల చేశారు· ఏ హ్యాష్‌తో ఈ పేర్లు బయటకు తీశారో తెలుపవలసిందిగా మీద్వారా కోరుతున్నాను· ఆధారాలు ఏమయినా వున్నాయా? అక్రమంగా వ్యాపారం చేస్తూ పట్టుబడ్డ కేసులు ఏమయినా వున్నాయా? ఏ ఆధారాలతో ఈ విధంగా పేర్లను వెల్లడించడం జరిగిందో తెలియజేయాలని అధికారులను వివరించవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ బి· రాజశేఖర్‌రెడ్డి:– సార్, ఈ కర్నూలు జిల్లా వారి పేర్లను మెన్షన్ చేసిన లిస్ట్‌లో నన్ను 13వ పేరు క్రింద చూపించారు· దీన్నిబట్టి చూస్తుంటే, నా పేరును తర్వాత యాడ్ చేసినట్లు కనిపిస్తోంది·

(అంతరాయం)

ఈ లిస్ట్ ఏ బేసిస్‌మీద తయారు చేశారు? చూడండి యింతవరకు ఏవయినా కేసులు నమోదు అయితే ఎంక్వైరీ చేయమనండి· అక్రమంగా వ్యాపారం చేసేవాళ్లు చాలామంది వున్నారు· సర్కులర్‌లో మా పేర్లను సూచిస్తూ, బూట్ లెగ్గర్స్‌ని, నోటోరియస్ స్మగ్లర్స్‌ని వ్రాయడం చాలా దారుణం· అధికారులు తమ చేతివ్రాతతో యిది వ్రాశారు· యిది హ్యాండ్ రైటింగని తెలుస్తోంది· ఈ విధంగా చేసిన వారిమీద యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ డి·కె· భరతసింహారెడ్డి:– గతంలో యిటువంటి సర్కులర్స్ వున్నాయా సార్·

శ్రీ నెల్లెం రఘురాం:- నిన్నటి రోజున వార్త పత్రికలో వచ్చినటువంటి కథనం మేరకు యిక్కడి చాలామంది గౌరవ సభ్యులు అడిగిన మీదట ముఖ్యమంత్రిగారు ఈ విషయంపై కొన్ని వాస్తవాలను వెల్లడి చేస్తూ ఈ సభ ముందు ఒక లిస్ట్‌ను వుంచారు. ఆ లిస్టును సంబంధిత డిపార్ట్‌మెంట్‌నుంచి తీసుకుని సభ ముందు ఉంచడం జరిగింది. పోయిన సెప్టెంబరులో యింటర్నల్‌గా డిపార్ట్‌మెంట్ ఎంక్వైరీ కోసం అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు, అసిస్టెంట్ కమీషనర్‌కు, జిల్లా స్థాయి అధికారులను పంపించడం జరిగింది. ఏవయినా ఇర్రెగ్యులర్ యాక్టివిటీస్, యిల్లీగల్‌గా వ్యాపారం చేస్తున్నట్లు నోటీసుకు వస్తే పి.డి. యాక్ట్ క్రింద బుక్ చేయమని చెప్పడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి:- సార్, యిందులో బూట్‌లెగ్గర్స్‌ని, నోటోరియస్ స్మగ్లర్స్‌ని వ్రాశారు. యిది మా గౌరవ మర్యాదలకు సంబంధించిన విషయం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నన్నేమి చేయమంటారో చెప్పండి.

శ్రీమతి బి. శోభారాణి:- ఆధారాలను చూపించమని అడుగుతున్నాను. వాస్తవాలను బయటపెట్టమనండి సార్.

(అంతరాయం)

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి:- ఐ.ఎం.ఎల్. అన్నది అసలు ఈ రాష్ట్రంలో వుందా అని అడుగుతున్నాను.

శ్రీ ఎం. శిఖామణి (కోడుమూరు):- స్పీకర్ సార్, మీద్వారా మనవిచేసేదేమంటే, కర్నూలు జిల్లానుంచి భూమా నాగిరెడ్డి పేరు, బ్రెరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేరు యిందులో వ్రాశారు. తప్పుడు పేర్లు వ్రాస్తూ, అధికారులు ప్రభుత్వానికి బానిసలు అయిపోతున్నారు.

శ్రీ వి. చందర్‌రావు:- ఈ లిస్ట్‌ను కమీషనర్‌గారు యిచ్చారు చేశారని అంటున్నారు. వాస్తవంగా మంత్రిగారినుంచి ఈ ఫ్లైలు వచ్చిందా? అసలు మంత్రిగారు సంతకం పెట్టారా? పేర్లను వ్రాసిన తర్వాత గాని ముందుగాని ఆ వ్యక్తి ఎటువంటి వ్యక్తిని ఆలోచించారా? నా పేరు చందర్‌రావు, చందర్‌రావు అనే పేర్లు గల వ్యక్తులు మా నియోజకవర్గంలో ఎంతో మంది వుంటారు, అందులో బంధువులు కూడా వుంటారు. ఒకేపేరు గల అన్నదమ్ములు కూడా వుంటారు. పేరు వ్రాసే ముందు జాగ్రత్తగా పరిశీలించాలి. మంత్రిగారు ఎందుకు పరిశీలించలేదని అడుగుతున్నాను. రాజకీయ దురుద్దేశ్యంతోటే ఈ విధంగా చేశారు. మా దగ్గర వున్న అసిస్టెంట్ కమీషనర్ షేరారెడ్డి దేవాలయ కట్టుబడి పేరుతో, అన్నదానాల పేరుతో కొన్ని లక్షల రూపాయలను వసూలు చేస్తున్నారు. యిది సర్వానది కాదని మాధవ రెడ్డిగారితో చెప్పాం. ఈ మంత్రిగారికి కూడా పదిసార్లు చెప్పాం. ఆ అసిస్టెంట్ కమీషనర్ నల్గొండ జిల్లాలో వుంటే గీత కార్మికులకుగాని, మిగతా వ్యాపారులకు గాని నష్టం వస్తుంది. మంత్రి మాధవరెడ్డిగారు ఈ విషయంపై ఒక లెటరు వ్రాశారు. ఆ దురుద్దేశ్యంతో

కేవలం కావాలని చిన్న చందర్‌రావు అని వ్రాసి, బ్రాకెట్లో చందర్‌రావు, ఎం·ఎల్·ఏ· కోదాడ అని వ్రాశారు· ఈ విషయాన్ని మంత్రిగార్నైనా అర్థం చేసుకొని అధికారుల మీద చర్యలు తీసుకోవాలి· ఎక్సైజ్ మినిస్టర్‌గారిని మా నియోజకవర్గం ప్రక్కనే· మా నియోజక వర్గంలో నేను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను మాసి ఓర్వలేక వీరారెడ్డికి కావలసిన సమాచారాన్ని అందించారు· వెంటనే ఈ విషయం గురించి ఆలోచించాలని మీద్వారా కోరుతున్నాను·

శ్రీ నెట్టెం రఘురాం:– సభముందు వుంచిన లిస్ట్ డిపార్ట్‌మెంట్‌నుంచి తీసుకోవడం జరిగింది· ప్రభుత్వ విధానాలను కరెక్ట్‌గా యింప్లిమెంట్ చేయడానికి డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వున్నారు· యింటెలిజెన్స్ రిపోర్టుల వల్లగాని, వార్తా పత్రికల ద్వారా గాని ఇల్లీగల్ యాక్టివిటీస్ జరుగుతున్నట్లు తెలిస్తే, వారు రొటీన్‌గా, పీరియాడికల్‌గా ఎంక్వైరీ చేస్తూ నిఘా పెట్టడం జరుగుతుంది· యిది డిపార్ట్‌మెంట్‌కు చెందిన డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పని· అంతే తప్ప గవర్నమెంట్ నోటీసుకు వచ్చి, గవర్నమెంట్ పర్మిషన్‌తో చేయడం జరుగలేదు· అంతేగాని, ఎవ్వరినో ఇరోపించాలి అని గాని, ముందుగా నిర్ణయం తీసుకొని పేర్లు వ్రాయడం గాని జరుగలేదు·

(అంతరాయం)

1·10 మ·

శ్రీ నెట్టెం రఘురాం:– దీనిలో క్లియర్‌గా వుంది· డిపార్ట్‌మెంట్ వారు రొటీన్‌గా ఎంక్వయిరీ చేయడానికి If necessary if they are found actually indulged in illegal activities వారి మీద ఆ విధంగా చెయమని కోరడం జరిగింది తప్ప ఇందులో వేరే అభిప్రాయం ఎక్కడా లేదు·

శ్రీ డి·కె· భరతసింహారెడ్డి:– నేను అడిగేదానికి జవాబు కావాలి· ఇది ఎక్కడి ధర్మం?

(సభ్యులు శ్రీ డి·కె· భరతసింహారెడ్డి, శ్రీ బైరెడ్డి రాజశేఖర రెడ్డి, శ్రీమతి భూమా శోభారాణి పోడియంవద్దకు వచ్చారు· డిపార్ట్‌మెంట్ మీద చర్య తీసుకుంటారా లేదా వారిని అరెస్ట్ చేస్తారా అని అనసాగారు)

Sri P. Ashok Gajapathi Raju:- Mr. Speaker, Sir, yesterday there was a demand for this list to come in. The Government has given this list as it is. Now, they are saying that the list caused them - "Notorious - bootleggers and smugglers". This is precisely the activity the Government has instructed that it should not happen. More than that I have nothing to add here Sir. The intention is very clear - this activity will not be encouraged and they will not be encourage.

(Interruptions)

Deputy Speaker:- Let the petitions over please.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have mentioned here yesterday Sir, their demand was brought and the list has been put before you.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పిటీషన్స్....

(అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is a list that had emanated out of the Commissionerate. That has been a list prepared in the Commissionerate for the guidance of people who are charged with the responsibiity of arresting precisely of these activities. How each person's name has come there - we have not done the home work at the ministerial level - like our friends in the Congress have alleged that - either putting in names or pulled out names - we have nothing to do with it. How things have come there, we have not gone into that exercise. But the Government is concerned with arresting this activity and the Government will arrest this activity. How these names have come - we have not done any analysis and we do not intend to do analysis.

శ్రీ నెట్టం రఘురాం:- సభ్యులు కోరినమీదట డిపార్ట్‌మెంట్ దగ్గర వున్న లిస్ట్ సభ ముందు పెట్టడం జరిగింది· అయితే అందులో పేర్లు ఏ విధంగా వచ్చాయి పెన్నుతో వ్రాయబడ్డాయి, తరువాత వ్రాశారనే అనుమానం ఇక్కడ వెలిబుచ్చడం జరుగుతోంది· ఈ విషయమ్మై తప్పక డైరెక్టర్, కమీషనర్‌తో సమావేశమ్మై ఎంక్వయిరీ చేసి ఏ విధంగా జరిగిందో తెలుసుకొని తప్పక పర్యవేసుకుంటాను·

(అంతరాయం)

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- సభ్యులు ఎంతో ఆవేదన చెందుతూ చెబుతున్నారు· విచారణ రిగితే మంచిది· ఇల్లిగల్ ఐ·ఎం·ఎల్· మొత్తం ఊరూరా కనబడుతోంది· అసలు దీనికి ఎవరు బాధ్యులో, ఎవరు బాధ్యులు కాదో విచారిస్తే మంచిది· కమిటీ వేయాలని నిన్న అడిగాము· అదే సభ్యులు ఇంకో విధంగా అడిగారు· ఏది ఏమయినా విచారణ కావాలని సభ్యులనుండి వస్తోంది· బాధ్యతగల ముఖ్యమంత్రి పేరు తీసారు· వారి బంధువులు ఉన్నట్లు ఉంది· కాబట్టి ఇటువంటి సందర్భంలో కనీసం విచారణ ఉంటే మంచిది· డైరెక్టర్, మేము కలిసి చేస్తామని మంత్రిగారు అన్నారు· వారంతా కలిసిచేస్తే బదీనాం అవుతుంది· కాబట్టి ఏదయినా విచారణ ప్రజలకు విశ్వాసం కలిగేవిధంగా అవసరం ఉంది· అందుకుగాను ఏమి చేస్తారో చెబితే మంచిది· ఏ విచారణ లేకుండా వారే సమాచెశాలు ఏర్పాటుచేసుకుని చేస్తే బదీనాం అవుతారు· అప్పుడు ప్రజలు సంతృప్తిపడరు·

శ్రీ దేశం వీనమల్లయ్య (ఇందుర్తి):- రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఆ విషయం విచారణ జరగకుండా ఉండి వారికి వారే చేస్తే అభియోగం వస్తుంది· కాబట్టి సి·బీ·ఐ· ఎంక్వయిరీ లేదా ప్రభుత్వమే ఎంక్వయిరీ చేసి దానిని ముగించమనండి·

(పోడియం వద్దనున్న సభ్యులు తమ తమ స్థానాలను చేరుకున్నారు)

అర్జీల సమర్పణ

శ్రీ దేశం చినమల్లయ్య:- శ్రీకాకుళం జిల్లా, శీతంపేట మండలంలో గల దొరపాడు గ్రామం, దొరపాడుగూడ, కొయ్యలగూడ, కిల్లాడ, కిల్లాడగూడ, గాడిదపాయి సధనుగూడ, పెద్దగూడ, జలబుగూడ, పొంగాళంగూడ, తాడిపాయి, జయపురం, జయపురంగూడ, మర్రిమానుగూడ, గడగుడిజ్జ గ్రామ ప్రజలు వ్రాసుకున్నది. ఈ 15 గ్రామాల షెడ్యూలు జాతులవారు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అయినా కూడా మాకు రోడ్లు, బస్సులు లేవని అంటున్నారు. మా గ్రామాలలో విద్య గురించి పాఠశాలలు లేవు. ఇళ్ల స్థలాలు, ఇళ్లు లేవు. మేము మనుషులం, మాకు సదుపాయాలు ఏమీ లేవు. సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతూ, ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రులకు అప్లికేషన్స్ ఇచ్చాము. పట్టించుకోవడం లేదు అని అంటున్నారు. ఇందుకుగాను పిటీషన్ కమిటికి పిటీషన్‌ను పంపించి తమకు సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతూ పిటీషన్ ఇచ్చారు. దానిని మీకు పంపిస్తున్నాను. వెంటనే పిటిషన్ కమిటికి పంపించి విచారణ జరిపించండి. కనీస సౌకర్యాలన్నా కల్పించవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషను పంపించడం జరిగింది)

శ్రీ కె. సుబ్బరాజు:- ఈ రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక ఉపాధ్యాయులు పెట్టుకొన్న పిటీషన్. ఈ రాష్ట్రంలో అర్హత గలిగిన ఉపాధ్యాయులు రూ. 398/- లతో వెట్టిచాకిరి చేస్తున్న విద్యావంతుల సమస్యలు ఇవి. ఈ సమస్యలను పరిష్కరిస్తామని గతంలో చెప్పారు. ఈ రోజు వరకూ పరిశీలించలేదు. వారంతా రూ. 398/- లతో వెట్టిచాకిరి చేస్తున్నారు. ఈ పిటిషన్‌ను పిటీషన్ కమిటికి పంపించి తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను పంపించడం జరిగింది)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ విషయంలో గత శాసనసభలో పరిశీలిస్తామని చెప్పారు. ఇంతవరకూ అలాంటిది ఏమీ జరగలేదు. ఏ చర్య తీసుకుంటారో చెప్పమనండి. రూ.398/- అలాగే ఉంటుతారా? విద్యాశాఖామంత్రి చెబితే మంచిది.

ప్రకటన

బంజారాహిల్స్, రోడ్డు నెం.3లోని 8-2-336లో గల భూమికి సంబంధించి మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి వివరణ

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- 1. బంజారాహిల్స్, రోడ్డు నెం.3లోని 8-2-336 లోగల భూమికి సంబంధించి చర్చలు జరిగిన విషయం గౌరవ సభ్యులకు

విదితమే· ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని పురస్కరించుకొని యావత్ రికార్డును గౌరవనీయ స్పీకరు ఛాంబర్సులో సభాపక్ష నాయకుల సమక్షంలో కూడా ఉంచడమయింది·

2· సదరు భూమి వినియోగాన్ని మార్చేందుకు తుది ఉత్తర్వులను వేటినీ జారీ చేయలేదని ప్రభుత్వం మరోసారి తెలియజేయదలచింది· జోనింగు రెగ్యులేషన్సును సడలించేందుకు తుది ఉత్తర్వులను కూడా ప్రభుత్వం జారీ చేయలేదు·

3· 4-9-1997 తేదీన హైకోర్టు ఈ క్రింది విధంగా తాత్కాలిక ఉత్తర్వులను జారీ చేసింది

> "తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేంతవరకు రిట్‌పిటిషన్లు నెం·9250/97, 10016/97 లలోని సంబంధిత ప్రతివాదులకు వ్యతిరేకంగా సి·బి·ఐ· మరియు ఎ·సి·బి· అధికార్లపై అన్ని తదుపరి చర్యలను, ప్రొసీడింగులను కూడా మేము నిలిపివేస్తున్నాము·"

రిట్ పిటిషన్ నెం· 9250/97లో 9 మంది ప్రతివాదులు వున్నారు· వీరిలో అయిదు మంది అధికార్లు, నలుగురు ప్రయివేటు వ్యక్తులు వున్నారు· రిట్ పిటిషన్ నెం·10016/97లో 5 మంది ప్రతివాదులు వున్నారు· వీరిలో, ఒకరు ప్రయివేటు వ్యక్తి· దరిమిలా ఈ రిట్ పిటిషన్లను హైకోర్టు విచారించింది· వారి తీర్పు అందవలసి వుంది·

4· 1997, ఆగష్టులో ఎ·సి·బి· 13 మంది వ్యక్తులను ప్రాసిక్యూట్ చేయవలసిందిగా సిఫారసు చేస్తూ ఒక నివేదికను సమర్పించింది· వీరిలో 7 మంది అధికార్లు, 6 మంది ప్రయివేటు వ్యక్తులు వున్నారు·

5· రిట్ పిటిషన్ నెం·9250/97లో 4-9-1997 తేదీనాటి హైకోర్టు నేటి ఉత్తర్వుల దృష్ట్యా, ప్రభుత్వం, సముచిత అధికారవర్గం నుంచి న్యాయపరమైన అభిప్రాయాన్ని తెలుసుకొని, 7 మంది అధికార్లు, ఇద్దరు ప్రయివేటు వ్యక్తులపై ప్రాసిక్యూషనుకు మంజూరు నివ్వాలని నిర్ణయించింది· హైకోర్టు తాత్కాలిక నేటి ఉత్తర్వుల మూలంగా మిగిలిన నలుగురు ప్రయివేటు వ్యక్తులపై ప్రాసిక్యూషన్ ఉత్తర్వులను మంజూరు చేయడానికి వీలుకాలేదు· అదే నివేదికలో ఎ·సి·బి· కూడా ఇద్దరు అధికార్ల ప్రవర్తన గురించి దర్యాప్తులను చేపట్టడానికి అనుమతిని కోరింది· ప్రభుత్వం, సముచిత అధికారవర్గం నుంచి న్యాయపరమైన అభిప్రాయాన్ని తెలుసుకొని, దర్యాప్తును చేపట్టడానికి ఎ·సి·బి·ని అనుమతించాలని నిర్ణయించింది·

1.20 మ. శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):- అధ్యక్షా, మేము ఎం.ఎల్.ఎ.లము అవునా, కాదా? మాకు మాట్లాడడానికి అవకాశమే లేదు. పేపర్స్ అయినా ఇవ్వాలా, లేదా? మాకు ఏ రోజూ పేపర్స్ ఇవ్వరు. చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పంపుతాను.

శ్రీ చప్పిడి వెంగయ్య:- లేకపోతే సంతకం చేసి బయటకు వొమ్మంటే పోతాము.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, గత సమావేశాలలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రోడ్ నెం. 3, బంజారా హిల్స్ ఇష్యూలో అవేశంగా ఎ.సి.బి. ఎంక్వయిరీ వేశామన్నారు. బడ్జెట్ సమావేశాల టైంలో చెప్పారు. మొన్నటి సమావేశాలలో మళ్ళీ ఆయన ఎ.సి.బి. రిపోర్టు వచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకులందరికీ చూపిస్తామని చెప్పారు. ఆ హామీని మరచిపోయారు. ఇప్పుడేమో హైకోర్టులో పెండింగ్ ఉంది కనుక మేము ఎ.సి.బి. ఎంక్వయిరీ రిపోర్టు ఇవ్వలేమని చెబుతున్నారు. చెప్పే మాటలకు చేసే పనులకు వొంతన లేకుండా వ్యాఖ్యాలు ప్రభుత్వం చేస్తోంది. మేము మొదటిసారిగా ఈ ఇస్యూ రెయిజ్ చేసినప్పుడు మీ సమక్షంలో అన్ని ఫైల్స్‌ను పరిశీలించమని చెప్పారు. మీరు కూడా దానికి విట్‌నెస్. మీరు ఆ స్థలం వద్దకు కూడా వచ్చారు. It is a very clear case wherein the Government has committed a mistake and now they want to rectify the mistake. It is mentioned in the statement: "The Government would like once again to state that no final orders have been issued for change of land use. Government have also not issued the final orders for relaxation of Zoning Regulations." I would like to know time and again why are you shielding persons responsible for this gross misdeed? ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన తరువాత ప్రతిపక్ష నాయకులకు ఎందుకు చూపలేదని అంటున్నాను. ఇప్పుడు కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉంది కనుక రిపోర్టు చూపలేదని అంటున్నారు. నిన్న ప్రముఖ దినపత్రికలో ఎ.సి.బి. ఎంక్వయిరీ రిపోర్టు యథాతథంగా ప్రచురించారు. వారికి ఎట్లా వచ్చింది? మీరు ఇచ్చారా? ప్రభుత్వం ఇచ్చిందా? ఎవరు ఇచ్చారు? ఎందుకు ఈ సభలో ఎ.సి.బి. రిపోర్టు ఉంచరు? మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఇప్పుడు హైకోర్టు అబ్జర్వేషన్స్ గురించి ఇస్తున్నారు. "We also stay all further actions and the proceedings by the CBI and ACB."అంటే ఎ.సి.బి. ఎంక్వయిరీకి మీరేమయినా ఆర్డర్ చేశారా? ఎట్లా వచ్చింది సి.బి.ఐ. ఇక్కడికి? మీరు ఇచ్చిన నోట్‌లో ఉంది.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- కోర్టు డైరెక్షన్ వచ్చింది.

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:- సి·బి·ఐ·కి ఎట్లా ఇచ్చారు? మీరు ఇచ్చిన నోట్‌లో ఉంది· ఇది కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్· ప్రభుత్వానికి ఈ సమస్య గురించి తెలుసా? తెలిసే దాచిపెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారా? నాకు అర్థం కావడం లేదు· ఎ·సి·బి· రిపోర్టు చూపిస్తామని అన్నారు· మీత్రపక్షాలకు కానీ మాకు కానీ ఎవరికీ చూపలేదు· ఇప్పుడు హైకోర్టులో ఉందంటున్నారు· సిన్న పత్రికలో ఎ·సి·బి· రిపోర్టు యధాతధంగా వచ్చింది· జవాబు ఏమిటి? ఎ·సి·బి· ఇచ్చిందా? ప్రభుత్వం ఇచ్చిందా పత్రికకు? ఇది చాలా ముఖ్యమైన స్టేట్‌మెంట్· క్లారిఫై చేయ్యాలి· గవర్నమెంట్ సూమోటోగా స్టేట్‌మెంట్ ఇచ్చింది· Knowing pretty well that this issue is before the High Court and the judgment is awaited within the next two or three days, they chose to make this statement on the floor of the House. We are, therefore, bound to ask some clarifications. మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? నేను అడుగుతున్నాను మీ ద్వారా· ఎ·సి·బి· రిపోర్టు ఇక్కడ పెట్టకుండా ఎందుకు బ్లాం తీసుకున్నారు? ఎందుకు మా ప్రతిపక్ష నాయకులకు చూపలేదు? కనీసం మిత్రపక్షాలకయినా ఎందుకు చూపలేదు? ప్రత్యేకంగా మంత్రిగారు ఆన్సర్ చెప్పాలి·

శ్రీ ఎన్· నరసింహారెడ్డి:- అధ్యక్షా, ····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా, వారు స్పీకర్ వద్ద ఫైల్ చూశారు·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:- స్పీకర్‌గారి వద్ద ఫైల్ చూసిన తరువాత, ప్రతిపక్ష నాయకులకు చూపిస్తామని అన్నారు· ఈ సభలో ముఖ్యమంత్రిగారు హోమీ ఇచ్చారు· It is mentioned in the statement: "In view of the stay orders of the High Court dated 4.9.1997 in W.P.Nos.9250/97 and 10016/97, Government have obtained legal opinion from the appropriate authority and decided to sanction prosecution against 7 officials and 2 private citizens." Who are they? మీరు ప్రాసిక్యూషన్‌కి పర్మిషన్ ఇచ్చారని ఉద్దేశం· దానిని హైకోర్టు స్టే చేసింది అనా? వారెవరు? పేర్లు ఇస్తారా? ఆ ఆర్డర్స్ స్టే చేసినట్లు చెప్పలేదు అంటారా? కేటగారికల్‌గా చెప్పండి· తప్పుల తడకగా ఎందుకు స్టేట్‌మెంట్ ఇస్తారు? Why can't you wait for two more days when the judgment is awaited? In fact, judgment was to be delivered on last Friday. ఈ పాయింట్స్ క్లారిఫై చెయ్యాలని, స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను· మంత్రిగారిని చెప్పమనండి·

శ్రీ ఎం· ఆంజనేయులు (పెందుర్తి):- అధ్యక్షా, మంత్రిగారు వారంతట వారే ప్రకటన చేశారు· అంత అవసరం ఏం వచ్చిందో నాకయితే తెలీదు· వారు ప్రకటన చేసిన

తరువాత కొన్ని అనుమానాలు కొత్తవి సృష్టించబడుతున్నాయి. ఆ కేసు అయిపోయింది. ఆర్డర్స్‌మెంట్స్ అయిపోయాయి. జడ్జిమెంట్‌కు ఎదురు చూడాలి. I don't think it is sub-judice. ప్లాకోర్టును ప్రభావితం చెయ్యబోతున్నదా? ప్రతివాదులు ఎవరు? ఎ.సి.బి. ఫ్రెండింగ్స్ ఏమిటి? డెమార్కంక్షికేషన్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్స్ అంటున్నాము. చాలా బాధ్యత గల వారిని నాయకులిగా పంపారు. ముందు ఆ పేర్లను పెట్టవచ్చు. వారికి గల సమాచారం నాయకుల ముందే కాదు, సభ ముందు పెట్టాలి. ఎ.సి.బి. 13 మందిని ప్రాసిక్యూట్ చెయ్యాలని సిఫార్స్ చేసింది. దాని మీద గవర్నమెంట్ ఏం నిర్ణయం తీసుకుంది? వారి సిఫార్స్ ఏమిటి? దానికి బేసిస్ ఉందా? లేదా? సభ్యులను పరిశీలించనివ్వండి ట్రాన్స్‌పరెంట్ అంటున్నారు. మీకూ మంచిదే. మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. మంజూరు చెయ్యనివ్వండి. చెయ్యనివ్వకపోండి. ఆ మొత్తం అధికారుల గురించి ఉన్న సమాచారం, ఎ.సి.బి. వారు ఇచ్చిన సిఫార్స్, వాటిని సభ ముందు పెట్టాలసి కోరుతున్నాను.

1.30 | శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ విషయం శాసనసభలో ప్రస్తావనకు మ. | వచ్చిన తరువాత తమరి ముందు ఫ్లెల్స్ కూడా చూడడం జరిగింది. ఆ రోజు ప్రతిపక్ష నాయకులందరూ చెప్పిందేమంటే దాని పైన వెంటనే ఎ.సి.బి. ఎంక్వయిరీ చేసిన తరువాత ఆ రిపోర్టు సభ ముందు పెట్టాలని చెప్పి ఆ రోజు నిర్ణయం చేయడం జరిగింది. ఈ రోజు మంత్రిగారు మనకు ఇచ్చిన దానిలో ఏడుగురు అధికారుల మీద చర్య తీసుకోవాలని ప్రతిపాదించారని చెప్పారు. ఆరుగురు ప్రైవేటు వ్యక్తుల మీద ఆని కూడా అన్నారు. ఎ.సి.బి. రిపోర్టు బయట పత్రికలలో వచ్చినది. ఈ చర్యను విజిలెన్స్ కమిషన్ వారు ధృవీకరించారు. వారి మీద కమీషన్ వారు చర్య తీసుకోవాలని నిర్ణయించారు. ఒక ప్రముఖమైన పత్రికలో చూడడం జరిగింది. అదే విధంగా పత్రికలకు ఈ వార్త వచ్చింది. ఈ రోజు సభ ముందు పెట్టడానికి ప్రభుత్వం సంకోచించవలసిన అవసరం లేదు. ప్రభుత్వం పారదర్శక ప్రభుత్వం అని చెబుతూ ఇలాంటి విషయాలను సభ ముందు తొక్కిపెట్టడం వల్ల, తాత్సారం చేయడం వల్ల ప్రజలతో అనుమానం వస్తుంది. మేము చూశాము. గ్లేరింగ్ మిస్టేక్ ఉన్నట్లుగా మనకు ఆధారాలతో సహా రుజువయింది. ఈ రకంగా అలస్యం చేయడం ద్వారా, చర్యలను నిలిపి వేయడం ద్వారా ప్రజలు అనుమానపడతారు. అలాగే సభలో ఇచ్చిన వివరణ పూర్తి స్థాయిలో లేదు. ఏడుగురు అధికారులెవరు? ప్రైవేటు వ్యక్తులెవరు? క్లియర్‌గా సభ ముందు పెట్టవలసిందిగా కోరుతున్నారు. ఎ.సి.బి. రిపోర్టు కూడా పెట్టండి. విజిలెన్స్ కమీషన్ వారు ధృవీకరించారు. అది కూడా సభలో పెట్టండి.

శ్రీ పి. రామస్వామి (మహారాష్ట్రగండ్):- అధ్యక్షా, ఇది సభలో చాలా గంభీరంగా చర్చనీయాంశమైన తరువాత, చర్చించిన తరువాత తమరి అధ్యక్షతలో తమ ఛాంబర్‌లో ఫ్లెల్ మూసిన తరువాత ఆల్ ఫ్లోర్ లీడర్స్ ఒక డెసిషన్ తీసుకున్నారు. ఇన్వాల్వ్ అయిన ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌ను ఇమీడియట్‌గా సస్పెండ్ చేయాలి, ఆ తరువాత ఫ్లెల్ ఎ.సి.బి.కి

పంపాటి అన్నది ప్రతిపక్ష సభ్యులందరూ ఒక నిర్ణయం తీసుకున్నారు· వారు ఓపెన్‌గా హౌస్‌లో అడిగారు· ప్రభుత్వం దానికి సరయిన సమాధానం చెప్పాలి· ఇవ్వాళ ఇందులో సమాధానం చెబుతూ ప్రతికలలో వచ్చిన తరువాత హౌసులో సమాచారం వస్తున్నది· ఇది చాలా విచారించవలసిన విషయం· తరువాత దీనిలో స్టే తెప్పించినది కూడా మన వారేనని గట్టిగా చెప్పవలసిన పరిస్థితి వస్తున్నది· ఆగస్టు నెలలో ఇది జరిగింది· తరువాత సెప్టెంబర్ నెలలో స్టే తెచ్చారు· మానిప్యులేట్ చేశారు· బయట మనం ఎంతో మందికి ఏదయినా పరిస్థితి వచ్చినప్పుడు స్టే తెచ్చుకోమని మనమే చెబుతుంటాము· ఈ ప్రభుత్వం కూడా అలాగే స్టే ఆరేండ్ చేసినట్లు కనపడుతోంది· ఈ రిపోర్టు ప్రకారంగా కోర్టులో కాని తరువాత ఎ·సి·బి· వారు ఎంక్వయిరీ చేసిన పేర్లు కాని ఎందుకు ఇక్కడ ఇవ్వలేదు· ఎవర్నైనా బంధువులా? ఇది అందరికీ తెలియవలసిన విషయం కాదా? ఈ హౌస్‌లో మీరు చెప్పవలసిన విషయం కాదా? ఎప్పుడైతే రిపోర్టు ఇస్తున్నారో ఎ·సి·బి·ది పూర్తి రిపోర్టు ఇవ్వాలి· వారి పేర్లు చెప్పాలి· బేబిల్ మీద పెట్టవలసిన అవసరం ఉంది· ఎవరు ఆఫీసర్స్ ఇన్వాల్వ్ అయి ఉన్నారో ప్రజలకు తెలియాలి· ప్రైవేకారులు ఎవరు? ఎవరు మనీ మేకర్స్? ఎవరు ఈ రాజ్యాన్ని, ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు? ప్రభుత్వానికి ఏజెంట్స్ ఎవరు? అన్నీ తెలియవలసిన అవసరం ఉంది· కృష్ణప్రసాద్ మీద చాలా చర్చ అయింది· కృష్ణప్రసాద్ లాంటి వారు ఎంత మంది ఉన్నారు? తెలుగుదేశం పార్టీలో ప్రైవేకారులెవరు? అవన్ని చెప్పకుండా 6 మంది అట్లా ఉన్నారు, 7 మంది ఇట్లా ఉన్నారు వారి మీద యాక్షన్ తీసుకున్నామంటే, ఈ సమాచారం సరయినదా?

నేను మంత్రిగారికి ఒక విషయం మనవిచేస్తాను· ఇందులో కార్పొరేషన్ యొక్క చిన్న అధికారుల మీద యాక్షన్ తీసుకోవాలనే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది· నేను ఛాలెంజ్ చేసి చెబుతున్నాను· ఈ హౌస్‌లో· కార్పొరేషన్ వారు ఎట్టి పరిస్థితిలో కూడా ఈ విషయంలో రికమెండ్ చేయలేదు· వారు ఇవ్వమనలేదు· ఇవ్వవద్దు అనలేదు· They might have submitted only a factual report. The Government has to take action against important persons involved. మంత్రిగారికి ఓపెన్ హార్ట్‌గా చెబుతున్నాను· చిన్న లెవల్లో కార్పొరేషన్ ఎంప్లాయీస్ మీద ఎట్టి పరిస్థితిలో అయినా యాక్షన్ స్టార్ట్ అయితే అది మంచి పద్ధతి కాదు· పూర్తిగా వారి రిపోర్టు మీరు చూస్తే వారు ఏ మాత్రం కూడా గవర్నమెంట్‌కు రికమెండ్ చేయలేదు· ఎవరు చేతులు నాన్చుకున్నారో వారే బాధ్యులు· సమాధానం చెప్పవలసిన పరిస్థితి రేపు ప్రజల ముందు ఉంటుంది· ప్రభుత్వం మీద బాధ్యత ఉంటుంది· యాక్షన్ ఏమయినా ఈ కార్పొరేషన్‌లో ఉన్న చిన్న వ్యక్తుల మీద చేయవద్దని కోరుతున్నాను·

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, మిత్రులు రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతూ కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్ ఉందన్న విషయం క్లియర్‌గా చెప్పారు· ఫస్ట్ కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్ ఏమిటంటే దీనిలో When there are no proceedings before the

C.B.I., where is the question of stay order to be issued on 4.9.1997 by the High Court? That is already there in the statement. Secondly, in August, 1997, the A.C.B . submitted a report recommending prosecution of 13 persons out of whom 7 are officials and 6 are private citizens. అట్లా సెల్ఫ్ కాంట్రడిక్టరీ స్టేట్‌మెంట్స్ ఉన్నాయని కూడా మనవిచేస్తున్నాను. మెయిన్ పాయింట్ ఏమిటంటే దీనిలో The file was circulated to the Chief Minister and the Chief Minister has signed the file. That was the position on the day when the discussion took place on the floor of the House. The Government is responsible. The Government means the Chief Minister and the Minister concerned. ఎ.సి.బి.కి సంబంధించిన రిపోర్టులో క్లియర్‌గా ఉంది. The O.S.D. has sent a note to the Chief Secretary and the Chief Secretary has sent the file directly to the Chief Minister without circulating the file to the Minister and the concerned Secretary. This is the A.C.B. report. That was published in the daily newspaper which is supposed to be the official newspaper of the Government. You have to place the entire A.C.B. report in the House. Why did you come up with this statement at this stage when the High Court is going to deliver the judgement within two days? It is only to safe-guard the interest of the Government. A blunder was committed by the Government and you want to rectify it by making this statement on the floor of the House. Since the Chief Minister is responsible, when the High Court gives the judgement, he should also resign.

Sri R. Chandrasekhar Reddy:- Sir, we must compliment the Government for placing all the records before the House. All the necessary documents were placed.

Sri P. Janardhan Reddy:- A.C.B. Report.

(Interruptions)

ప్రకటన : బంజారాహిల్స్, రోడ్డు నెం. 3 లోని 8-2-336లో గల భూమికి సంబంధించి మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి వివరణ.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– అధ్యక్షా, ఎవరిక్కైనా ఒకరిద్దరికి ఇంగ్లీషులో చెబితే అర్థం కాదనుకుంటే తెలుగులో చెబుతాను. ప్రభుత్వం అన్ని రికార్డులను స్పీకర్‌గారి ముందు పెట్టినందుకు అభినందిస్తున్నాను. ఈ రికార్డులు పెట్టిన తరువాత మీ నాయకత్వంలో మీ సమక్షంలో స్పాట్ మీదకు పోయాము. వెళ్లిన తరువాత డాక్యుమెంట్స్ చూడాలంటే మీ ఛాంబర్‌లో పలు ప్రతిపక్ష నాయకులను ఇంటరెస్ట్ ఉన్న సభ్యులను రమ్మని తమరి సమక్షంలో రికార్డులు చూడడం జరిగింది. ఆ తరువాత ప్రభుత్వం పోయినసారి సమావేశాలలో అస్యూరెన్స్ ఇచ్చింది. ఎ.సి.బి.కి కేస్ ఇంట్రస్ట్ చెసిన తరువాత జరిగిన వివరాలను సభ ముందుకు మరోసారి పెడతామని అస్యూరెన్స్ ఇవ్వడం జరిగింది. అస్యూరెన్స్ మేరకు ఇవ్వాళ ఈ స్టేట్‌మెంట్ చేయడం జరిగింది.

శ్రీ పి. రామస్వామి:– చిత్తశుద్ధి ఉంటే ఎ.సి.బి. రిపోర్టు పెట్టండి.

(అంతరాయం)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– ముఖ్యమంత్రిగారే చెప్పారు ఎ.సి.బి. రిపోర్టు పడతామని.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:– సర్ నా రిక్వెస్ట్ ఏమిటంటే నాకు మాట్లాడడానికి అవకాశం వచ్చినప్పుడు నేను చెప్పే విధానంలో చెబుతాను. మీకు మనసులో వున్న విషయాలు, మీకు యిష్టమైన విషయాలు మేము చెప్పాలనుకోవడం మంచిది కాదు. I cannot predict your thinking. ఇక్కడ ప్రభుత్వం యిచ్చిన హామీ మేరకు డిటెయిల్డ్‌గా స్టేట్‌మెంట్ యివ్వడం జరిగింది. ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెన్సీకి కట్టుబడి వున్నది అనడానికి యిది బెస్ట్ ఎగ్జాంపుల్. ఇందులో రెండు రిట్స్ వున్నాయి. మొదటి రిట్‌లో 9 మంది రెస్పాండెంట్స్, రెండవ రిట్‌లో ఐదుమంది రెస్పాండెంట్స్ వున్నారు. చాలా క్లియర్‌గా చెప్పారు. ఇందులో కాంట్రాడిక్షన్ ఏమి లేదు. రికార్డులలో కూడా కాంట్రాడిక్ట్ ఏమి లేదు. సి.బి.ఐ. గురించి కూడా హైకోర్టు చెప్పిన సెంటెన్సెస్ కొంత మంది ఉటంకించారు. On 4.9.1997 the High Court passed interim order. ఆ పేరాగ్రాఫ్‌ను ఇందులో పెట్టాము. గవర్నమెంట్ ఎక్కడా సి.బి.ఐ. గురించి చెప్పలేదు. హైకోర్టు చెప్పిన దాన్ని ఒక పేరాగ్రాఫ్‌లో పెట్టడం జరిగింది. మనసులో ఏదయినా కన్ఫ్యూజన్ వుంటే తొలగించుకొని ఫెయిర్‌గా ఆలోచించవలసిందిగా వారిని కోరుతున్నాను. ప్రస్తుం ప్రతిపక్షంలో వున్నవారు యిక్కడ అధికారపక్షంలో వుండగా సంవత్సరాల తరబడి చిన్న కాగితం ముక్క కూడా చూపించలేని పరిస్థితులు, దృష్టాంతాలు ఎన్నో వున్నాయి. ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా సమస్త వివరాలతో సభ ముందుకు వచ్చినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈ ఆగస్ట్ హౌస్‌లో ఈ సబ్జెక్ట్ పైన సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ అంశం విషయంలో మొదటినుండి ప్రభుత్వం చాలా స్పష్టంగా జరిగిన విషయాలన్నింటినీ తమకు, శాసనసభ్యులకు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ, తమరి ఆధ్వర్యంలో పూర్తి రికార్డులను వుంచడం జరిగింది. అప్పుడు అపోజిషన్ లీడర్స్ అందరూ వున్నారు. మేము కూడా వున్నాము. ఈ విషయంలో ఫర్‌దర్‌గా చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ఆనాడు ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది. ఈనాడు తప్పు చేసిన వ్యక్తులు ఎవరనే విషయం పాయింట్ అవుట్ చేయడం జరిగింది. ఎ.సి.బి.కి కేసును హ్యాండ్‌ఓవర్ చేయడం, ఎ.సి.బి. సమగ్ర విచారణ చేసి అఫిషియల్స్, నాన్ అఫిషియల్స్ ఎవరెవరు తప్పులు చేశారనేది ఫర్‌ఫెక్ట్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేశారు. ఫలానా వారిని ప్రాసిక్యూట్ చేయదలచుకున్నామంటూ ప్రభుత్వ అనుమతిని కూడా కోరడం జరిగింది. ఇన్‌వెస్టిగేషన్ కొరకు యిద్దరు సీనియర్ ఆఫీసర్స్ వున్నారు. ఫర్‌దర్ ఇన్‌వెస్టిగేషన్ కొరకు పర్మిషన్ కావాలంటే ప్రభుత్వం యిచ్చిందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఎ.సి.బి. రిపోర్టు పెట్టాలని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. తమ ముందు వుంచుతామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి:- ఇది హౌస్ ప్రాపర్టీ. హౌస్‌లో పెట్టమనండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, మొదటినుండీ ఈ విషయంలో మేము చాలా స్పష్టంగా వున్నాము. ఎ.సి.బి. రిపోర్టు, ఏ అఫిషియల్స్, నాన్‌అఫిషియల్స్ పైన చర్య తీసుకోబోతున్నారనే విషయాలు తమ ముందు పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. We are prepared to handover all the documents to you. You can show to them. ఎ.సి.బి. రిపోర్టును యిమీడియట్‌గా ప్లేస్ చేయడానికి ఈ ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. We will place before you. Let them see the documents. It is not for the first time.

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిముషం అవకాశం యివ్వండి.

(అధికార పార్టీ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఇటువంటి ఎలిగేషన్స్ రావడం యిదేమీ మొదటిసారి కాదు. ఇటువంటి ఎలిగేషన్స్ వచ్చినప్పుడు, చాలా సందర్భాలలో వారు అడిగిన పేపర్స్, కాగితాలు పెట్టాము. వారికి చూపించాము. స్పష్టంగా ఉండాలనే ఉద్దేశ్యంతో Everything we would like to place before the Chair. We are prepared. We are not shielding anybody. మేము పెట్టడానికి సిద్ధంగా వున్నాము. ఎప్పుడయినా సరే తమ ముందు ప్లేస్ చేస్తాము.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ యిస్యూను మా పార్టీ తరఫున అసెంబ్లీలో రెయిజ్ చేయడం జరిగింది· ముఖ్యమంత్రిగారు రికార్డ్స్ మీ ముందు పెడతామని అన్నారు· ప్రతిపక్షనాయకులందరము చూసిన తరువాత బాధ్యుల్నెన అధికారుల మీద చర్య తీసుకోవాలని కోరడం జరిగింది· మా పార్టీ తరఫున దీనికి ఛీఫ్ మినిస్టర్ బాధ్యులని, ఆయనే బాధ్యత వహించాలని మేము కోరడం జరిగింది·

(అంతరాయం)

ఆ తరువాత దేవేందర్‌గౌడ్ ఏమి దాచి పెట్టాము, తమ ముందు పెడతాము అని అన్నారు· అలాంటప్పుడు మంత్రిగారు స్టేట్‌మెంట్ యివ్వవలసిన అవసరం ఏమి వచ్చింది? ఎ·సి·బి· రిపోర్టు సభముందు పెడితే మేము ఊరుకుండే వాళ్ళం·

(అంతరాయం)

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా,····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, వారిని కూర్చోపెట్టండి· ఇందులో ముఖ్యమంత్రిగారి డైరెక్ట్ యిన్‌వాల్వ్‌మెంట్ వుంది· రెండు కోట్ల రూపాయలు వున్న ఆ సంస్థ ఎమవుంట్‌ను రూ· 60 లక్షలకు తగ్గించడం జరిగింది· దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోవడం లేదని పబ్లిక్ యింటరెస్ట్ వున్న కేసుగా శ్రీ దివిసెని నెహ్రూ, వెంకటరెడ్డి హౌకోర్టుకు పోవడం జరిగింది· కోర్టు జడ్జిమెంట్ రెండు రోజుల్లో వుంది· ఏ ఎ·సి·బి· ఆఫీసర్ అయితే ఎంక్వయిరీ చేశారో, ఆ ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది· విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ల్యాండ్స్ విషయంలో ఎంక్వయిరీ చేస్తున్న మీనాగారిని అక్కడినుండి ట్రాన్స్‌ఫర్ చేశారు· సిన్సియర్ ఆఫీసర్స్ అందరినీ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు· ముఖ్యమంత్రిగారు బాధ్యతవహించి రాజీనామా చేయాలని కోరుతున్నాను·

(అంతరాయం)

ఇందుకు ముఖ్యమంత్రిగారే ప్రధాన బాధ్యులు· ఓ·ఎస్·డి· ఎట్లా డైరెక్ట్‌గా ఫైలు పంపుతారు? ఈ విషయం పేపర్లో కూడా వచ్చింది· ఇది అసమర్థ ప్రభుత్వం వారు భేసేవన్నీ తప్పులే· దీనికి బాధ్యతవహించి ముఖ్యమంత్రిగారు వెంటనే రాజీనామా చేయాలని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– వెంకటరెడ్డిగారూ, యాస్యూ ఏ సబ్జెక్ట్ మీద అనేది వారికి ఎక్స్‌ప్లెయిన్ చేయండి·

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– ఈ సబ్జెక్ట్ నాకు బాగా తెలుసు· మాకు నేర్పించవలసిన అవసరం లేదు·

Sri T. Devender Goud:- He is not talking about Banjara Hills lands. He is talking about Vizag lands. వారికి అర్థం కాకపోతే నేను ఏమి చేయాలి?

శ్రీ పి. జనార్దన్‌రెడ్డి:- సిన్సియర్‌గా ఎంక్వయిరీ చేసే ఆఫీసర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయండి, ప్రూవ్ చేస్తాము. దమ్ము, ధైర్యం వుంటే రమ్మనండి. ఏమి మాట్లాడుతున్నారు.

శ్రీ ఎం. ఆంజనేయులు:- అధ్యక్షా, ఎ.సి.బి. రిపోర్టును సభముందు పెట్టవలసిందిగా మేము కోరుతున్నాము. ఇప్పుడు మంత్రిగారు క్లారిఫికేషన్ యిస్తే మంచిది. ఈ సెషన్‌లోనే ఎ.సి.బి. రిపోర్టు సభముందు పెడితే మంచిది.

రెండు రిట్ పిటిషన్స్ వున్నాయి. నాకు లెక్క కుదరడం లేదు. వారు పేర్లు చెబితే యిప్పుడే లెక్క కుదురుతుంది. మొదటి రిట్ పిటిషన్‌లో తొమ్మిది మంది ప్రతివాదులు వున్నారు. రెండవ రిట్ పిటిషన్‌లో 5 మంది ప్రతివాదులు వున్నారు. మొత్తం 14 మంది. అధికారులు, అనధికారులు, ప్రైవేటు వ్యక్తులు అని కేటగరైజ్ చేశారు. ఇక్కడే యిబ్బంది వస్తోంది. మొదటి రిట్ పిటిషన్‌లో ఐదుగురు అధికారులు వున్నారు. రెండవ రిట్ పిటిషన్‌లో ఒక్కరు మాత్రమే ప్రైవేట్ వ్యక్తి వున్నారు. అంటే నలుగురు అధికారులు వున్నారు. అంటే మొత్తం తొమ్మిది మంది అధికారులు వున్నారు. ఐదుగురు ప్రైవేటు వ్యక్తులు. ఎ.సి.బి. రిపోర్టు 13 మంది వ్యక్తులను ప్యానిక్యూట్ చేయాలని సిఫారసు చేసింది. ఇందులో ఏడు మంది అధికారులు, ఆరుమంది ప్రైవేటు వ్యక్తులు వున్నారు. ఆరు మంది ప్రైవేటు వ్యక్తులు ఎక్కడున్నారో తెలడం లేదు. మొదటిది, రెండవది కలుపుతే ఐదుగురు తేలుతున్నారు. క్లారిటీ లేకపోతే ఎట్లా? ఆ కేసులో, ఈ కేసులో ప్రతివాదులు ఒకే రకంగా వున్నారా? ఇంత గందరగోళం సృష్టించే బదులు అధికారులు, అనధికారుల పేర్లు బయట పెట్టి ఏమి చర్య తీసుకోబోతున్నారనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. రెండు పేర్లు చెప్పడం లేదని అంటున్నారు. ఆ యిద్దరు వ్యక్తులను ఒదిలిపెట్టాలని కోర్టే చెప్పింది కాబట్టి వారికి వ్యతిరేకంగా ప్యానిక్యూట్ చేయడానికి వీలులేదు. ఎంతో పెద్ద లిస్టు లేదు. మొత్తం 14 పేర్లే కనుక ఆ పేర్లు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

1.50 మ. | శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సార్, ఇప్పుడేమంటున్నారు "తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యేంతవరకు రిట్ పిటీషన్లు నెం. 9250/97, 10016/97 లలోని సంబంధిత ప్రతివాదులకు వ్యతిరేకంగా సి.బి.ఐ. మరియు ఎ.సి.బి. అధికార్లపై అన్ని తదుపరి చర్యలను, ప్రొసీడింగులను కూడా మేము నిలిపివేస్తున్నాము" అని మంత్రిగారు నోట్‌లో ఉంది. అయితే ఎవరు ఈ ప్రతివాదులు? అట్లాగే ఎ.సి.బి. రిపోర్టు ఏమి ఇచ్చింది? దానిని సభ ముందు పెడితే పంచాయితీ పోతుంది. ప్రతిపక్షనాయకులు రిపోర్టును చూసి

ఒక అభిప్రాయానికి వచ్చారు· సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోమని చెప్పారు· అది తీసుకోలేదు· రిట్ పిటిషన్స్ వేసిన వాళ్లు ఎవరు? దానిమీద తీర్పు రెండు, మూడు రోజుల్లో రాబోతున్నది· అలాగే ఎ·సి·బి· రిపోర్టు అంటున్నారు, దానిని సభ ముందు పెడితే గొడవ లేకుండా పోతుంది· మంత్రిగారు చెప్పారు సభ ముందు వెడతామని·

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి:– ఒక రిట్ పిటిషన్‌లో 7+2 అని, ఇంకొక దాంట్లో నలుగురు అని చెప్పారు· వారి పేర్లు తెలిపేందుకు ప్రభుత్వానికి ఏమి అభ్యంతరం? రెండవది, ఎ·సి·బి· రిపోర్టును స్పీకర్‌గారి సమక్షంలో ఉంచారు· కాని దానిని ఈ హౌస్‌లో పెడితే బాగుంటుంది· ఎందుకంటే ఎ·సి·బి· రిపోర్టులో చాల అన్‌ఎక్స్‌పెక్టెడ్ థింగ్స్ ఉన్నాయి· గవర్నమెంట్‌కు రుచించని విషయాలు చాల ఉన్నాయి· అయితే ప్రభుత్వం ఎందుకు I do not understand why the Government chose to place the papers before the Speaker. You place them in the House. Let us go through the appeal.అప్పుడు అందరి బండారం బయటపడుతుంది· ముఖ్యమంత్రి ముద్దాయా, లేక చీఫ్ సెక్రటరి ముద్దాయా, ప్రిన్సిపాల్ సెక్రటరీ ముద్దాయా, లేకపోతే ప్రయివేట్ వ్యక్తులు ముద్దాయాలా అనేది తేలిపోతుంది· ఎ·సి·బి· రిపోర్టు పెట్టండి·

శ్రీ వి· రామస్వామి:– అధ్యక్షా, ఇంతవరకు మంత్రిగారు, రెవెన్యూ మంత్రిగారు చాల గట్టిగా చెప్పారు· ఆ తరువాత చీఫ్ విప్‌గారు తాము చాల చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు· అయితే యాక్చువల్‌గా ఫ్లెల్స్‌ను ఫ్లోర్ లీడర్స్ గాని, తమరు గాని చూసినప్పుడు విషయాల్ని స్పష్టీకరించారు· ల్యాండ్ గురించి జోనల్ రెగ్యులరైజేషన్ గురించి కాని, ఎఫ్·ఎ·సి· గురించి కాని రెండవ తేదీన గవర్నమెంట్‌కు అప్లికేషన్ పెట్టుకుంటే మూడవ తేదీన హుడాకు, కార్పొరేషన్‌కు ఫ్లెల్ వెళ్లింది· They have sent remarks within to days. On fifth and sixth either side from the Huda and MCH. It is my challenge that the Government has manipulated things and I will prove. If it is not proved I will resign as MLA.అధ్యక్షా, ఒక సాధారణ వ్యక్తి ఏదైనా అప్లికేషన్ పెట్టుకొంటే వారం రోజుల వరకు ఫ్లెల్ సెక్రటేరియట్‌కు వెళ్లదు· సెక్రటేరియట్‌లో అటువంటి పరిస్థితి ఉంది· ఇది ఒక ఛాలెంజ్· రెండవ తేదీ అప్లికేషన్ పెట్టుకుంటే 5వ తేదీ కల్లా రిమార్కులు పంపిస్తూ గవర్నమెంట్‌కు ఫ్లెల్ వచ్చింది· 13 రోజుల్లో ఎఫ్·ఎ·సి· కమిటీకి కూడ పోయింది· గజిట్ నోటిఫికేషన్‌కు కూడ పోయింది· అయితే దురదృష్టవశాత్తు, గజిట్ నోటిఫికేషన్‌కు పోక ముందు ఈ హౌజ్‌లో డిస్కషన్‌కు వచ్చి, అది ఆగిపోయింది· ఇది వాస్తవం· How could they get within such a short time of five days? How could they get permission? Why? If you are honest and sincere you place the records before the House. An ordinary persion cannot get even after six months. Even today files are pending.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:– రిట్ పిటీషన్‌లోని 9 మంది పేర్లు చెప్పడానికి ఏమిటి అభ్యంతరం?

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎ.సి.బి. రిపోర్టు పెట్టమంటున్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. రెవిన్యూ మినిస్టర్‌గారు క్లారిఫై చేశారు. ఎ.సి.బి. రిపోర్టును తమరి ముందు పెట్టడం జరిగింది ....

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎ.సి.బి. రిపోర్టును హౌస్‌లోనే పెట్టాలని పట్టుబట్టారు)

అధ్యక్షా, తమరు డిస్మిస్ చేయండి ...

(అంతరాయం)

అధ్యక్షా, హౌట్‌కే రిపోర్టు ఇస్తాను. అధ్యక్షా, నరసింహారెడ్డిగారు మాట్లాడుతూ, ఒక దాంట్లో 9 మంది మరొక దాంట్లో 5 మంది పేర్లు చెపుతున్నారు, ఒకరి పేరు మిస్ అవుతున్నదేమో చూడండి అన్నారు. 9250/97లో సుకుమార్ రెడ్డి, సుభాష్ ఛాయి, ప్రేమ్ కుమార్, రామ్ కపూర్ అనే నల్గురు, రెండవ కేసులో సుకుమార్ రెడ్డిని పార్టీ చేశాం. ఈ రెండు పిటీషన్‌లలోనూ ఇతను కామన్‌గా ఉన్నాడు. అయితే ఆరుగురు ప్రయివేట్ వ్యక్తులతో నల్గురికి వ్యాకొర్టు మినహాయింపు ఇవ్వడం జరిగింది. అధికారులు ఎవరు అనే గౌరవ సభ్యులడిగారు. తమరు అనుమతి ఇస్తే అధికారుల పేర్లు కూడ చెపుతాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చెప్పండి.

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి:– అధ్యక్షా, అధికారుల పేర్లు ఏమిటంటే, శ్రీ కె. భూషణరావు, అడిషనల్ సి.సి.పి. ఎం.సి.హెచ్./ఒ.ఎస్.డి., ఆయన అల్‌రెడీ సస్పెన్షన్‌లో ఉన్నాడు. కె.బి. సుబ్బారెడ్డి, డెప్యూటీ డైరెక్టర్, డి.టి. అండ్ సి.పి., వర్కింగ్ యాడీ డి.డి. ఇన్. ఎం.ఎ. అండ్ యు.డి., ఎస్.బి. శౌరి, స్పెషల్ ఆఫీసర్, హుడా, వి. సత్యనారాయణ, సి.సి.పి., ఎం.సి.హెచ్. టీ. యాదయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఎం.సి.హెచ్., శ్రీ పి.వి. కృష్ణారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్, ఎం.సి.హెచ్.

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, మంత్రిగారు ఈ పేర్లు చెప్పక ముందే నేను ఈ హౌజ్‌లో చెప్పాను. క్రింది స్థాయి అధికారుల మీద యాక్షన్ తీసుకోవడం చాల తప్పు. చిన్న అధికారులు వ్యాసిన దాని మీద డెసిషన్ తీసుకొనేది సెక్రటేరియట్‌లోని పై అధికారులే. ఇది గవర్నమెంట్ లెవల్‌లోనే జరిగింది. సెక్రటేరియట్ లెవల్‌లోనే జరిగింది. క్రింది స్థాయి అధికారులకు న్యాయం చేసి, ప్రభుత్వ చిత్తశుద్ధిని బయట పెట్టమనండి.

ప్రకటన : బంజారాహిల్స్, రోడ్డు నెం. 3 లోని 8-2-336లో గల భూమికి సంబంధించి మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి వివరణ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ముందు నుండి చెపుతూనే ఉన్నాం. దీనికి ముఖ్యమంత్రిగారే బాధ్యులు. వీన్ని అధికారులను బలిపశువు చేశారు. ఎ.సి.బి. రిపోర్టులో ముఖ్యమంత్రిగారి పేరు బయటకు రానీయకుండా, రక్షిస్తున్నారు. దీంట్లో ముఖ్యమంత్రిగారి ప్రధాన పాత్ర ఉంది. మేము అప్పుడే క్లియర్ కట్‌గా చెప్పాం ... సి.ఎం. యొక్క ఓ.ఎస్.డి. డైరక్ట్‌గా ఛీఫ్ సెక్రటరీకి పంపడం జరిగింది. తరువాత సి.ఎం. నుండి క్రింది స్థాయి అధికారులకు వోయింది. క్రింది స్థాయి అధికారులను బలి పశువు చేస్తున్నారు .....

Mr. Deputy Speaker:- The business under 304 is postponed for tomorrow. The House is adjourned for tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 1.59 p.m. to meet again on Thursday, the 20th November, 1997 at 9.00 a.m.)

8: ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ పి.రాజగోపాల నాయుడు మరణం పట్ల.
9: ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యురాలు శ్రీమతి వాణిరమణరావు మరణం పట్ల.

4. సభాకార్యక్రమము. .. 211

5: ప్రకటన: .. 224

మెదక్‌జిల్లా తూప్రాన్ వద్ద జరిగిన మందుపాతర పేలుడు సంఘటనపై.

6: సభా సమక్షములో ఉంచిన పత్రములు. .. 227

7: ప్రభుత్వబిల్లు: .. 227

1997, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు

– (ఉపసంహరణ)

8: సభాకార్యక్రమము. .. 229

9: జీరో అవర్. .. 235

10: ప్రభుత్వ బిల్లు. .. 250

1997, ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) వడ్డీ వ్యాపారులు (సవరణ) బిల్లు

– (ప్రతిపాదించబడినది)

11: సభాకార్యక్రమము. .. 250

12: అర్జీల సమర్పణ. .. 255

13: ప్రకటన: .. 255

బంజారాహిల్స్ రోడ్డు నెం.3 లోని 8-2-336లో గల భూమికి సంబంధించి మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి వివరణ.

ıblished under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."